నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 11 | సంచిక 134

సోమవారం | 12 మార్చి 2018 | విజయవాడ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : దశమి ఉ.10.57, పూర్వాషాఢ ఉ.9.37, వర్జ్యం రా.6.21 నుంచి 8.05 వరకు, రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: సా.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు సూర్యోదయం : ఉ.6.30 గం; సూర్యాస్తమయం: సా. 6.22 గం.



సౌరవిప్లవం రావాలి

అంతర్జాతీయ సౌరకూటమి వ్యవస్థాపక సదస్సులో ప్రధాని మోడీ

- అన్ని దేశాలు కలసికట్టుగా పనిచేయాలి
- పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ పురోగతి
- గతమూడేళ్లలో 28 కోట్ల ఎల్ఈడీ బల్బులు అమర్చాం
- తద్వారా 4 గిగావాట్ల విద్యుత్, 200 కోట్ల డాలర్ల సొమ్ము ఆదా
- ఈ యజ్ఞంలో ప్రపంచ దేశాలకు భారత్ తన వంతు తోడ్పాటు
- సూర్యుడు ఈ విశ్వానికి ఆత్మ అని వేదాలు ఘోషిస్తున్నాయి
- జీవాన్ని పరిపుష్టం చేసే శక్తి సూర్యునికి ఉంది

న్యూఢిల్లీ: పర్యావరణాన్ని తగినరీతిలో పరిరక్షిస్తూ ప్రజల ఇంధన అవసరాలను తీర్చేందుకు ప్రపంచ వ్యాప్తంగా సౌరవిప్లవం రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆకాంక్షించారు. ఇందుకోసం అన్ని దేశాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఢిల్లీలో జరుగుతున్న

మిగతా 6లో



క్షమాభిక్ష

నాన్నని చంపినవారిని క్షమించాం : రాహుల్

- నాన్న చనిపోయాక చాలా ఏళ్ల పాటు బాధపడ్డాం
- నా తండ్రి, నానమ్మ చనిపోతారని మేం ముందే ఊహించాం
- నా తండ్రిని చపిన ప్రభాకరన్ నిర్జీవంగా పడివుండటాన్ని కూడా చూశాం
- అతన్ని ఎందుకింత నీచంగా అవమానిస్తున్నారు అనిపించింది
- అతను చనిపోవడంతో భార్య, పిల్లలు అనాథలైపోయారు
- సింగపూర్ పర్యటనలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్

వివరాలు 5లో

పెద్దల సభలో బడుగులకు పెద్దపీట

సభాష్ కేసీఆర్



మూడు స్థానాల్లో రెండూ బీసీలకే

- యాదవ కోటాలో బడుగుల లింగయ్య యాదవ్
- మరో సీటుకై ప్రకాశ్ ముదిరాజ్ ఎంపిక
- శభాష్ కేసీఆర్ అంటూ బీసీల అభినందనల వెల్లువ
- అదే స్ఫూర్తితో బడ్జెట్ కేటాయింపులు ఉండాలని డిమాండ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న 3 రాజ్యసభ స్థానాలకు గానూ రెండింటిలో బీసీ అభ్యర్థులకే కేటాయించడం పట్ల ఆ సామాజిక వర్గ ప్రజలు సీఎం కేసీ ఆర్‌ను అభినందినలతో ముంచెత్తారు. అత్యంత వెనుకబాటుకు గురవుతున్న గొల్ల, కురుమ సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తానని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేసి బీసీల చేత శభాష్ అనిపించుకున్నారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన ఎగ్గె మల్లేశంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే యాదవ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానం కల్పిస్తానని ఇచ్చిన హామీ మేరకు నల్లగొండ జిల్లాకు చెందిన బడుగుల లింగయ్య యాదవ్‌ను ఎంపిక చేసి టీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే వరంగల్ జిల్లాకు చెందిన బండా ప్రకాశ్ ముదిరాజ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ.. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో సీఎం కేసీఆర్ వెల్లడించారు. దీంతో టీఆర్ఎస్ శ్రేణులతో పాటు బీసీ కుల సంఘాలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సైతం కేసీఆర్‌ను అభినందిస్తున్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జ కృష్ణ, తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశ్ కేసీఆర్



నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాగా.. గత కొంత కాలంగా చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టేలా చర్యలు చేపట్టాలని కోరుతున్న విషయం తెలిసిందే. రిజర్వేషన్ల పెంపు అంశాల అధికారం రాష్ట్రాలకే ఉండాలని పార్లమెంట్ సమావేశాల్లో టీఆర్ఎస్ ఎంపీలు తమ నిరసన గళాన్ని కేంద్రానికి తెలిపిన

మిగతా 6లో

ప్రశాంతంగా యూపీ, బీహార్ ఉప ఎన్నికలు

- యూపీలో రెండు, బీహార్‌లోని ఒక లోక్ సభ స్థానానికి పోలింగ్
- పోలింగ్ కేంద్రాల ముందు ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు
- ముగ్గురు ఎంపీల రాజీనామాతో ఈ స్థానాలకు ఉప ఎన్నికలు
- జతకట్టిన బద్ధశత్రువులైన ఎస్పీ, బీఎస్పీ
- బీజేపీ విజయంపై సీఎం యోగి ధీమా
- 14న వెలువడనున్న ఫలితాలు



6లో

మోసం...దగా

- పెద్దల సభకు బీసీలు పనికిరారా?
- పార్టీకి ఆయువుగా ఉన్న బీసీలను విస్మరిస్తున్న టీడీపీ
- వైసీపీ తీరులోనూ రాని మార్పు?
- సొంత సామాజిక వర్గానికి పట్టంకట్టిన టీడీపీ
- రెడ్డికే జై అన్న వైసీపీ
- పరిస్థితుల్లో మార్పు రాదా? బీసీ ఓట్లు కావాలి గానీ వారికి సీట్లు ఇచ్చే ఉద్దేశం లేదా?



6లో

చైనాకు జీవితకాలం అధ్యక్షుడిగా షి జిన్‌పింగ్

- నూతన చట్టాన్ని ఆమోదించిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్
- నిబంధనలను తొలగిస్తూ నూతన చట్టం
- నామమాత్ర తంతుగానే ఓటింగ్
- కమ్యూనిస్ట్ పార్టీ సమావేశంలో సర్వ శక్తిమంతుడిగా జిన్‌పింగ్
- దీంతో పార్టీ సిద్ధాంతాలను కూడా మార్చే హోదాను కట్టబెట్టారు
- ఈ నిర్ణయంపై వెల్లువెత్తిన పలు విమర్శలు
- తమ దేశంలో ఇటువంటివి రావాలని ట్రంప్ వ్యాఖ్య



బీజింగ్: చైనా అధినేత షీ జిన్‌పింగ్ జీవితకాలం అధ్యక్షుడిగా కొనసాగే అవకాశాన్ని కల్పిస్తూ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ఆదివారం చట్టాన్ని ఆమోదించింది. ఎవరైనా చైనా అధ్యక్షుడిగా రెండుసార్లు మాత్రమే పోటీ చేయాలంటూ ఉన్న నిబంధనలను తొలగించారు. గతంలో దీనిపై చైనా పొలిట్ బ్యూరో ఆమోదం తెలపడంతో ఓటింగ్ కేవలం నామమాత్ర తంతుగానే మారింది. మొత్తం 2,964 ఓట్లలో మూడు గైర్హాజరు కాగా, రెండు వ్యతిరేకంగా వచ్చాయి. ఇక మిగిలిన ఓట్లన్నీ జిన్‌పింగ్‌కు అనుకూలంగానే పడ్డాయి. చైనాలో అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు మాత్రమే అవకాశం ఇచ్చే చట్టాన్ని 1990లో అమల్లోకి తెచ్చారు. కానీ, అక్టోబర్‌లో జరిగిన చైనా కమ్యూనిస్ట్ పార్టీ

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



చీరాలలో జగన్ యాత్ర

ప్రజా సంకల్ప యాత్ర 109వ రోజు సాగిందిలా

ప్రకాశం, మేజర్‌న్యూస్ : వైసీపీ అధ్యక్షుడు, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చీరాల నియోజక వర్గంలో విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం ఉదయం చీరాల శివారు నుంచి వైఎస్ జగన్ 109వ రోజు పాదయాత్రను ప్రారంభించారు. అక్కడ నుంచి కొత్తపేట, ఆంధ్రకేసరి జూనియర్ కాలేజీ, బాలాజీ థియేటర్, పేరాల, ఐటీసీ మీదుగా ఆదినారాయణపురం చేరుకొంది. అక్కడే జగన్ భోజన విరామం తీసుకున్నారు. పాదయాత్ర మధ్యాహ్నం 02.45కు తిరిగి ప్రారంభమైంది. ఈపురుపాలెం వరకు పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో ఇప్పటి వరకు జగన్ 1462 కిలోమీటర్లు నడిచారు.

ఇక దేశ రాజకీయాల్లోకి!

2019 వరకే రాష్ట్ర రాజకీయాల్లో ఉంటా : సిఎం కేసీఆర్

- దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తీసుకొస్తా
- కాంగ్రెస్ బీజేపీయేతర పార్టీలను ఏకం చేస్తా
- అసెంబ్లీ సమావేశాల తరువాత ఢిల్లీకి వెళ్తా
- ఎన్నికలెప్పుడొచ్చినా టీఆర్ఎస్‌కు 100పైగా స్థానాలు
- రాజకీయ భవిష్యత్తుపై కేసీఆర్ కీలక ప్రకటన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః దేశ రాజకీయాలవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వేగంగా అడుగులు వేస్తున్నారు. దేశంలోని రాజకీయాలను ప్రక్షాళన చేసేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగానే 2019 వరకు రాష్ట్ర రాజకీయాల్లో ఉంటానని, అనంతరం దేశ రాజకీయాల్లో తాను కీలకభూమిక పోషిస్తానని ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో జరిగిన టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్ తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2019 వరకు రాష్ట్ర రాజకీయాల్లో ఉంటానని సీఎం కేసీఆర్ వెల్లడించారు. ఆ తర్వాత దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పుకోసం ప్రయత్నిస్తానని చెప్పారు. కేసీఆర్ ఇప్పటికే దేశ రాజకీయాలపై సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు దేశ రాజకీయాలు మూస పద్ధతిలో నడుస్తున్నాయని, ప్రజాపయోగమైన పనులు జరుగటం లేదని ఆరోపించారు. దేశంలో కేవలం రెండు రాజకీయ పార్టీలు మాత్రమే అధికారాన్ని పంచుకుంటున్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపేతర పార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రభలమైన రాజకీయ శక్తి రావాల్సి అవసరం ఉందని, గుణాత్మకమైన మార్పు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను ఓ కూటమిగా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు కోసం మిగతా రాజకీయ

మిగతా 6లో

అంతా ఇంతే!



పోటీ ఎక్కువై ఇవీ అడుగుతున్నారు సార్

బీసీలకు మరోసారి మోసం

- రాజ్యసభ సీట్ల ప్రకటనలో మొండి చేయి
- టీడీపీ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో హైడ్రామా
- చివరి నిమిషంలో మారిన రాజకీయ సమీకరణాలు
- టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు ఖరారు
- సీఎం రమేష్, కనకమేడల రవికుమార్ ఎంపిక
- మూడో సీటుకు ఇక పోటీ లేనట్లే
- ఏకగ్రీవంగానే ఎంపికయ్యే అవకాశం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ మళ్లీ బీసీలకు మొండిచేయి చూపింది. బీసీలకు ప్రాతినిధ్యం కల్పిస్తామంటూనే రెండు సీట్లను బీసీలకు దక్కకపోవడం పట్ల విమర్శలు వ్యక్తంమవుతున్నాయి. టీడీపీ తీసుకున్న ఈ నిర్ణయంపై బీసీలు మండిపడుతున్నారు. ఇన్నాళ్లూ పార్టీని నమ్ముకుని ఉన్న బీసీలను కాదని వేరేవారికి రాజ్యసభ సీట్లు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


తెలుగుదేశం పార్టీ నుంచి రాజ్యసభకు వెళ్లే అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. రెండు స్థానాలకు గాను సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్ పేర్లను పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. సీఎం రమేష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతుండగా, కనకమేడల రవీంద్రకుమార్ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఉన్నారు. ముందుగా సీఎం రమేష్‌తో పాటు వర్ల రామయ్య పేరు రాజ్యసభ రేసులో వినిపించింది. వారిద్దరి పేర్లు ఖరారైనట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే అనూహ్య పరిస్థితుల మధ్య కనకమేడల రవీంద్రకుమార్ పేరు తెరపైకి రావడం, ఖరారు



మిగతా 6లో

మళ్లీ మంత్రివర్గ విస్తరణ

- రాష్ట్ర మంత్రివర్గంలోకి మైనారిటీ నేత
- గిరిజన నేతకూ చోటు కల్పించే అవకాశం
- మంత్రి పదవుల భర్తీపై ఊహాగానాలు
- అప్పుడే ఆశావహుల ప్రయత్నాలు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు ఏడాదిపైగా ఉన్న సమయంలో మళ్లీ మంత్రివర్గ విస్తరణ జరగనుంది. రాష్ట్ర మంత్రివర్గం నుంచి ఇద్దరు బీజేపీ మంత్రులు కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యాలరావు వైదొలగడంతో ఆ ఖాళీల్లో ఎవరికి అవకాశం దక్కుతుందనేది చర్చనీయాంశంగా మారింది. రెండు కీలకమైన శాఖలు కావడంతో ఆ శాఖలకు సంబంధించి ఫైళ్లు పెండింగ్‌లో ఉండకుండా త్వరిత గతిన మంత్రులను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సై అన్నట్లు సమాచారం. దీంతో ఎవరికి వారు తమ ప్రయత్నాలను ఇప్పటినుంచే ముమ్మరం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత పార్టీ నేతలతో చర్చించి రెండు మంత్రి పదవులతోపాటు ప్రస్తుతం ఉన్న శాఖల్లో పనితీరు సరిగా లేని మంత్రులను తప్పించి వేరే శాఖలను కూడా అప్పగించాలని సీఎం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఒక ముస్లింను ఖాయంగా మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని టీడీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కామినేని కృష్ణా జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా మాణిక్యాలరావు పశ్చిమగోదావరి

మిగతా 6లో

ఎన్నికలెప్పుడొచ్చినా టీఆర్ఎస్‌కు 100పైగా స్థానాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎన్నికలెప్పుడొచ్చినా టీఆర్ఎస్‌కు 100పైగా స్థానాలు గెల్చుకోవడం ఖాయమని టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. ఆదివారం తెలంగాణభవన్‌లో జరిగిన టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలపై ఆందోళన అవసరం లేదని, 106 స్థానాల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడయినట్లు కేసీఆర్ పార్టీ శాసనసభ్యులు, మండలి సభ్యులకు వివరించారు. రానున్నా ఎన్నికల్లో సిట్టింగ్‌లందరికీ టికెట్లు కేటాయించడం జరుగుతుందని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం. బడ్జెట్ సమావేశాల అనంతరం తృతీయఫ్రంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించినట్లు తెలుస్తోంది. తమది థర్డ్‌ఫ్రంట్ కాదని, ఫస్ట్ ఫ్రంటని కేసీఆర్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ అందరూ విధిగా హాజరు కావాలని ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలను కేసీఆర్ ఆదేశించారు. 2019 ఎన్నికల వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానన్న ఆయన, 2019 తరువాత దేశ రాజకీయాల్లో మార్పుకోసం ప్రయత్నిస్తానని చెప్పారు. రిజర్వేషన్ల కోటా కోసం ఎంపీలు చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా బడ్జెట్ సమావేశాల అనంతరం ఢిల్లీలో ధర్నా చేయాలన్న యోచన ఉందని తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ సెషన్‌కు ఎవరైనా అడ్డు తగితితే సెషన్ మొత్తం సస్పెండ్ చేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్?

• రాష్ట్ర రాజకీయాల్లో పట్టుకోసం యత్నం • గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటనలు • విపక్షాలపై ఎదురుదాడి • అన్నిశాఖలపై పట్టు సాధింపు • ఎంపిగా హరీశ్‌రావు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈసారి, టీఆర్ఎస్ ప్లీనరీ.. యువ నాయకత్వానికి జేజేలు పలుకబోతోంది. కేటీఆర్ సహా.. కీలక నేతలకు... ఈ ప్లీనరీ.. విశేష బాధ్యతలు అందించబోతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లనున్నట్లు ఆదివారంనాడు ప్రకటించారు. 2019వరకే రాష్ట్ర రాజకీయాల్లో ఉంటానని, అనంతరం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తానని కేసీఆర్ ప్రకటించడంతో ఆయన వారసుడిగా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ఎన్నిక కావడం లాంఛనమే అన్న ప్రచారం జరుగుతోంది. ఆయనతో పాటే.. కవితకూ కీలక భూమిక అప్పజెబుతారని అంటున్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ జాతీయ రాజ్కీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో కేసీఆర్ వారసత్వాన్ని ఎవరు అందిపుచ్చుకుంటారు..? పార్టీ బాధ్యతలు ఎవరు చేపడతారు అన్న ప్రశ్నలు తలెత్తాయి. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీ కవితల్లో ఎవరు చక్రం తిప్పబోతున్నారు..? అన్న ఆసక్తి పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అయితే.. వీటన్నింటికీ, వచ్చే నెలలో జరిగే ప్లీనరీ సమాధానమిస్తుందని టీఆర్ఎస్ కీలక నేతలు పరోక్ష సంకేతాలిస్తున్నారు. ఏప్రిల్ నెలలో టీఆర్ఎస్ ప్లీనరీ నిర్వహించబోతోంది. సీఎం కేసీఆర్ తనయుడు కల్వకుంట్ల తారకరామారావు, ఇదే వేదికపై తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకుంటారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఈ చర్య ద్వారా.. కేటీఆర్ పార్టీపైన మరింత గట్టి పట్టు సాధిస్తారని కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల నాటికి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో.. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో.. కేటీఆర్ తన విన్నింగ్ టీమ్‌ను ఎంచుకునే వీలుంటుందని చెబుతున్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో పట్టుకోసం కేసీఆర్ యత్నం..... కేటీఆర్ కొంతకాలంగా జిల్లాల పర్యటనల్లో బాగా బిజీగా ఉన్నారు. ఇటీవల గద్వాల, తుంగతుర్తి, వరంగల్, కోదాడతో పాటు రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎక్కడికక్కడ విపక్ష కాంగ్రెస్‌పై విరుచుకుపడుతున్నారు. పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని పెంచడం.. భావి యువ నాయకత్వాన్ని గుర్తించడం.. లక్ష్యాలుగానే కేటీఆర్ ఈ పర్యటనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్.. తనయుడు కేటీఆర్‌కు పార్టీ పగ్గాలు అప్పగించడంతో పాటు.. తనయ కవితకూ రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక అప్పగించనున్నారని ప్రచారం జరుగుతోంది. కవిత కూడా కొంతకాలంగా రాష్ట్ర రాజకీయాలపైనే మక్కువ చూపుతున్నట్లు చెబుతున్నారు. పైగా కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్న నేపథ్యం వల్ల కూడా కవితకు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన బాధ్యతలు అప్పగించ వచ్చని తెలుస్తోంది. అయితే.. కేటీఆర్, హరీశ్‌రావుల తర్వాతే.. కవితకు బాధ్యతలు అప్పగిస్తారని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. అయితే ఢిల్లీ రాజకీయాల్లోకి వెళ్తున్న సీఎం కేసీఆర్ ట్రబుల్‌షూటర్‌గా పేరున్న తన అల్లుడు హరీశ్‌రావును సైతం ఢిల్లీకి వెంట తీసుకెళ్తారన్న ప్రచారం జోరుగా సాగుతున్నది. మెదక్ పార్లమెంట్ నుంచి ఆయనను పోటీ చేయించి తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఢిల్లీ రాజకీయాల్లోకి తీసుకెళ్తారని పార్టీ నేతలు ఆదివారంనాడు గుస..గుసలాడుకోవడం వినిపించింది.



నా జీవితంలో మరువలేని రోజు



అమరావతి, సూర్య ప్రతినిధి : రాజ్యసభ సభ్యునిగాని మరోసారి సీఎం రమేష్‌ను పార్టీ అధిష్ఠానం ఎంపిక చేయడంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచంచ లమైన విశ్వాసంతో సీఎం చంద్రబాబు తనకు రెండో సారి రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేయడం తన జీవితంలో మరువరాని రోజని అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోడానికి, కావల్సిన సహాయం కేంద్రం నుంచి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. 2012లో రాజ్యసభకు వెళ్లానని, రాష్ట్ర విభజన ఏ విధంగా చేసింది, తాము పోరాటం చేసిన విధానం గురించి చెప్పారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకుంటుందని అనుకుంటే ఏమీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభలో వేరే పార్టీ ఎంపీల మద్దతు కూడగట్టుకుని, ఏపీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం రమేష్ పేర్కొన్నారు.

వైసీపీ జగన్ ఆడే జగన్నాటకంలో
రాజీనామాలు ఓ భాగం



నెల్లూరు,సూర్యబ్యూరో: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడే జగన్నాటకంలో రాజీనామాలు ఓ భాగం అని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ కేసుల నుంచి బయటపడేందుకే వైసీపీని నడుపుతున్నారని విమర్శించారు. టీడీపీ విడిపోతే బీజేపీతో జట్టు కట్టేందుకు వైసీపీ సిద్ధంగా ఉందని, వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని మంత్రి అన్నారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్నామని, విభజన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని మంత్రి అన్నారు.

రాజ్యసభ అభ్యర్థులు వీరే

• సంతోష్, బండ ప్రకాశ్, లింగయ్య యాదవ్
• టీఆర్ఎస్ఎల్పీలో ప్రకటించిన సీఎం



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః అధికార టీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ వీడింది. ఆ పార్టీ రాజ్యసభ అభ్యర్థులను సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. బండ ప్రకాశ్ ముదిరాజ్ (వరంగల్), సంతోష్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్ (నల్లగొండ) లను అభ్యర్థులుగా కేసీఆర్ ప్రకటించారు. వీరు సోమవారం నామినేషన్లు వేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం తెలంగాణభవన్‌లో జరిగిన టీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో నేతలతో చర్చించి వీరి పేర్లను సీఎం కేసీఆర్ ప్రకటించారు. అభ్యర్థులను ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పరిచయం చేశారు. రాజ్యసభకు తెలంగాణలోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగ నున్నాయి. మూడు స్థానాలను సునాయాసంగా గెలుస్తామన్న నమ్మకం ఉన్న కేసీఆర్ వివిధ సమీకరణల కింద మూడు వేర్వేరు వర్గాలకు టికెట్లు ఇచ్చారు. మూడు సీట్లలో ఇద్దరు బడుగు నేతలను ఎంపిక చేశారు. కాగా, రాష్ట్రంలోని మూడు ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు అనివార్యమైతే ఈ నెల 23న పోలింగ్ జరగనుంది.


రెండవ సంవత్సరమూ కొనసాగనున్న
టి-సాట్ ఎంసెట్ కోచింగ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎంసెట్, నీట్, ఐఐటి మేయిన్స్ 2018 పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు టి-సాట్ బోధన కార్యక్రమాల ప్రసారాలను అందించనుందని సీఈవో ఆర్.శైలేష్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం అందించిన ప్రసారాలకు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతుల నుండి అనేక ప్రసంశలు అందాయన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం విడుదల చేసిన ప్రతిక ప్రకటనలో ఎంసెట్, నీట్, ఐఐటి మేయిన్స్ పోటీ పరీక్షకు 2018 సంవత్సరానికి సంబంధించిన ప్రసారాలను వివరించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ యేడాది సుమారు 500 గంటల అవగాహన కార్యక్రమ ప్రసారాలు టి-సాట్ నిపుణ, టి-సాట్ విద్య ఛానళ్లలో అందుబాటులో ఉండనున్నాయని ఆయన స్పష్టం చేశారు.

టీడీపీపై ఇక సమరమే

• కేంద్రం నిధులతో జరిగిన అభివృద్ధిపై బీజేపీ దృష్టి • ప్రజలకు వివరించేందుకు ప్రణాళికా రచన • టీడీపీ రెండు నాలుకల ధోరణి ఎండగట్టే యత్నం • త్వరలో రాజధాని అమరావతిలో పర్యటన • టీడీపీ బీజేపీ మధ్య అంతర్యుద్ధం షురూ

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : నిన్నటి వరకు మిత్రులు నేడు బద్ధశత్రువులై కాలు దువ్వుతున్నారు. కమలనాథులతో వైరి అనంతరం ఇప్పటికే టీ కప్పులో తుపాను మొదలు కాగా, దీన్ని అవకాశంగా చేసుకుని టీడీపీపై కత్తులు దూసేందుకు బీజేపీ అస్త్రాలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటివరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులు, ఖర్చులు వగైరాతో పాటు కేంద్రం డబ్బుతో టీడీపీ చేపట్టిన పథకాలపై ఆరా, రాజధాని నిర్మాణ పరిశీలనకు ప్రణాళిక రచిస్తున్నారు. మొత్తానికి అరుణ్‌జైట్లీ ప్రెస్‌మీట్ అనంతరం మిత్రపక్షాల మధ్య అంతర్యుద్ధం ముదురు పాకాన పడింది. టీడీపీపై బీజేపీ అంతర్యుద్ధం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నా మిత్రధర్మాన్ని పాటించి ఇంతకాలం మౌనంగా ఉన్న కమలనాథులు ఇకపై పూర్తిస్థాయిలో కత్తులు దూయనున్నా రు. టీడీపీ ఎంపీలు కేంద్రంపై చేసే ఆరోపణలను తిప్పికొట్టేందుకు బీజేపీ నేతలు త్వరలో గ్రామస్థాయి నుంచి పర్యటనలు చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు తమ గుప్పెట్లో ఉంచిన టీడీపీ అవినీతిని ఇకపై బయటపెడతామని ఓ బీజేపీ నాయకుడు బహిరంగంగానే ప్రకటించడం ఇందుకు ఊత మిస్తోంది. కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన నిధులపై బీజేపీ శ్రేణులు దృష్టిసారిస్తున్నాయి. ఇందుకోసం ఇప్పటికే కొంతమంది నేతలు ఒక టీమ్‌గా ఏర్పడి సమాచారం సేకరిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రం విజయవాడ నగరంలోనే 28వేల ఇళ్లు మంజూరుచేసింది. వీటిలో ఇప్పటికే జక్కంపూడిలో 10,624 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. విజయవాడకు మురుగునీటి కాల్వల అభివృద్ధికి కేంద్రం రూ.461 కోట్లు మంజూరుచేసింది. కనకదుర్గా ఫ్లై ఓవర్, విజయవాడ మచిలీపట్నం రోడ్డు విస్తరణ, బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్‌కు వందల కోట్లు అందాయి. రాజధాని నిర్మాణానికి రూ.1500 కోట్లు వచ్చాయి. గ్రామాల్లో రోడ్డు నిర్మాణానికి, కార్మికుల బీమా సౌకర్యం, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, ఇంటింటికీ మరుగుదొడ్లు వంటి అనేక పథకాలకు కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు మంజూరుచేస్తూనే ఉంది. అయితే వీటికి చంద్రన్న బీమా పథకం, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ వంటి తమ పార్టీ పేర్లు పెట్టుకుని చంద్రబాబు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందనే ఆగ్రహం బీజేపీ నేతల్లో ఉంది. ఆయా పథకాల వద్ద కనీసం బీజేపీ జెండాలు కానీ, ప్రధాని నరేంద్రమోదీ ఫొటోలు కానీ పెట్టకపోవడాన్ని ఇక నుంచి నిలదీ యాలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల్లో తమను ఎందుకు భాగస్వాములను చేయడం లేదో ప్రశ్నించనున్నారు. కేంద్రప్రభుత్వ నిధులతో జరిగిన అభివృద్ధి నివేదికలు తయారుచేసి ఆయా మండలాల నిర్వాహకులకు పంపించే ఏర్పాటు బీజేపీ నేతలు చేపట్టారు. చంద్రబాబు నైతిక విలు వలను పక్కనపెట్టి కృష్ణాజిల్లాకు చెందిన ఇద్దరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను టీడీపీలోకి తీసుకోవడం, అందులో ఒకరికి వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ పదవి ఇవ్వడానికి ప్రయత్నించడం వంటి అంశా లపై బీజేపీ నేతలు సీరియస్‌గా ఉన్నారు. చంద్రబాబు వెన్నుపోటు, నైతిక విలువలులేని రాజకీయాలపై ప్రశ్నించ నున్నారు. అదే సమ యంలో రాష్ట్రంలో పెరిగిన అవినీతి, రాజధానిలో కోట్ల విలువైన భూములను ప్రజాప్రతినిధులు బినామీ పేర్లతో కొన్న



అంశాలను ఆధారాలతో సహా సేకరించి ప్రజలకు వివరించనున్నారు. ప్రత్యేక హోదా కావాలని ఒక సారి, హోదా సంజీవని కాదంటూ మరోసారి ప్రజలు, కేంద్రాన్ని పక్కదారి పట్టించిన చంద్రబాబు నైజాన్ని బయట పెట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ శ్రేణులకు ఎంత అన్యాయం చేసినా మిత్ర ధర్మాన్ని పాటించి మౌనంగా ఉన్నారు. నాలుగేళ్లలో ఒక ఛైర్మన్ పదవి కూడా బీజేపీ నాయకులు కానీ, కార్యకర్తలు కానీ దక్కించుకోలేకపోయారు. తమ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులే కాదు, జన్మభూమి కమిటీల్లోనూ స్థానం సంపాదించలేదు. కనీసం తెల్లకార్డులు, పింఛన్లు, ఇళ్లు ఇప్పించుకోలేకపోయామనే భావన కమలనాథుల్లో కనిపిస్తోంది. ఇకపై కేంద్ర ప్రభుత్వ పథకాల్లో తమ కార్యకర్తలకు న్యాయం జరగకపోతే ప్రభుత్వాన్ని నిలదీయడమే కాదు, పథకాల్లో జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరించాలని ఇటీవల జరిగిన జిల్లా సమావేశంలో కొంతమంది నేతలు డిమాండ్ చేసిన విషయం విదితమే. ప్రపంచస్థాయి రాజధాని అంటూ చంద్రబాబు ప్రచారం చేసుకుంటూ తాత్కాలిక భవనాల నిర్మాణం చేపట్టారు. వీటిని బీజేపీ నేతలు త్వరలో పరిశీలించాలని భావిస్తున్నారు. దీనిపై సమగ్రమైన నివేదిక కేంద్రప్రభుత్వానికి పంపడమే కాకుండా భవనాల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని రాజధానిలోని ప్రతి గ్రామాల్లోనూ త్వరలో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు.

బడ్జెట్ లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి



విజయవాడ, మేజర్‌న్యూస్ః ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ లెక్కలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని వైసీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. టీడీపీ సర్కార్ మాటలు మ్యాటర్ వీక్ పబ్లిసిటీ పీక్ అన్నట్లుందని ఆయన ఎద్దేవా చేశారు. ఆదివారం విజయవాడలో బుగ్గన మీడియాతో మాట్లాడారు. టీడీపీ నేతలు చెబుతున్నట్లు పెట్టుబడుల సమ్మిట్, ఉద్యోగాల కల్పన అన్నీ మాయమాటలేనని ఆయన అన్నారు. కాగ్ లెక్కల ప్రకారం రెవెన్యూ రాబడిలో రూ.24వేల కోట్ల లోటు ఉందన్న విషయాన్ని బుగ్గన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాంటప్పుడు రెవెన్యూ లోటులో సడన్‌గా మిగులు ఎలా వచ్చిందన్నారు. దీన్ని చంద్రబాబు ప్రభుత్వం ఏ విధంగా సమర్థించుకోగలదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ రంగానికి ఆదాయం పెరగలేదని.. కేవలం అడ్డగోలు అనుమతులతో మద్యం ఆదాయాన్ని మాత్రం రెట్టింపు చేశారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రజలను అయోమయానికి గురి చేసి మాయ చేసేందుకే చంద్రబాబు దొంగ లెక్కలు చూపిస్తున్నారంటూ బుగ్గన మండిపడ్డారు. ఏపీ ఆర్థిక పరిస్థితి బాగుందని చెబుతుండటం వల్ల ఇంకా ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ నిలబడదు



విజయవాడ, మేజర్‌న్యూస్ః ప్రధానమంత్రి కావాలనే దురాలోచనతోనే కేసీఆర్ కొత్త ఫ్రంట్ తెరపైకి తీసుకువస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. ఢిల్లీ నుంచి గన్నవరం చేరుకున్న పీసీసీ ఛీఫ్ రఘువీరా, భట్టి విక్రమార్క, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజుకు ఏపీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్, నగర పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ తదితర నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికలు జరిగితే చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని, అలాంటి టీఆర్ఎస్ థర్డ్ ఫ్రంట్ పెట్టినా నిలదొక్కుకోవడం కష్టమని అన్నారు. చంద్రబాబు ఎన్డీఏతో తెగదెంపులు చేసుకుంటారన్న ఉద్దేశంతో కేసీఆర్ ముందుగానే థర్డ్ ఫ్రంట్ పేరుతో ఊగిసలాడుతున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక హోదాపై చిత్తశుద్ధి ఉంటే రాజ్యసభ ఎన్నిక బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రజలను మభ్యపెట్టకుండా రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, వామ పక్షాలు అన్ని ఒకే తాటిపైకి వచ్చి కేంద్రంపై ఒత్తిడి తీసుకువద్దామని పిలుపునిచ్చారు.

వారికి తప్ప సిట్టింగ్ నేతలందరికీ టికెట్లు

• 106 సీట్లలో తమదే విజయం • విపక్షాలకు దీటుగా ఎదుర్కొనాలె • టీఆర్ఎస్ఎల్పీలో దశ, దిశా నిర్దేశనం • ముస్లిం రిజర్వేషన్లపై ఢిల్లీలో ధర్నా • సీఎం కేసీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రస్తుతం ఉన్న సిట్టింగ్‌ల్లో ముగ్గురు నలుగురికి తప్ప అందరికీ తిరిగి టిక్కెట్లు ఇస్తానని గులాబిదళపతి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఆదివారంనాడు కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు బొడిగె శోభా, గంగుల కమలాకర్‌లపై కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని వారికి సూచించారు. శాసన సభలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో 106సీట్లు గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా వందకు పైగా స్థానాల్లో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని సీఎం చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక, ఇతరత్రా అంశాలపై సమావేశంలో చర్చించారు. అసెంబ్లీలో అధికారపార్టీ వ్యూహంపై కూడా సభ్యులకు దశ,దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలపై ఆందోళన అక్కర్లేదని, అసెంబ్లీ ఎన్నికలు జరిగినా 106 సీట్లలో తమదే విజయమని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శాసనసభ, మండలి సమావేశాలపై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చించారు. దేశ వ్యాప్తంగా మార్పు కోసమే థర్డ్ ఫ్రంట్ ఆలోచన చేశానన్న కేసీఆర్.. అసెంబ్లీలో అందరూ అప్రమత్తంగా ఉండాలంటూ పార్టీ నేతలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అణగారి వర్గాలకు, రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా చర్చజరుపనున్నామన్నారు. చర్చలో పాల్గొంటున్న సభ్యులు ప్రతి అంశంపై పూర్తి అవగాహనకల్పించుకొని మాట్లాడాలన్నారు.

విపక్షాలను ధీటుగా ఎదుర్కొనాలె...

రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విపక్ష సభ్యులు అనవసరంగా విమర్శించే వీలుందని, వీరి విమర్శలను సభ్యులు ధీటుగా ఎదుర్కొవాలని దశ, దిశానిర్దేశనం చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్క సభ్యుడు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గణాంకాలతో సహా సభలో వివరించాలన్నారు. అలాగే గతంలో పాలన కొనసాగించిన ప్రభుత్వాలు ఎలా చేశాయన్నదానిపై కూడా గణాంకాలతో వివరించాలని తెలిపారు.

అసెంబ్లీ సమావేశాల తర్వాత ఢిల్లీకి వెళ్తాను. అన్ని పార్టీల నేతలను కలుస్తా. ప్రత్యామ్నాయ రాజకీయ అవసరాలను, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నేతలకు వివరిస్తానని కేసీఆర్ అన్నారు. అంతకుముందు రాజ్యసభ ఎన్నికల్లో



టీఆర్ఎస్ అభ్యర్థులుగా బండ ప్రకాశ్ ముదిరాజ్ (వరంగల్), జోగినపల్లి సంతోష్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్ (నల్లగొండ) పేర్లను కేసీఆర్ ప్రకటించారు.

ముస్లిం రిజర్వేషన్లపై దిల్లీకి..

శాసనసభ సమావేశాల అనంతరం దిల్లీ వెళతానని కేసీఆర్ తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల పెంపు అంశంపై రాజకీయ పార్టీలతో చర్చలు జరుపుతానని పేర్కొన్నారు. అవసరమైతే పార్టీ ఎంపీలతో కలిసి ధర్నా చేస్తానని చెప్పారు.

కుమారుడి కోసమే కేసీఆర్
థర్డ్ ఫ్రంట్ డ్రామా : చాడ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తన కుమారుడు కేటీఆర్ కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ డ్రామా ఆడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేటీఆర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రిగా చూడా లని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రంలో టీఆర్ఎస్ నేతలు దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏం వెలగబెట్టారని, జాతీయ రాజకీయాలలోకి వస్తానని కేసీఆర్ ప్రకటించారని చాడా ఎద్దేవా చేశారు. జాతీయస్థాయిలో లౌకిక, ప్రజాతంత్ర వేదిక ఏర్పాటుకు తాము యత్నిస్తామన్నారు. అలాగే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చనందుకే మిలియన్ మార్చ్ స్ఫూర్తియాత్ర నిర్వహించామని, పోలీస్ నిర్భందం ఉన్నా యాత్ర విజయవంతమైందని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

బస్సుయాత్ర సక్సెస్‌తో టీఆర్ఎస్ నేతల వెన్నులో వణుకు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్‌పార్టీ ప్రజాచైతన్య బస్సు యాత్రకు లభించిన అనూహ్య స్పందన చూసి, టిఆర్ ఎస్ పార్టీ నాయకత్వానికి వెన్నులో చలి పుడుతోందని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. రానున్నా ఎన్నికల్లో ఓడిపోతామనే భయం పట్టుకుని ఆపార్టీ నేతలు, మంత్రులు మతి స్థిమితం కోల్పోయి పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అన్ని వర్గాలను మోసం చేసిందన్నమల్లురవి, ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానన్న హామీని కేసీఆర్ తొలుతనే తుంగలో తొక్కారని విమర్శించారు. దళితులకు మూడెకరాలు భూమి, ముస్లీంలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు తదితర అనేక హామీలు అమలు చేయలేదని, ముస్లీంలు, దళితులు, విద్యార్థులు, యువకులు, రైతులు ఇలా ప్రతి ఒక్కవర్గం తీవ్రమైన నిరాశలో ఉన్నారని వాళ్లంతా ఎవరు తమను ఆదరిస్తారని ఆపన్న హస్తం అందిస్తారని ఆశతో ఉన్నారని, కాంగ్రెస్ చేపట్టిన బస్ యాత్రతో వారికి ఎంతో భరోసా దొరికిందని ఆయన అన్నారు.

పరీక్షల సమయంలో బంద్ సబబు కాదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పరీక్షల సమయంలో బంద్ నిర్వహించడం సబబు కాదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బంద్‌ను వాయిదా వేసుకోవాలని ఎమ్మార్పీఎస్ నేతలను కోరారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించడం జరిగిందని గుర్తు చేశారు. అఖిలపక్షానికి సమయం ఇవ్వాలని మరోసారి ప్రధానిని కోరుతున్నట్లు చెప్పారు. 13వ తేదీన యధావిధిగా ఇంటర్ ప్రథమసంవత్సరం పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష నిర్వాహణకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



విజయవాడ ఎయిర్‌పోర్టుకు జాతీయ అవార్డు

విజయవాడ, సూర్య ప్రతినిధి : జాతీయ స్థాయిలో సత్తాచాటి తన ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పింది. అమరావతి రాజధానికి తలమానికమైన విజయవాడ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు జాతీయస్థాయిలో ఉత్తమ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు అవార్డును సాధించటం గొప్ప మైలురాయి. అనతికాలంలో శరవేగంగా భారీ నిర్మాణరంగం, మౌలిక సదుపాయాలతో విస్తరిస్తున్న వాటిలో విజయవాడ ఎయిర్‌పోర్టు ప్రథమ స్థానంలో నిలిచింది. పాత టెర్మినల్ ఆధునీకీకరణ, రూ.148 కోట్లతో ఇంటీరియం టెర్మినల్ విస్తరణ, రూ.168 కోట్లతో రన్‌వే విస్తరణ పనులు, రూ.700 కోట్లతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణానికి శ్రీకారం, రూ.5 కోట్లతో అంతర్జాతీయ విమానాల టెర్మినల్ ఆధునీకరణలతో పాటు కోట్లాది రూపాయలతో అదనపు పార్కింగ్ బేలు, కార్ పార్కింగ్ ఏరియాలు, అంతర్గత రోడ్లు, లైటింగ్, గ్రీనరీ, ల్యాండ్ స్కేపింగ్ పనులు వంటివి విమానాశ్రయంలో జరుగుతున్నాయి. పాత టెర్మినల్‌ను అంతర్జాతీయ టెర్మినల్‌గా ఉపయోగించుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో, కస్టమ్స్, ఇమిగ్రేషన్ వంటి విభాగాలకు కూడా ఇందులో ప్రత్యేక కార్యాలయాలను నిర్మించారు. నిర్మాణరంగ ప్రాజెక్టుల్లో దేశంలోనే సత్తాచాటిన విజయవాడ ఎయిర్‌పోర్టుకు ప్రధానంగా ఇటీవల నిర్మించిన ఇంటరియం టెర్మినల్ బిల్డింగ్, సెర్మోనియల్ లాంజ్‌లు మంచి మార్కులను తెచ్చిపెట్టాయి.

రాజ్యసభకు నిస్వార్థ సైనికుడు


- కేసీఆర్ వెన్నంటే నడిచిన సంతోష్
- వెల్లువెత్తిన అభినందలు
- సంతోష్ అభ్యర్థిత్వంపై ఏకగ్రీవం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కేసీఆర్ గులాబీ జెండా ఎత్తిన రోజు నుంచి నేటిదాకా ఆయన వెన్నంటే నడిచిన జోగినిపల్లి సంతోష్ కుమార్.. ఇప్పుడు రాజ్యసభలో అడుగుపెట్టబోతున్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్న సంతోష్ కుమార్‌కు రాజ్యసభ సీటు ఇవ్వడమే ఆయనకు ఇచ్చే సరైన గుర్తింపు అని పార్టీ నేతలంతా ముక్తకంఠంతో మద్దతు పలికారు. టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా కార్యకర్తలందరికీ సంతోశ్ కమార్ అందరి మనిషిగా నిలిచాడు.
చీకటి వెలుగులు.. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా కేసీఆర్ వెన్నంటి నడిచిన వ్యక్తి సంతోశ్ కుమార్. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగని సైనికుడిగా పనిచేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ. చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ... చిన్నవాళ్లయినా, పెద్దవాళ్లయినా అందరితో గౌరవంగా మెలుగుతారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయిన్‌పల్లి మండలం కొదురుపాక గ్రామంలో 1976 డిసెంబర్ 7న సంతోష్ కుమార్ జన్మించారు. తండ్రి రవీందర్ రావు. తల్లి శశికళ. ఆయన ఉన్నత విద్యాభ్యాసమంతా హైదరాబాదులో పూర్తయింది. పుణె యూనివర్శిటీ నుంచి ఎంబీఏ పట్టా అందుకున్నారు. పర్సనల్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత కేసీఆర్ సూచన మేరకు టీఆర్ఎస్ ఆవిర్భావం కంటే ముందునుంచే పార్టీ ఏర్పాటు సన్నాహాలు, జెండా, ఎజెండాల రూపకల్పనలో పాలుపంచుకున్నారు. మృదుస్వభావి, మితభాషి అయిన సంతోష్ కుమార్ ఉద్యమ కాలంలో అధినేత తనకు అప్పగించిన బాధ్యతలను ఎక్కడా తేడా రాకుండా విజయవంతంగా పూర్తి చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష సమయంలో అందరినీ ఏకతాటిపైకి తేవడంలో తనవంతు పాత్ర పోషించారు. కేసీఆర్ కరీంనగర్ నుంచి ఆమరణ దీక్షకు బయల్దేరుతున్న సమయంలో ఆనాటి పాలకులు ఆయన్ని అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించారు. అత్యంత ఉద్వేగభరిత వాతావరణంలోనూ సంతోష్ కుమార్ చిన్న తొట్రుపాటుకు కూడా అవకాశం ఇవ్వలేదు. అలుగునూరు చౌరస్తా నుంచి ఖమ్మం జైలుకు.. ఆపై నిమ్స్‌కు తరలించే వరకు అధినేత వెన్నంటే ఉన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో 11 రోజుల పాటు అధినాయకుడిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు. దీక్ష తర్వాత కేంద్రం దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేయడం వచ్చిన ప్రకటన వెనక్కి వెళ్లడం.. తదనంతర పరిణామాలతో ఉద్యమం మళ్లీ ఉవ్వెత్తున ఎగసిపడింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలన్నిటిలోనూ సంతోష్ కుమార్ చురుగ్గా పాల్గొన్నారు. కేసీఆర్ ఏ పిలుపునిచ్చినా దాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. బహిరంగ సభలు, రాస్తారోకోలు, రైలో రోకోలు మొదలుకొని.. పలు ఉపఎన్నికల దాకా.. ఏ కార్యక్రమైనా, ఏ ఎలక్షనైనా కేడర్ నూ, లీడర్లనూ సమాయత్తం చేసి, సమన్వయం చేయడంలో ఆయన పాత్ర మరువలేనిది! ఒక క్రమశిక్షణగల సైనికుడిలా సంతోష్ కుమార్ కేసీఆర్ వెంట 18 ఏళ్లుగా నడుస్తున్నారు! తెరముందు కనపడకపోయినా.. అధినేత వ్యూహాలను, సూచనలను తు.చ. తప్పకుండా అమలు చేయడంలో సంతోష్ కుమార్ ది భిన్నమైన శైలి. అధినేత వ్యక్తిగత విషయాలతో పాటు, పార్టీకి, కార్యకర్తలకు, నేతలకు సమన్వయకర్తగా, అందరికీ తలలో నాలుకలా మెదిలే వ్యక్తి. పార్టీ విషయాలైతే కేడర్‌నీ.. ప్రభుత్వ కార్యక్రమాలైతే ప్రజలనూ కలుపుకుని ముందుకువెళ్లడంలో సంతోష్ కుమార్ తీసుకునే చొరవే వేరు. ఆయనకున్న సహనం, ఓపిక చూసి పార్టీ శ్రేణులే ఆశ్చర్యపోతాయి. సమస్య ఎంత క్లిష్టమైనా సరే ఓపిగ్గా పరిష్కరించి, వినయంగా నిలబడే నిండైన వ్యక్తి సంతోష్ కుమార్. రోజులో 16 నుంచి 18 గంటలు అలిసిపోకుండా పనిచేసి, వివాదరహితుడుగా పార్టీలో తనకంటూ మంచిపేరు సంపాదించుకున్నారు. పార్టీలో సీనియర్ నేతల నుంచి కిందిస్థాయి కార్యకర్తల దాకా ఎవరికి ఎలాంటి అవసరం వచ్చినా.. అర్ధరాత్రి అపరాత్రి అని తేడాలేకుండా వాళ్ల యోగక్షేమాలు చూసే వ్యక్తి సంతోష్ కుమార్. ఉద్యమ నేత కేసీఆర్ సూచనల మేరకు ఉద్యమానికి దివిటీగా నిలిచి,



తెలంగాణ గుండె చప్పుడు వినిపించిన టీ-న్యూస్ కు ఎండీగా సంతోష్ కుమార్ గురుతర బాధ్యతను భుజాలకెత్తుకున్నారు. చానల్ సిబ్బందిని తన సొంత మనుషులుగా భావించి ప్రతీ ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తారు. ఇటు పార్టీ జనరల్ సెక్రటరీగా కూడా పార్టీకి అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు విజయంతంగా అమలు చేయించడంలోనూ సంతోష్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేశారు. ప్రజాహితం కోసం ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడంలోనూ చురుకైన పాత్ర పోషించారు. సామాజిక సేవలోనూ నేను సైతం అని ముందుకొచ్చారు. ఇంతకాలం నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన సంతోష్ కుమార్ ఇక ప్రజానాయకుడిగా పెద్దలసభలో అడుగుపెట్టబోతున్నారు. ఏ పదవీ ఆశించకుండా అహోరాత్రులు టీఆర్ఎస్ పార్టీకి సేవ చేసిన సంతోష్‌కుమార్ కు రాజ్యసభ సీటు ఇవ్వడం సముచిత గౌరవమే అని పార్టీ నేతలంతా హర్షం వ్యక్తం చేశారు

అసెంబ్లీలో టీఆర్ఎస్‌ను నిలదీసేందుకు బీజేపీ సై



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నేటి నుంచి జరిగే తెలంగాణ శాసనసభా బడ్జెట్ సమావేశాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీజేపీ సన్నద్ధమవుతుంది. గత 2014 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చకు పట్టుబట్టాలని భావిస్తోంది. గత నాలుగేళ్లలో ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని టీఆర్ఎస్ సర్కార్ అమలు చేయలేదని విమర్శిస్తున్న బీజేపీ నేతలు, ఇదే అంశాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా ప్రస్తావించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎలా వ్యవహరించాలన్న దానిపై బీజేఎల్పీనేత కిషన్ రెడ్డి , డాక్టర్ కె.లక్ష్మణ్, చింతల రాంచంద్రారెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ రాంచందర్ రావు సభలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వ్యూహాలు రూపొందించారు. నేటి ఉదయం బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్ విగ్రహం నుంచి అసెంబ్లీ వరకు పాద యాత్ర నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలియజేయనున్నారు. కాగా..ఎన్నికల ముందు టీఆర్ఎస్ ఇచ్చిన హామీలు దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రైతుకు వడ్డీ రుణమాఫీ, రైతాంగానికి గిట్టుబాటు ధర, ముస్లిం, గిరిజన రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో సర్కార్ పై పైచేయి సాధించేందుకు బీజేపీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. టీఆర్ఎస్ సర్కార్‌కు ఇదే పూర్తిస్థాయి ఆఖరి బడ్జెట్ కావడంతో, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైనే ప్రధానంగా దృష్టిసారించాలని పార్టీ ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది.

సకల రోగాలపై సర్కార్ సమరం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సకల రోగాలపై సర్కార్ సమరం ప్రకటించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. అందులో భాగంగానే ఇంటింటికీ కంటి, ఇతర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేసవి కాలంలో నెల రోజుల్లో పరీక్షలు జరిపి, అవస రమైన మందులు అందజేస్తామన్నారు. గుట్టుగా విస్తరిస్తోన్న గ్లాకోమా నివారణకు నడం బిగిం చాలని, ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంచాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని మంత్రి కోరారు. ప్రపంచ గ్లాకోమా దినోత్సవం ఈనెల 17 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాలను పురస్కరిం చుకుని హైదరాబాద్ ఆప్తమాలాజిస్టుల అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రజారోగ్యం మీద ప్రభుత్వం ఎంతో బాధ్యతతో వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే అనేక సదుపాయాలు పెంచి, ప్రభుత్వ వైద్యశాలలను ఆధునీకరించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అత్యాధునిక పరిక రాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. అలాగే త్వరలోనే 10వేల మంది ఉద్యోగ నియామకాలు కూడా పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. ఇక కేసీఆర్ కిట్లు, గాంధీలో 60పడకల ఐసీయూ, రాష్ట్ర వ్యాప్తంగా 20 ఐసీయూలు, 40 సింగిల్ యూజ్డ్ డయాలిసిస్ కేంద్రాలు, దేశంలోనే మొదటి సారిగా ప్రభుత్వ రంగంలో ఫర్టిలిటీ సెంటర్..ఇలా అనేక పథకాలను మంత్రి వివరించారు.

ప్రవాసాంధ్రులకు ప్రభుత్వం చేయూత



- కువైట్ నుంచి తిరిగొస్తున్న వారికి ఏపీఎన్ఆర్‌టీ సహకారం
- నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, అనంతరం ఉపాధి కల్పన
- ఆసక్తి ఉన్నవారికి మళ్లీ విదేశాల్లో ఉద్యోగాలు

అమరావతి, సూర్య ప్రతినిధి : ఏడేళ్ల అనంతరం కువైట్ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రకటించడంతో ప్రస్తుతం అక్కడ అక్రమంగా నివాసముంటున్న ప్రవాసాంధ్రులు స్వరాష్ట్రానికి రావడంలో ఏపీఎన్ఆర్‌టీ (ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ) కీలకంగా వ్యవహరిస్తోంది. స్తోమత లేక డీపోర్టేషన్ (సొంత దేశానికి తిప్పి పంపే) కేంద్రాల్లో మగ్గుతున్న ఎంతోమంది ఏపీఎన్ఆర్‌టీ సహకారంతోనే ఇక్కడికి చేరుకుంటున్నారు. సొంత రాష్ట్రానికి వచ్చిన వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సహకారంతో వారి అభిరుచి మేరకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. వీరిలో మళ్లీ విదేశాలకు వెళ్లాలనే ఆసక్తి ఉన్న వారికి ఏపీఎస్ఎస్‌డీ ఒప్పందం కుదుర్చుకున్న సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. ఇందుకోసం వారికి సాంకేతిక నైపుణ్యంతోపాటు విదేశీభాష, విధివిధానాలపై అవగాహన కలిగించనున్నారు. సుమారు రూ.14 కోట్లతో ప్రవాసాంధ్రులకు ఈ సహకారం అందుతుండగా ఏపీఎన్ఆర్‌టీ సమకూర్చిన ఉచిత టికెట్లతో ఇప్పటికే 35 మంది ఎన్నో ఏళ్ల తర్వాత సొంత గడ్డపై అడుగుపెట్టారు. కువైట్ అక్రమంగా నివాసముంటున్న వారిలో సుమారు 30 వేల మంది భారత్‌కు చెందిన వారు కాగా అందులో ఏపీకి చెందినవారు 60 శాతం మంది ఉన్నారు. ఆర్థిక సమస్యలతో కువైట్ వెళ్లిన వారిలో కొందరికి స్థానిక యజమానుల తీరుతో పలు చిక్కులు ఎదురవుతున్నాయి. కువైట్‌లోని ప్రతి సంస్థ లేదా యజమాని ఇతర దేశాల నుంచి తాము రప్పించుకున్న కూలీలకు నివాసం, భోజనం, వేతనం తప్పనిసరిగా కల్పించాలనే నిబంధన ఉంది. వీసా గడువు ముగిసిన వారికి యజమానులే రెసిడెన్సీ రెన్యువల్ చేయాల్సి ఉంటుంది.


ప్రధాన సమస్యలు ఇవీ...

వెట్టి చాకిరి, వేతనం ఇవ్వకపోవడం, సంస్థల దివాళా వంటిసందర్భాల్లో కూలీలు దిక్కులేని వారవుతున్నారు. ఇంటిపనంటూ మహిళలను వ్యభిచార కూపంలోకి దింపుతున్న సందర్భాలూ ఉంటున్నాయి. వీటిని భరించలేక చాలామంది పారిపోతున్నారు. దీంతో యజమానులు సాధారణ కేసుల నుంచి క్రిమినల్ కేసుల వరకు పెడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన వారిలో 30-40 శాతం మందిపై ఈ కేసులున్నాయి. సోదాల్లో పట్టుబడి డీపోర్టేషన్ కేంద్రాలకు తరలించిన వారు మళ్లీ కువైట్ రాకుండా వారి వేలిముద్రలు నమోదు చేయించుకుంటారు. టికెట్లకు డబ్బు ఉంటే భారత దౌత్య కార్యాలయం ద్వారా తాత్కాలిక పాస్‌పోర్టు (ఎమర్జెన్సీ క్లియరెన్స్-ఈసీ) చేయించుకొని బయటపడుతున్నారు. స్తోమత లేనివారు, క్రిమినల్ కేసులు ఉన్నవారు మాత్రం అక్కడే ఇరుక్కుపోవాల్సి వస్తోంది.

ఏప్రిల్ నుంచి పెరగనున్న రాకలు...

ఇటీవల ప్రవాసాంధ్రుల సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో పాటు కువైట్ వెళ్లి ఏపీఎన్ఆర్‌టీ అందిస్తున్న సహకారం గురించి డీపోర్టేషన్ కేంద్రాల్లో ఉన్న వారికి వివరించామని ఏపీఎన్ఆర్‌టీ మైగ్రెంట్ రీసోర్స్ సెంటర్ డైరెక్టర్ చప్పిడి రాజశేఖర్ తెలిపారు. యజమానుల వద్ద పెండింగ్‌లో ఉన్న వేతనం వసూలు చేసుకుని వస్తామని చాలామంది చెప్పారని, వీరిలో 15 ఏళ్లపాటు ఇంటిముఖం చూడని వారూ ఉన్నారన్నారు. క్షమాభిక్ష గడువు ఏప్రిల్ 22 వరకూ ఉండడంతో వచ్చే నెల మొదటి వారం నుంచి ఎక్కువ మంది స్వదేశానికి తరలిరానున్నారని, ఏపీఎన్ఆర్‌టీ ద్వారా సుమారు 3 వేల మందికి సహకారం అందించనున్నామని తెలిపారు.

బీజేపీ, టీడీపీ బంధం పవన్, రేణూ దేశాయ్ బంధం



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టినట్టు చెప్పే ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ అనుబంధం గురించి ప్రశ్నించారు. టీడీపీ, బీజేపీ అనుబంధం పవన్ కల్యాణ్, రేణూ దేశాయ్ మధ్య ఉన్న అనుబంధం లాంటిది. వారు విడాకులు తీసుకున్నప్పటికీ పిల్లల భవిష్యత్ కోసం అప్పుడప్పుడూ కలుస్తూ ఉంటారు. బీజేపీతో టీడీపీ అనుబంధం కూడా ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ప్రయోజనం కోసమే అని జేసీ సమాధానం చెప్పారు. అయితే మోదీకి పార్లమెంట్‌లో సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ ఏపీ పట్ల కనికరం చూపించడం లేదని ఆయన అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయమై కేంద్రంతో విభేదించిన టీడీపీ నేతలు అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాగా టీడీపీ ఇంకా ఎన్డీయే భాగస్వామిగానే కొనసాగుతోంది. అయినప్పటికీ గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం టీడీపీ, బీజేపీ మధ్య అసహజ వాతావరణమే ఉందని చెప్పుకోవాలి.

బడ్జెట్ సమావేశాల్లో టీఆర్ఎస్‌తో సమరానికి కాంగ్రెస్ రె'ఢీ'


- టీఆర్ఎస్ ఎన్నికల హామీలనే ప్రధానంగా ప్రస్తావించే అవకాశం
- దళితులకు మూడెకరాలు, పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు
- ముస్లిం, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు అంశాలపై చర్చకు పట్టుబట్టే ఛాన్స్
- రాజ్యసభ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాం నాయక్
- అధికార పార్టీని ఆత్మరక్షణలోకి నెట్టాలన్నదే కాంగ్రెస్ వ్యూహం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : శాసనసభా బడ్జెట్ సమావేశాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వంపై సమరానికి కాంగ్రెస్ రె 'ఢీ' అవుతోంది. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను తమ ఆయుధంగా మలచుకుకోవాలని భావిస్తోంది. గత నాలుగేళ్లలో ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని టీఆర్ఎస్ సర్కార్ అమలు చేయలేదని విమర్శిస్తున్న కాంగ్రెస్‌నేతలు, ఇదే అంశాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా ప్రస్తావించాలని నిర్ణయించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎలా వ్యవహరించాలన్న దానిపై సీఎల్పీనేత జానారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఎన్నికల ముందు టీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలపై శాసనసభా పక్షం విస్తృతంగా చర్చించింది. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రైతుకు వడ్డీ రుణమాఫీ, రైతాంగానికి గిట్టుబాటు ధర, ముస్లిం, గిరిజన రిజర్వేషన్ల అమలు వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించాలని సీఎల్పీ సమావేశంలో నిర్ణయించినట్లు, సమావేశ అనంతరం విప్ సంపత్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో సర్కార్ పై పైచేయి సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తన వ్యూహాలకు పదును పెడుతోంది. సీఎల్పీ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా హాజరై, సభలో ప్రభుత్వతీరును ఎండగట్టాలని సభ్యులకు దిశా, నిర్దేశం చేశారు. టీఆర్ఎస్ సర్కార్‌కు ఇదే పూర్తిస్థాయి ఆఖరి బడ్జెట్ కావడంతో, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైనే ప్రధానంగా దృష్టిసారించాలని కుంతియా సైతం పార్టీ ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు నిర్వహించిన ప్రజాచైతన్య బస్సుయాత్రకు ప్రజల నుంచి మంచి అనూహ్య స్పందన లభించడంతో, ఇదే అదనుగా అసెంబ్లీ సమావేశాల్లో అధికారపార్టీని అన్ని విధాలుగా కార్నర్ చేసేందుకు కార్యచరనను కాంగ్రెస్ శాసనసభాపక్షం సిద్ధం చేస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లోను అధికారపార్టీని ఇరకాటంలోకి నెట్టాలని కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం భావిస్తోంది. రాజ్యసభ అభ్యర్థిని సొంతంగా గెల్చుకునే బలం లేకపోయినా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్‌పార్టీ తరుపున మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ అభ్యర్థిగా బరిలోకి దించాలని నిర్ణయించింది. రవీంద్రనాయక్ ఓటు వేయాలని రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం విప్ జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఇరకాటంలో



పడిపోనున్నారు. విప్‌ను ధిక్కరించిన వారిపై అనర్హత వేటుకు మరోసారి పట్టుబట్టే అవకాశం లభిస్తుందని కాంగ్రెస్ నాయకత్వం, రాజ్యసభ ఎన్నికలకు వేదికగా చేసుకోవాలని భావించినట్లు స్పష్టమవుతోంది. రాజ్యసభ ఎన్నికల ద్వారా కూడా అధికార టీఆర్ఎస్‌కు అసలు, సిసలైన ప్రత్యామ్నాయం తామేనన్న సంకేతాలను ప్రజల్లోకి పంపేందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం పథకరచన చేస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అధికారపార్టీ విధానాలను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎండగట్టేందుకు ఆపార్టీ నేతలు సన్నాహాలు చేసుకుంటున్నారు.

కాంగ్రెస్‌లోకి జనసభ అధ్యక్షుడు



విజయవాడ, మేజర్‌న్యూస్ః బడుగు, బలహీన వర్గాలతోపాటు అగ్రవర్ణ పేదలనూ టీడీపీ, బీజేపీ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు తమ పార్టీ కట్టుబడి ఉందని ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి తెలిపారు. బీసీ జనసభ అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్ చేరిక సందర్భంగా ఆదివారం విజయవాడలో న్విహి ంచిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ మంత్రి పల్లంరాజులు డాక్టర్ గంగాధర్‌కు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటాలు చేస్తుందని, గంగాధర్ రాకతో పార్టీకి పునర్వైభవం వచ్చిందని కేవీపీ అన్నారు. మాజీ మంత్రి పల్లంరాజు మాట్లాడుతూ ప్రధాని మోదీ తీరును ఎండగట్టారు. పరిపాలనా దక్షత ఏమాత్రంలేని మోదీ వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారు. చరిత్రలోనే లేనివిధంగా నలుగురు సుప్రీంకోర్టు జడ్జీలు మీడియా ముందుకు వచ్చారంటే దేశంలో పరిపాలన ఏవిధంగా సాగుతున్నదో అర్థంచేసుకోవచ్చు. గురువు అద్వానీకి కనీసం నమస్కారం పెట్టని మోదీ ఎంత కుసంస్కారో ప్రజలే అర్థంచేసుకోవాలి." అని పల్లంరాజు వ్యాఖ్యానించారు.

మంత్రి కేటీఆర్‌కు కీలక బాధ్యత అప్పగింత

రాజ్యసభ ఎన్నికల బాధ్యతలు అప్పగించిన కేసీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మంత్రి కేటీఆర్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ కీలకమైన బాధ్యతలు అప్పగించారు. రాజ్యసభ ఎన్నికల బాధ్యతలు కేటీఆర్‌కు అప్పగించారు. అసెంబ్లీలో గవర్నర్ నరసింహన్ ప్రసంగానికి అడ్డుతగిలితే సెషన్ మొత్తం సస్పెండ్ చేయాలని కేసీఆర్ అన్నారు. సభకు ఎమ్మెల్యేలు విధిగా హాజరుకావాలని ఆయన సూచించారు. మనది థర్డ్ ఫ్రంట్ కాదు....ఫస్ట్ ఫ్రంట్ అని కేసీఆర్ స్పష్టం చేశారు. 2019 వరకు రాష్ట్ర రాజకీయాల్లో ఉంటానని, 2019 తర్వాత దేశ రాజకీయాల్లో మార్పు కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. కేసీఆర్ మాటలను స్వాగతిస్తూ చప్పట్లతో ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపారు. బడ్జెట్ సమావేశాల తర్వాత రిజర్వేషన్లపై ఢిల్లీలో ధర్నాచేస్తామని కేసీఆర్ చెప్పారు.


ఆదరణ పథకం మార్గదర్శకాలు ఇవే

- చేతి వృత్తిదారులకు ప్రభుత్వం ప్రోత్సాహం
- 2.55 లక్షల మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం లక్ష్యం
- మహిళలకు 33 శాతం ఆర్థిక సాయం
- పథకం అమలుకు కలెక్టర్ల నేతృత్వంలో కమిటీ
- లబ్ధిదారుల దరఖాస్తులకు ప్రభుత్వ వెబ్‌సైట్
- సీఎం డ్యాష్‌బోర్డుకు పోర్టల్ అనుసంధానం



అమరావతి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఆదరణ పథకం మళ్లీ అమలు కానుంది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఇందుకోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించడంతో వెనుకబడిన తరగతుల్లోని చేతి వృత్తుల వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆదరణ పథకానికి మార్గదర్శకాలను జారీ చేసింది. బీసీలలో చేతి వృత్తులపై ఆధాం పడిన 125 కులాలవారిని ఈ పథకానికి అర్హులుగా ప్రకటిస్తూ శనివారం ఉత్తర్వులిచ్చింది. సంప్రదాయ వృత్తులవారికి ఆధునిక పనిముట్లను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 2.55 లక్షల మంది లబ్ధిదారులకు సాయం అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకోసం లబ్ధిదారులను మూడు యూనిట్లుగా వర్గీకరించింది. ప్రభుత్వ ఆర్థికసాయంలో 70 శాతం రాయితీగా అందనుంది. 20 శాతాన్ని జాతీయ బీసీ ఆర్థికాభివృద్ధి సంస్థ రుణంగా ఇస్తుంది. మిగిలిన పది శాతాన్ని లబ్ధిదారులు భరించాలి. ప్రజాసాధికార సర్వేలో నమోదైన అర్హులకు ఈ సాయం అందుతుంది. 18నుంచి 50ఏళ్లలోపు వారు ఈ పథకానికి అర్హులు. మహిళలకు 33 శాతం ఆర్థిక సాయం అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. లబ్ధిదారుల ఎంపిక కోసం మండల, పురపాలక, నగరపాలక స్థాయిలో కమిటీలుంటాయి. మండల స్థాయిలో మండలాధ్యక్షులు, పురపాలికకు ఛైర్‌పర్సన్, నగరపాలికకు మేయర్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. 2016 నవంబరులో సాంఘిక సంక్షేమ శాఖ విడుదల చేసిన జీవో111 మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. జిల్లా స్థాయిలో ఆదరణ పథకం అమలు, ఇతర బాధ్యతలను కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ పర్యవేక్షిస్తుంది. లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఈ పోర్టల్‌ను సీఎం డ్యాష్ బోర్డుకు అనుసంధానిస్తారు.

స్వార్థ ప్రయోజనాలు తప్ప సంస్థ ప్రయోజనాలు పట్టవా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి.ఎం.ఇ) నియామకం విషయంలో అన్ని చట్టాలను, నిబంధనలను తుంగలో తొక్కి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి తన ఇష్టా నుసారంగా వ్యవహరించారని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి ఆరోపించారు. సీనియా రిటీని పట్టించుకోకుండా తన అనుచరుడైన రమేశ్ రెడ్డికి పట్టం కట్టారని, దీన్ని హైకోర్టు సస్పెండ్ చేసినా తిరిగి ఉన్నత కోర్టుకు వెళ్లాలని ప్రణాళిక వేస్తున్నారన్నారు. ఇది సంస్థకు మేలు చేయకపోగా, నష్టం చేస్తుందని మల్లురవి అన్నారు.

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

సీతాదేవికి శుభ శకునాలు చెప్పాలనుకున్న హనుమ



– వనం జ్వాలానరసింహారావు,
హైదరాబాద్

మాటల్లో చెప్పలేనంతగా బాధపడ్తూ, సంతోషమనేది లేక, శోకపూరిత మనసుతో, పరమవ్రతం విడువని, సీతాదేవికి ధనవంతుడిని చేరే సేవకుల్లాగా శుభశకునాలు కనపడసాగాయి. (ఈ శుభశకునాలు, సాక్షాత్తు లక్ష్మీదేవైన సీతాదేవిని ఆశ్రయించి, ఆమెకు వుపకరించినందువల్లే శుభశకునాలని పేరుతెచ్చుకున్నాయట). శోభాయమానమై, వంకరవెంట్రుకలతో ఆవరించబడి, తెల్లగా, విశాలంగా, నల్లని గుడ్లతో, ఎర్రటి అంచుకాంతితో వున్న సీతాదేవి ఎడమకన్ను చేప తాకిన పద్మంలాగా అదిరింది. మృాఎదువైన, మనోహరమైన, బలసిన, గుండ్రని చందన, అగరు పూతకు అర్హమైన, లోకాధినాథుడగు శ్రీరామచంద్రమూర్తిని చేపట్టిన, ఆమె ఎడమచేయి అంతకంటే కూడా ఎక్కువగా అదిరింది. (స్త్రీలకు ఎడమకన్ను, భుజం, తొడ అదిరితే శుభం. వురుషులకు కుడివైవున అదిరితే శుభం కలుగుతుందని ఇంతకు ముందే చెప్పుకున్నాం).

ఏనుగుతొండంతో సమానంగా, అందంగా, బలిసున్న ఆమె తొడలు జోడించి నడిస్తే, నడుమనున్న ఎడం కనిపించిందట. అందులోనూ ఎడమతొడ, రామచంద్రమూర్తిని ఎప్పుడు చూస్తానా అనుకుంటున్న సీతకు నేను చూపిస్తానన్నట్లుగా అదిరింది. (సీత ఎడమకన్ను, ఎడమచేయి, ఎడమతొడ అదిరిందంటే సరిపోతుందికదా! ఈ వర్ణన ఎందుకని పాఠకులనుకోవచ్చు. ఇది వ్యర్థమైన వర్ణనకాదు. లోకంలో స్త్రీలకున్న అంగవైకల్యం వారి దుఃఖ కారణమౌతుంది. అలాంటి ఏవిధమైన అంగవైకల్యం ఈమెలో రవ్వంత అయినా లేవు. మరెందుకు దుఃఖిస్తున్నదని ప్రశ్నిస్తే, అది ఆమె స్వయంగా కోరి తెచ్చుకున్నదేనన్న సమాధానం దొరుకుతుంది. కాల్తున్న ఇంట్లో చొరబడి, దాంట్లో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేసేవారిలాగా, రావణుడి చెరలో వున్నవారిని రక్షించదలచి, ఆమెకూడా ఆ చెరలో ప్రవేశించింది. కాని కర్మానుభవం కొరకు కాదు. ఈ విషయాలు తెలియ చేసేందుకే ఈ అవయవ వర్ణన చేయడం జరిగింది)

అందంగా దానిమ్మ గింజల్లా వున్న పళ్లు, చక్కటి కళ్లు, తామరాకులవంటి ముఖమున్న సీతాదేవి కట్టుకున్న పచ్చని కాంతిగల మాసిన చీరె, సన్నగా వదులైజారింది. ఈ శకునాల గురిన్చి రించి వివరంగా తెలిసిన సీతాదేవి, ఎండకెంది, నేలలో పడి వున్న విత్తనం గింజ వానపడగానే మొలకెత్తినట్లు సంతోషపడింది. దొండపండులాంటి పెదవి, తుమ్మెదల్లాంటి ముంగురులు, చక్కని కనుబొమలు, తామర రేకుల్లాంటి కళ్లు, తెల్లటి పళ్లున్న సీతాదేవి ముఖం, ఈ శుభ శకునాలను గని, రాహువు విడిచిన చంద్రుడిలాగ ప్రకాశించింది. (సాముద్రిక శాస్త్రంలో చెప్పబడిన ఉత్తమ స్త్రీ లక్షణాలన్నీ సీతాదేవిలో వున్నాయి).



ఇలాంటి శుభశకునాలు కన్న సీతాదేవి శోకం వదలి, సంతోషించి, చంద్రుడున్న రాత్రలాగా ప్రకాశించసాగింది. అంటే భర్తతో గూడిన సంతోషం కలిగింది. (చంద్రుడు రాత్రివేళే కనిపిస్తాడు కనుక రాత్రికి ప్రతి చంద్రుడు. రాత్రి చంద్రుడితో తేజరిల్లుతున్నట్లుంటుంది. అంటే, రాత్రిచంద్రులూ కలిసినట్లే, సీత కూడా త్వరలో రాముడిని కలియబోతోందని సూచన)

సీతాదేవి ఏడుస్తూ అన్న మాటలను, రాక్షసస్త్రీల బెదిరింపు మాటలను, త్రిజట చెప్పిన స్వప్న వృాఎత్తాంతాన్ని విన్న హనుమంతుడు, ఈమె దేవలోకంలోని నందనవనంలో వుండాల్సిన స్త్రీగాని, మనుష్య స్త్రీకాదని తలుస్తాడు. (హనుమంతుడు ఆచార్యుడు తాను చూస్తున్న స్త్రీ, సీతాదేవేనని శిష్యుడు నిశ్చయించుకోడానికి, స్వతంత్ర, పరోక్ష, ప్రత్యక్ష, పరస్పర సంబంధం లేని, సాక్ష్యాలు ఆధారంగా చేసుకుంటాడు. ప్రత్యక్ష సాక్ష్యం, శరీరం పైన కనిపించిన సాముద్రిక చిహ్నాలు. సాముద్రిక శాస్త్రంలో చెప్పబడిన ఉత్తమస్త్రీ, లక్షణాలన్నీ ఆమెలో వున్నాయనుకొంటాడు. ఇన్ని విధాలైన ప్రత్యక్ష, పరోక్ష నిదర్శనాల వల్ల, ఈమే సీతనీ, రామచంద్రమూర్తి సందేశం వినే అర్హత ఈమెకే వుందనీ, హనుమంతుడు తీర్మానించుకుంటాడు. అదేవిధంగా ఆచార్యుడు కూడా, తన శిష్యుడిగా స్వీకరించదలచిన వాడిని, ప్రత్యక్ష, పరోక్ష నిదర్శనాల ద్వారా, భగవత్తత్వ రహస్యం ఉపదేశించడానికి అర్హుడా, కాడా?అని పరీక్షించాలని దీనర్థం).

ఇలా అనేక కోణాల్లోంచి చూసి, అనేకవిధాల ఆలోచించి, వానరలోకమంతా ఏ స్త్రీకొరకై వెతుకుతున్నదో, ఆమెను నేనిక్కడ చూసాననుకుంటాడు హనుమంతుడు. వేగులవాడిలాగా, ఉపాయంతో, చేయతలపెట్టిన కార్యాన్ని చేయడమే కాకుండా, శత్రువుల బలాబలాలు తెలుసుకునే సమర్థతున్న తాను లంకంతా తిరిగి, రాక్షసుల బలాల తారతమ్య విశేషాలు, రావణుడి బలం, లంకానగర లక్షణం కూడా తెలుసుకున్నాననుకుంటాడు. ఇంతవరకు సుగ్రీవుడు అప్పగించిన పని సాధించిన హనుమంతుడు, ఇక శ్రీరాముడు చెప్పిన కార్యసాధన గురించి ఇలా ఆలోచించసాగాడు. (సీతాన్వేషణ బహిరంగంగా చేయకుండా దొంగలాగా వెతకడం పౌరష విరుద్ధమని కొందరు వాదిస్తారు. ఇతరులు మనపట్ల ఎలా ప్రవర్తిస్తారో, వారి విషయంలో అలానే ప్రవర్తిస్తే ధర్మహాని లేదని భీష్మవాక్యం తెలువుతుంది. మాయలమారిని మాయచేతనే ఎదుర్కోవాలి. చోరునివలె వంచనతో సీతను ఎత్తుకునిపోయిన రావణుడి విషయంలో వంచన చేయడం ధర్మ విరుద్ధం కాదు.)

రావణుడిని గురించి తెలుసుకోవాల్సిన విషయాలన్నీ తెలుసుకున్నాను. పతిని చూసే ఆసక్తిగల రామచంద్రమూర్తి దేవిని కల్సి, ఆమెకు భర్త యోగక్షేమాలు తెలిపి, ధైర్యం చెప్పడమే మేలైన పని. అట్లా చేయకుండా వెనుతిరిగిపోతే, ఆమె దుఃఖాన్ని పోగొట్టుకోక, ఇంకా అందులోనే మునిగితేలుతుంటుంది. ఈమె ఎన్నో సుఖాలను అనుభవించాల్సిందేకాని, ఇలా వుండాల్సిందికాదు. ఈమెకు ధైర్యం చెప్పి, ఈమె దుఃఖాన్ని నివారించడం నా ప్రథమ కర్తవ్యం. ఈమెను వూరడించకపోతే అనర్థం కూడా జరుగుతుంది. కీర్తికి అర్హురాలైన ఈమె, తన్ను తాను రక్షించుకోలేక మరణిస్తుంది. మహాబలశాలి రామచంద్రమూర్తి సీతను ఎప్పుడు చూస్తానా అని ఆసక్తితో వున్నాడక్కడ వనంలో. ఆయన మాటలు ఈమెకు చెప్పి, ఓదార్చి, ఈమెచెప్పే మాటలు ఆయనకూ చెప్పి ఆయన్ను కూడా ఓదార్చాలి. ఇదే సరైన మార్గం. అనుకుంటాడు హనుమంతుడు.

జ్ఞాపకాల ఉప్పెన



చేతుల్లోకి తీసుకుని
నిన్ను ఆడిస్తుంటే
అమ్మ ఒడిలోని లాలన
నాకు గుర్తుకొస్తున్నట్టుంది
ఇప్పటికీ చిన్నతనంలో
మనసు దొర్లుతున్నట్టుంది
దొంగపనులు చేసి నే దాక్కున్నప్పుడు
నేనెక్కడున్నదీ తెలిసి వెతికిన అమ్మే
ఇప్పుడు దాగుడుమూతలు
ఆడుతున్నట్టుంది
అనునిత్యం నా నవ్వుకి
ఫిదా అయిన అమ్మ
ఇప్పుడు నా నవ్వుచూడు
అన్నట్టునా ముందు
నవ్వుల మొలకై మొలిచినట్టుంది
రెండుచేతులతో పరికిణి పైకెత్తి
గళ్ళు గళ్ళున పరిగెడుతుంటే
సిరుల గజ్జెలతల్లి
నా జీవితంలో చిందులేస్తున్నట్టుంది
జ్ఞాపిక అని పేరు పెట్టినందుకు
వేల జ్ఞాపకాల ఉప్పెనై జీవితాన్ని
సుతారంగా
చుట్టుముడుతున్నట్టుంది
బుడి బుడి నడకలతో
నాట్యం చేస్తుంటే
జారవిడుచుకున్న కలేదో
మళ్ళీ కంటికి
లీలగా దొరుకుతున్నట్టుంది
అకస్మాత్తుగా అదృశ్యమైన
చెల్లిజ్ఞాపకమై
అచ్చు గుద్దినట్టు ఊడిపడుతూ
అదనంగా నాకోసం
అమ్మతనాన్నీ
మోసుకొచ్చినట్టుంది
ఫ్యాన్సీ డ్రస్ షో లో నువ్వు
ఘడియకో వేషం మారుస్తుంటే
నాకు తెలియని బాల్యం
మళ్ళీ నాకు దగ్గరౌతున్నట్టుంది
అంతంటు ఇంతంటూ
నువ్వు ముంతమామిడి పండౌతుంటే
ఇప్పుడిప్పుడే నా బతుకెందుకో
పూతకొస్తున్నట్టుంది.

బంగార్రాజు కంఠ,
8500350464.


జాగృతం



నీకంటూ ప్రత్యేకంగా
ఓ రోజు సాధించి
ఓర్పుకు,మంచితనానిక
మహి 'లా' మారావు
ఓ మహిళా నీశ్రమ లేనిదెక్కడ
ఈ మహికే నీవు మణిపూసవు
అహర్నిశలు శ్రమించే
శ్రామికను జేసి
ఆడించిరి నిన్నబలగమార్చి
ఋజువు జేస్తివది
తప్పుని సబలగ మారి
అందివచ్చిన
అవకాశాన్నందివుచ్చుకొని
ఆడించినట్లాడి
అణిగిమణిగుండి
వెట్టిచాకిరి జేసే దినమెల్లిపాయే
అంగట్లో బొమ్మవా!నీవేమి?
ముమ్మాటిక్కాదు
ఆధిపత్యాన్నంతమొందించె
అగ్నిజ్వాలవుగా .
నీవే కర్తవు,కర్మవు,క్రియవు
నీకసాధ్యమైనదేది అవనిలో లేదు
నీ ఉనికి లేనిదే
ముందుకు సాగదు జగతి
ఇకజాగెందుకు దూకేయ్యిందుకు
నీకెదురేముంది
నీకంటూ వచ్చే మంచిరోజీదినం
అందివుచ్చుకో
నిప్పుఖనికవై నింగిని తాకా
ఓ మాతృమూర్తీ ఆపకింక నీపరుగు
అలసత్వమూనితే
అణచివేతురు నిన్ను
అబలవు కాదునీవిక అతిబలవు
అవకాశమిస్తే సమస్త విశ్వాన్ని
ఆడించగలవు పూలబంతిగా మార్చి
జాగుచేయకింక
తరుణమాసన్నమయ్యె
జగతి 'జాగృతం' కాదు
నీఉనికిలేనిదే
జగతికే వెలుగిచ్చె వెలుగురేఖవు
నీవు
నీవడుగడని నింగి,నేలే లేదు
సర్వవ్యాప్తము నీవే సకలార్థ
సిద్ధిప్రదాయిని

హన్మంతు(సుమాల)
9989934521

బలి శిశువులు..



అదొక నీచమైన దుష్టాచారం
దారుణమారణ మహాపచారం
మూఢనమ్మకాల మౌఢ్యం
తరతరాల జాడ్యం..
మూఢుల మూఢనమ్మకాలకు
అజ్ఞానుల అంధవిశ్వాసాలకు
దొంగ బాబాల దురాగతాలకు
బలిపీఠమెక్కుతున్న అమాయక పసి
బాలలు..
క్షుద్ర దేవతలకు పూజల పేరిట
ఆత్మలకు శాంతి, ఆరోగ్యాల పేరిట
మనుషుల ప్రాణాల్ని బలిఇవ్వడం
మహా కిరాతకం, పాశవికం..
దేవుళ్ళకు, దెయ్యాలకు బలులిస్తే
నరుల్ని నైవేద్యంగా సమర్పిస్తే
అంధవిశ్వాసాల్ని ఆలింగనం
చేసుకుంటే
అసాధ్యమైన పనులెన్నడైన
సాధ్యమౌనా..?
కుటుంబ బంధాలు ఒకవైపు
విచ్ఛిన్నమౌతుండగా
మూఢనమ్మకాలు
మనిషి మెదడులో తిష్టవేసి
అమానుష స్థితిలోకి నెట్టేస్తే
శాస్త్రీయావగాహన, ఆలోచన
మానవజీవితంలో భాగం
కానంతవరకు
సమాజాన్ని ఇలాంటి
అంధవిశ్వాసాలు,
మూఢనమ్మకాలే శాసిస్తుంటాయి..

సర్ఫరాజ్ అన్వర్..
9440981198

ఒక సిరియా కొన్ని దుఃఖ ప్రవాహాలు

రేపటి తరం

ఎర్రని అలలు అలలుగా రాలిపోతోంది .
కొన్ని దుఃఖపు కెరటాల మధ్య
సూర్యులు అస్తమిస్తున్నారు .
ఆక్రమిత ప్రాంతవాదులు
స్థానిక రోధనవుతుంటే
రాజ్య పాలకులు యుద్ధ మేఘాలవుతుంటే
జీవితం ముక్కలవుతోంది .
దేశమేదయినా గాయం బాధ అదే
సమయమంతా చీకట్లను
చీల్చడం లో మునిగిపోతోంది .
తగలబడుతున్న సిరియా సాక్షి గా
వొరిగి పోతున్న నలిగి పోతున్న
కాలం సాక్షి గా
చిన్నారుల్ని అడిగిచూడు
తెగని సమస్యలు
చావుని ఎత్తుకునే తలవులు
నెత్తురోడుతున్న
ఒక సిరియా కొన్ని దుఃఖాలు
అణువణువునా తల్లడిల్లుతున్నాయి .

– గవిడి శ్రీనివాస్
9966550601



ఆక్రందన

బలవిజృంభణ క్రతువులో
మిన్నంటే సమిధల రోధన విని
కార్చేది కన్నీటి చుక్క కాదు
చాకచక్యపు రాజకీయ లౌక్యం!
ఆర్తిగ చాచిన చేతుల్ని
తప్పుకుపోయే మానవత్వం
ఎందుకూ కొరగాని మానుషత్వం!
మారుమూల గడ్డమీద
మారుమ్రోగుతున్న జీవుల పొలికేకలు
ప్రపంచ హృదయాన్ని
కదిలించలేని బధిర శంఖాలు!
బలహీనత ఏడ్చే గొంతుది కాదు
చిల్లులు పడుతున్నా మనకెందుకని
చల్లగా జారుకునే చెవులది!

– దేగల అనితాసూరి, 9247500819.

అమ్మా ఆకలి



అమ్మా ఆకలి అని ఏడుస్తుంటే
పాలుగారుతున్న పసిమోముపై
ఎక్కుపెట్టిన తుపాకి ఎవ్వడిదో
ఏమో పాలకునిదో
తిరుగుబాటుదారుడిదో
బిక్కుబిక్కుమంటూ ఏడుపుఆపినా
ఆగని అంతర్యుద్ధం
అర్థంకాని సామ్రాజ్యవాద
ఎజెండా ఎరుగని ఏళ్ళుగా
ప్రజ్వరిల్లుతున్న స్వతంత్ర కాంక్ష
నెరవేరక ముఠా ల లొల్లిలో
పరాయోడి పరకాయ ప్రవేశంతో
ఆయుధాలమోతలో
మర్మమెరుగక
నిరంతర సంఘర్షణలో
తలా ఓ చేయి
తలా పిడికెడు పాపం
సిరియా అతలాకుతలంలో
ఎక్కుపెట్టిన ట్రిగ్గర్ నొక్కేస్తూ
గొంతులను కోసేస్తూ
సాగుతున్న నరమేధంలో
పసికూనల బలి
యుద్ధోన్మాదుల కేళి రాజ్యం లో
మరోరాజ్యం స్వరాజ్యమేమో
గానీ శ్మశానాల దిబ్బల్లో
చిక్కుముడుల్లో సిరియా
పద్మవ్యూహంలో ప్రజ బందీ
రాబందుల్లా
పొడుచుకుతింటున్నా
పొద్దుకై వత్తులేసుకుని
నిరీక్షిస్తున్న పౌరసమాజం

– గిరిప్రసాద్ చెలమల్లు
9493388201

ప్రళయగీతిక

ఒక్కసారి...ఒక్కసారి
ఓ సిరియా...ఒకే ఒక్కసారి
ఉవ్వెత్తున...పెనుత్రాచువై
బుసలు కొట్టి ఉన్మాదాన్ని
రేగనీకు...సాగనీకు
కదంతొక్కి...మట్టుపెట్టి
పీకకోసి...పాడెకట్టి
ప్రభంజనుడివై
అగ్రరాజ్య నగ్నదేహాన్నిపాతిపెట్టు

తూలిపోకు...కాలిపోకు
జారిపోకు...ఆరిపోకు
ఒక్కసారి ...ఒక్కసారే
ఓ సిరియా ... నా సిరియా
ముంగిట్లో నిలిచిన అధినేత నెత్తి నరికి
నెత్తుటి దేహాన్ని పొలిమేరకున్న
గరుడస్తంభానికి వేలాడతీ...

నాగరికతను పరిచయం చేసిన
నీకా ఈ దుస్థితి...
శాంతి సందేశం వినిపించిన
నీకా ఈ దుర్గతి...
లే..లేలే ఓ సిరియా

నా సిరియా ...నా సిరివెన్నెల సిరియా

లేత రక్తవు మాంసవు ముద్దలను
సమిధలుగా చేసి
మత రాజ్యాన్నిప్రతిష్ఠించాలనుకుంటున్నా
ఆ నీచవు ఉగ్రవాద కీచక మూకపై
రగిలి.. రెగలి.. పగిలి.. పొగిలి...
కర్షక వీరుల ... కార్మిక శూరుల
కర్మజలంలో ముంచెత్తి
ప్రాణాలను నరకాగ్నిలో కలిపేయి

రసాయన వర్షాలు
రక్తపుటేరులై పారిస్తుంటే
బుల్లెట్లు బంధాలను చీల్చేస్తుంటే
ఇంకా ఎందుకీ ఉపేక్ష?
లే..లేలే ఓ సిరియా ...నా సిరియా
జరగాల్సిందంతా జరిగింది
ఇంకేముందని జరగడానికి

ఒక్కసారి ఒక్కసారే...ఓ సిరియా...నా
సిరియా
కడువు పేగులు చేతపట్టి
గడప గడప అర్థించకు
ఆ పేగులే యమపాశాలై
రాజరిక మెడలను
అహంకార రాజ్యాలను
ఉన్మాద మత పిశాచాలను
ఉరికొయ్యకెక్కించి
పసికూనల దేహాల పాదాల
అంచున పడివేయి...
ఒక్కసారి ఒక్కసారే...ఓ సిరియా...నా
సిరియా
లే.. లేలే.. ఓ సిరియా ...నా సిరియా...
నీ అడుగుల ఫీంకారాలతో
నీ చూపుల ప్రళయాగ్నితో
శతకోటి కరములలో
లక్షల ఖడ్గాలు చేతబూని

శత్రురక్తంతో సిరియా కాళిక దేవికి
నైవేద్యం సమర్పించు...

నీ కోసం ఏ దేశం నోరు మెదపదు
ఐక్యరాజ్యసమితి మూగపోయింది
శత్రుదేశాలు..మిత్రు దేశాలు
మనకెందుకులే అనుకున్నాయి
ఏదైతేనేమి..ఎవరు వచ్చినా..రాకపోయినా
విశ్వమంతా గొంతుతో...
కవి కన్నెర చేసి నీతోడై ఉంటాడు...
విరిగిన నీ కీళ్ళల్లో సూర్యకిరణాలు పోస్తాడు
కరిగిన నీ కండలకు అగ్గి రవ్వలను వూస్తాడు
లే..లేలే ఓ సిరియా..నా సిరియా
నిన్ను నీవు నిర్మించుకో
తూటాలకు ఎదురొడ్డు
విజయమా ?వీరమరణమా !
నీ మరణంతోనైన
సమస్త సమాజం కుళ్ళిపోవాలి...
ఒక్కసారి...ఒక్కసారి..లే సిరియా..లేలే
నా సిరియా..నా సిరివెన్నెల సిరియా...

– అఖిలాశ,బెంగుళూరు
072595 11956

మాయదారి ప్రపంచమా!

మాయదారి ప్రపంచమా..!
చితిమంటలపై చలి కాచుకుంటూ
రక్తపాతంలో
సిరియన్ల తగలబడుతుంటే
ఏమి తెలియని ఊసరవెల్లిలా
మాయదారి ప్రపంచం
గాఢ నిద్రలోకి జారకుంది
ప్రపంచమా కాస్తలో
కాస్తంతైనా సిగ్గుపడు

ప్రపంచ చరిత్రకే
నాగరికతను నేర్పిన సిరియా
ఒకనాడు ప్రశాంతతకే
ప్రతీకైన సిరియా
నేడు సామ్రాజ్యవాదం సిరియా
ప్రశాంతతను కబళించి
మిన్నువిరిగి మీద పడినట్లు
పిడుగులా చొచ్చుకొచ్చే బాంబులు
ఎవరిపై ఎక్కడ పడుతాయనే
భయాందోళనలో
బిక్కుబిక్కుమంటూ
సిరియన్ల భవిష్యత్తును
తుంగలో తొక్కింది
ప్రపంచమా కాస్తలో
కాస్తంతైనా సిగ్గుపడు

అమ్మ ఒడిలో హాయిగా
సేదతీరాల్సిన పసిగుండెలు
రక్తపు మడుగులో
రక్తమోడుతూ విలవిలలాడుతూ
వేలాది ప్రాణాలు గాలిలో
ఆవిరైపోవడమే గాక
మన చుట్టూరా మనతో
గడిపినవాళ్లు
మనకు తెలియకుండానే
మాయమవుతారు
ఎందరో అభాగ్యులు
ఎందరో అమాయకులు
బతకడమే భారమైన చోట
మానవత్వం మచ్చుకైన కానరాని చోట
బతకడమంటే చావడంతో సమానమే
ప్రపంచమా కాస్తలో
కాస్తంతైనా సిగ్గుపడు

లక్షలాది సిరియన్లు
ఒంట్లో రవ్వంత ఓపిక లేకపోయినా
కష్టమైన కట్టుబట్టలతో
అడుగులో అడుగేసుకుంటూ
గుండెల్ని చీల్చే బాధల్ని కుడా
ఎంటి బిగువునా బిగయగట్టి
చావు బతుకుల్లో
కొట్టుమిట్టాడుతున్న జీవితాల్ని
యావత్ ప్రపంచం
చూసి చూడనట్లు నటించడమంటే
మానవత్వం బ్రతికుందనా చచ్చిందనా..?

డా. షేక్ ఇబ్రహీం, 9533336227

నిశీధి జాలం

నింగి నేల విశ్వాన
అందరాని పండేలేదు ,
ఆనంద స్మరామి అంతర్జాలిక నోము

గేటెడ్ వే కమ్యూనికేషన్
విజ్ఞానవు అవలి పదును
కొకైన్ సూదుల కారు తిరుగు నిశీధి జాలం

అమెరికోడు అల్ ఖైదులకు
తుపాకులిచ్చె త్రోవ
నల్లధనము నడిచే సురక్ష మార్గం
సిరియా రావణకాష్టం
రాజేసేకుతంత్ర దొడ్డి

నీలి షోకులు రహస్య మంతనాలు
మిస్సైల్స్
దాని రాదారంబడి
సంచారము నిత్యఅగంతకం

కనిపించే వినిపించే మానిటర్ పై
కట్టుబాట్లును విధించు జనచైతన్యం
అగోచరంగా సాగుతున్న
ఉడ్తా హైదరాబాదీ
బాల్యానికి భావి భారతానికి విఘాతం
కుటుంబ విలువుల ప్రేమ
దోసిళ్ళే రక్షణ కవచం

–తామరపల్లి రామకృష్ణ, 9908675498

స్వప్న మాలిక



తొలి జాముకు మునువు స్వప్న జగత్తులోన
మెల్లగా మెలకువ రాగానే
వీనుల విందైన అమృతవర్షిణి
హాయిగా ఊపందుకుంటుంది
గుండె లయ మాత్రం చారుకేశిని తలపిస్తుంది
నాటరాగవు నిట్టూర్పులతోపక్కకి ఒత్తిగిల్లుతానా
వెచ్చని నీ దేహం శుభపంతువరాళిలా
హాయిగొలువుతుంది
నీ నులివెచ్చని శ్వాస హిందోళంలా
ఉద్రేక పరుస్తుంది
గదిలోని మౌనం మత్తుగా
కళ్యాణిని వినిపిస్తుంది

–గంజాం భ్రమరాంబ, 9949932918



స్పీడుగా పని చేయడం లేదని రోబో జాబ్ తీసేశారు

కాలిఫోర్నియా : అమెరికా కాలిఫోర్నియా నగరంలోని ఒక ప్రముఖ రెస్టారెంట్‌లో పనికి చేరిన రోబో ఒక్క రోజులోనే ఉద్యోగం నుంచి ఉద్వాసనకు గురైంది. కారణం అక్కడి డిమాండ్‌కు అనుగుణంగా అది పని చేయకపోవడమే. రెస్టారెంట్‌లో ఉన్న ఆర్డర్లకు తగిన విధంగా ఆ రోబో పని చేయలేదని, అందుకే దానిని ఉద్యోగం నుంచి తొలగించామని రెస్టారెంట్ యాజమాన్యం వెల్లడించింది. పసడేనా ప్రాంతంలోని కాలిబర్గర్ రెస్టారెంట్ ఫ్లిప్పీ అనే రోబోను నియమించుకుంది. దీని పని ఏమిటంటే బర్గర్లను తిప్పి పెనంపై వేయడమే. అయితే, రెస్టారెంట్‌లో రద్దీ సమయంలో భారీ సంఖ్యలో వస్తున్న ఆర్డర్లకు తగినట్లుగా అది పని చేయలేకపోతున్నదట. దీనితో దానిని రూపొందించిన నిర్వాహకులకే తిరిగి అప్పగించింది రెస్టారెంట్ యాజమాన్యం. మరొక వైపు అది ఎలా పని చేస్తుందో చూడడానికి వచ్చిన కస్టమర్లు మాత్రం నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇది ఇలా ఉండగా, త్వరలోనే ఫ్లిప్పీ బర్గర్లను తయారుచేస్తుంది అనే బోర్డు ఆ రెస్టారెంట్‌లో దర్శనమిస్తోంది. అయితే, ఆ రోబో పని తీరును మరింత మెరుగుపరిచే పనిలో ఉన్నట్లు రూపకర్త తెలియజేశారు. దీని రూపకర్తలైన మిసో రోబోటిక్స్ సంస్థ ఈ విషయంపై స్పందించింది. రెస్టారెంట్లో రద్దీ సమయంలో ఆర్డర్లకు తగినట్లుగా వేగంగా పని చేసేందుకు ఆ రోబో కోడింగ్‌లో మార్పులు చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అమెరికాలోని మరి 50 కాలిబర్గర్ రెస్టారెంట్ల నుంచి ఫ్లిప్పీ కోసం ఆర్డర్లు వస్తాయని భావించిన మిసో రోబోటిక్స్ సంస్థ ఆ రోబోను మెరుగుపరిచే పనిలో పడింది.

మరొక వైపు రోబోతో కలసి వేగంగా పని చేయడం ఎలా అనే విషయమై ఆ రెస్టారెంట్‌లోని సిబ్బందికి శిక్షణ కూడా ఇప్పిస్తు న్నారు. ఆ రోబో రోజుకు రెండు వేల బర్గర్లను తయారుచేయగలదని గతంలో ఆ కంపెనీ ప్రకటించింది. మరొక వైపు రోబోల వల్ల ఉద్యోగాలు కోల్పోతున్నామని బాధపడుతున్న వారికి ఈ ఘటన ఊరట కలిగిస్తోందని పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



మోటొరోలా నుంచి విఆర్ మోడ్?



ముంబయి : కెమెరా, బ్యాటరీ, ప్రొజెక్టర్, పవర్ బ్యాంక్ మోడ్స్‌తో వినియోగదారులను ఆకట్టుకున్న మోటొరోలా త్వరలో విఆర్ మోడ్‌ను విడుదల చేయబోతున్నదని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో బయటికి వచ్చాయి. అయితే, ఈ మోడ్‌ను ఎప్పుడు విడుదల చేసేదీ స్పష్టంగా తెలియడం లేదు. మోటో జడ్ సీరీస్ మొబైల్స్‌కు ఈ గాడ్జెట్ సపోర్ట్ చేస్తుందని తెలుస్తోంది. వాస్తవానికి మోటొరోలా విఆర్ మోడ్‌ను విడుదల చేస్తుందా? లేదా అనే అంశంపై ఎటువంటి ప్రకటనా వెలువరించలేదు. కాని, మోటారోలా ఒకవేళ విడుదల చేసినట్లయితే శాంసంగ్, గూగుల్‌కు గట్టి పోటీ ఇస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇటీవల జరిగిన సిఇఎస్‌లో మోటోరోలా రెండు కొత్త మోడ్స్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఒకటి క్వర్టీ కీబోర్డ్ కాగా, మరొకటి హృదయ స్పందన, రక్తపోటు తెలుసుకునేందుకు ఉపయోగపడే మానిటర్.

మెయ్‌జు నుంచి ఇ3 స్మార్ట్ ఫోన్



న్యూఢిల్లీ : మెయ్‌జు తన కొత్త స్మార్ట్ ఫోన్ 'ఇ3'ని త్వరలో విడుదల చేయనున నది. దీని ధర వివరాలను ఆ సంస్థ ఇంకా వెల్లడించలేదు. ఇందులో 5.99 అంగుళాల భారీ డిస్‌ప్లేను ఏర్పాటు చేశా రు. ఇది ఫుల్ వ్యూ అనుభూతిని ఇస్తుం ది. ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ఇందులో పక్క భాగంలో ఏర్పాటు చేశారు. వెనుక భాగంలో 12, 2 మెగాపిక్సల్ కెపాసిటీ ఉన్న రెండు పవర్‌ఫుల్ కెమెరాలను అమర్చారు. వీటితో తీసుకునే సెల్ఫీలు నాణ్యంగా వస్తాయి. మెయ్‌జు ఇ3 విశిష్టతలు : 5.99 అంగుళాల పూర్తి హెచ్‌డి ప్లస్ 2.5డి కర్వ్‌డ్ గ్లాస్ డిస్‌ప్లే, 2160/1080 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 1.8 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ ప్రాసెసర్, 4/6 జిబి ర్యామ్, 32/64/128 జిబి స్టోరేజ్, 128 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 7.1 నూగట్, డ్యుయల్ సిమ్, 12, 2 మెగాపిక్సల్ డ్యుయల్ బ్యాక్ కెమెరాలు, 8 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 4జి వీవోఎల్‌టిఇ, బ్లూటూత్ 4.2, 3300 ఎంఎహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ చార్జింగ్.

నేడు విడుదల కానున్న హువావే హానర్ 7సి స్మార్ట్ ఫోన్



న్యూఢిల్లీ : హువావే తన కొత్త స్మార్ట్ ఫోన్ 'హానర్ 7సి'ని సోమవారం విడుదల చేయనున్నది.

బ్లాక్, గోల్డ్, బ్లూ రంగుల్లో విడుదల కానున్న ఈ ఫోన్ ధర వివరాలను హువావే ఇంకా వెల్లడిం చలేదు. హానర్ 7సి విశిష్టతలు : 5.99 అంగుళాల హెచ్‌డి ప్లస్ 2.5డి కర్వ్‌డ్ గ్లాస్ ఫుల్ వ్యూ డిస్‌ప్లే, 1440/ 720 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 1.8 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ ప్రాసెసర్, 3/4 జిబి ర్యామ్, 32 జిబి స్టోరేజ్, 256 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 8.0 ఓరియో, డ్యుయల్ సిమ్, 13, 2 మెగాపిక్సల్ డ్యుయల్ బ్యాక్ కెమెరాలు, 8 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 4జి వీవోఎల్‌టిఇ, బ్లూటూత్ 4.2, 2900 ఎంఎహెచ్ బ్యాటరీ.


రూ.6,500 కోట్లు వసూలు చేసిన 'బ్లాక్ పాంథర్'



లాస్ ఏంజెల్స్ : హాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మార్వెల్ స్టూడియోస్ రూపొం దించిన చిత్రం 'బ్లాక్ పాంథర్'. షాడ్విక్ బోస్‌మ్యాన్, మైకేల్ బి జోర్డాన్ ప్రధాన పాత్రలు పోషించారు. రాన్ కూగ్లర్ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. సినిమా విడుదలైన 26 రోజుల్లో మొత్తం రూ. 6,500 కోట్లు (1 బిలియన్ డాలర్లు) వసూలు చేసినట్లు సినీ విశ్లేషకులు అంచనా వేశారు. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన చిత్రాల్లో ఈ మైలురాయిని దాటిన ఐదవ చిత్రమిది. గతంలో 'ది అవెంజర్స్', 'అవెంజర్స్: ఏజ్ ఆఫ్ అల్ట్రాన్', 'ఐరన్ మ్యాన్-3', 'కెప్టెన్ అమెరికా: సివిల్ వార్' చిత్రాలు 1 బిలియన్ డాలర్ల స్థాయిని దాటాయి. రూ. 1,300 కోట్ల బడ్జెట్‌తో 'బ్లాక్ పాంథర్'ను తెరకెక్కించారు.

అమెరికన్ సూపర్ హీరోస్ సినిమాలోని మార్వెల్ కామిక్స్ పాత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రపంచవ్యాపంగా వాల్ట్ డిస్నీ స్టూడియోస్ మోషన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేసింది.

వ్యాపార సంస్థలకు రుణ సౌకర్యాలపై ప్రత్యేక ఆడిట్ : రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం



న్యూఢిల్లీ : వ్యాపార సంస్థలతో లావాదేవీలు నడిపే ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రత్యేక ఆడిట్‌ను నిర్వహించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిర్ణయించింది. ముఖ్యంగా ట్రేడ్ ఫైనాన్సింగ్ కార్యకలాపాలను నిర్వహించే బ్యాంకులపై, లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌ఒయు)లపై దృష్టి సారించనున్నది. ఇప్పటికే ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన ఎల్‌ఒయుల జాబితాను, ముందస్తుగా రుణ అంగీకార పరిమితులను, మార్జిన్ కోసం ఉంచిన నగదు నిల్వలను, గ్యారెంటీల వివరాలను పంపవలసిందిగా ఆర్‌బిఐ సూచించింది.

ట్రేడ్ ఫైనాన్స్ మీదే దృష్టికి కారణం : ఆర్‌బిఐ ట్రేడ్ ఫైనాన్స్‌పైనే దృష్టి పెట్టడానికి కారణం ఉంది. ఇటీవలి కాలంలో ఉద్దేశపూర్వక పన్ను ఎగవేతదారుల తాకిడి అత్యధికంగా ట్రేడ్ ఫైనాన్స్ విభాగానికే ఉంది. నీరవ్ మోడీ కూడా ట్రేడ్ ఫైనాన్స్ కిందే ఎల్‌ఒయులను పొందాడు. అందుకు భవిష్యత్తులో మరిన్ని మోసాలు జరగకుండా దీనిపై ఆర్‌బిఐ దృష్టి నిలిపింది. ఇప్పటికే రూ. 50 కోట్లకు పైబడిన అన్ని మొండి బకాయిలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.


★ నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ బ్యాంకుల నుంచి ఎల్‌ఒయులు పొంది రూ. 12,700 కోట్ల మొత్తాన్ని ఎగవేశారు.

★ నీరవ్ వ్యవహారం తరువాత ఢిల్లీకి చెందిన వజ్రాల వ్యాపారి ద్వారకా దాస్ సేఠ్ కూడా ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 389.85 కోట్ల రుణం పొంది ఎగవేశాడు.

★ ట్రేడ్ ఫైనాన్స్ వ్యవస్థను వాడుకొని బ్యాంక్ ఆఫ్ బరోడాను ఢిల్లీకి చెందిన కొందరు వ్యాపారులు రూ. 6,000 కోట్లకు మోసం చేశారు.

అమరావతి విల్డర్‌నెస్ పార్క్ డిజైన్ ఖరారు

- ఏడీసీ ఆధ్వర్యంలో రూపొందిన ఆకృతికి సీఎం ఆమోదం
- అమరావతి సెంట్రల్ పార్క్‌లో 20 ఎకరాల్లో ఏర్పాటు




వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజధానిలో కొలువుదీరనున్న పర్యాటక ఆకర్షణల్లో ప్రధానమైనదిగా రూపుదిద్దుకుంటున్న అమరావతి సెంట్రల్ పార్క్ (శాఖమూరు పార్క్)లోని విల్డర్‌నెస్ పార్క్ డిజైన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమోదముద్ర వేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) నేతృత్వంలో ప్రగతిగ్రీన్ మెడోస్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ సంస్థ రూపొందింపజేసిన ఈ ఆకృతిని పరిశీలించిన సీఎం దానికి ఓకే చెప్పినట్లు సమాచారం. సుమారు 300 ఎకరాల్లో అభివృద్ధి పరచనున్న అమరావతి సెంట్రల్ పార్క్ అన్ని వయస్సులు, వర్గాల వారిని ఆకర్షించే పలు ప్రత్యేకతల సమాహారంగా రూపుదిద్దుకోనున్న విషయం విదితమే. ఒకపక్క ప్రకృతితో మమేకమయ్యే అవకాశమిస్తూనే మరోవైపు సువిశాలమైన జలవనరుల్లో విహారంతో సహా సాహసక్రీడలకు ఆస్కారం కల్పించడం, ఇంకోవైపు వినోదాన్నిచ్చే సాంస్కృతిక కేంద్రాలు, థియేటర్లు ఇత్యాదివి ఇందులో నెలకొని, ఆహ్లాదాన్ని పంచనున్నాయి. అందులో భాగంగా ఈ భారీ ఉద్యానవనంలో రోజ్ గార్డెన్, విల్డర్‌నెస్ పార్క్, క్రాఫ్ట్స్ బజార్, ఎకో రిసార్ట్, అమ్యూజ్‌మెంట్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ పార్క్, చిల్డ్రన్స్ అడ్వెంచర్ పార్క్, భారీ ఎల్.ఇ.డి. వాల్‌తో కూడిన యాంఫీ థియేటర్, బోటింగ్ అండ్ వాటర్ స్పోర్ట్స్, లేజర్ షో అండ్ మ్యూజికల్ ఫౌంటెన్, రోజ్ గార్డెన్ టాయ్ ట్రైన్ వంటి ఎన్నెన్నో కొలువు దీరనున్నాయి. ఒక్కొక్కటిగా వీటి ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్న ఏడీసీ తాజాగా పార్క్ సత్వరాభివృద్ధికి కృషి చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో ఏర్పాటవనున్న ఈ ఉద్యానవనంలోకి ప్రవేశిస్తే అచ్చంగా ఏదో అటవీ ప్రాంతంలో ఉన్న అనుభూతి కలిగేలా దానిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇందుకోసం ఈ పార్క్‌లో ప్రధానంగా 8 విభాగాలను ప్రతిపాదించారు. జంగిల్-ఫారెస్ట్ థీం, బర్డ్స్ పార్క్ (రకరకాల పక్షిజాతులకు నెలవు), టెంటెడ్ క్యాంప్‌సైట్ (తాత్కాలిక గుడారాలతో కూడిన క్యాంప్), టెంటెడ్ కాటేజీలు (బస చేసేందుకు), టెంటెడ్ ఈవెంట్ ఎరీనా, టెంటెడ్ బాంక్వెట్ హాల్ (వివిధ కార్యక్రమాలు, వేడుకల నిర్వహణ నిమిత్తం), రెయిన్ ఫారెస్ట్ కేఫ్, ఫారెస్ట్ రెస్టారెంట్ వంటివి ఉండబోతున్నాయి. అంటే ఇందులో ఉండే ప్రతి ఆకర్షణ మనకు అటవీ వాతావరణాన్ని అందజేసేలా, ప్రకృతితో మమేకమైన భావన మనకు కలిగించేలా రూపుదిద్దుకోబోతున్నాయి. అదనంగా ఇందులో ధన్వంతరి విగ్రహం, అమృత కలశంనూ ఐకానిక్ రీతిలో తీర్చిదిద్దుతారు. వాటర్‌ఫ్రంట్‌ను అభివృద్ధి పరచడంతోపాటు రెండెకరాల్లో తూర్పు ప్రవేశద్వారాన్ని ఏర్పాటు చేస్తారు.

రెండేళ్లలో క్రమానుగత అభివృద్ధి : ఈ విల్డర్‌నెస్ పార్క్ అభివృద్ధికి సంబంధించి ఏడీసీ పిలిచిన టెండర్లలో దానిని దక్కించుకున్న ప్రగతి గ్రీన్ మెడోస్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ సంస్థ ఈ పనుల కోసం ప్రగతి వెల్‌నెస్ రిట్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రత్యేక సంస్థ ఆధ్వర్యంలో ఈ ఉద్యానవనం పనులను చేపట్టి, ఒక్కొక్కటిగా పూర్తి చేయనున్నారు. ఈ పనుల్లో ప్రతిదానికీ నిర్దిష్ట గడువును ఏడీసీ నిర్దేశించింది.

ఆదాయ పంపిణీ వివరాలు : పీపీపీ విధానంలో ఈ పార్క్‌ను అభివృద్ధి పరచనున్న ప్రగతి గ్రీన్ మిడోస్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ ఏటా రూ.9.68 లక్షలను ప్రీమియంగా చెల్లిస్తుంది. ఇది ఏటా 5 శాతం చొప్పున పెరుగుతుంది. ఇది కాకుండా వార్షిక రెవెన్యూ షేర్ కింద రూ.34.50 లక్షలను (3వ సంవత్సరం నుంచి ప్రారంభించి) ఇస్తుంది. ఈ మొత్తాలను సదరు సంస్థ ఎవరికి చెల్లించాలన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. అవెన్యూ ప్లాంటేషన్ వర్షాలు ప్రారంభమయ్యేలోపు, పొదలు, లతలు, ఇతర చిన్నతరహా మొక్కలను నాటేందుకు వర్షాలు కురిసిన తర్వాత 6 నెలల్లోపు, మోడల్ కాటేజీలు, ప్లాజాలను 6 నెలల్లోగా, వాటర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్, ఈస్ట్ ఎంట్రెన్స్ ప్లాజాను 6 నెలల్లోపు, ఐకానిక్ నిర్మాణాలైన (ధన్వంతరి, అమృత కలశం) అంతర్గత మార్గాలు నిర్మించిన 6 నెలల తర్వాత చేపట్టి ఏడాదిలోపు, క్లబ్ హౌసెస్ మరియు కాటేజీలను పార్కు సుందరీకరణ పూర్తయిన ఏడాది తర్వాత ప్రారంభించి రెండేళ్లలోపు సిద్ధమయ్యేలా చూస్తారు. ఫుడ్‌కోర్టులను వర్షాకాలం ముగిసిన తర్వాత దశలవారీగా ప్రారంభిస్తారు. ఇందుకోసం కాటేజ్‌లు, వర్టికల్ గార్డెనింగ్ ఇత్యాదివాటి డిజైన్లను సిద్ధం చేశారు.

గ్రీన్ హౌస్ కొటేషన్లు సేకరించారు. మొక్కలు, లాన్లకు సంబంధించిన కొటేషన్లే కాకుండా పలు జాతుల మొక్కలను సిద్ధం కూడా చేశారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం 25- 90 సంవత్సరాల వయస్సున్న వృక్షాలను ఇతర ప్రదేశాల నుంచి రప్పించి, ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసే ప్రక్రియనూ వర్షాకాలంలోగా చేపట్టేందుకు ఏర్పాట్లు జరిగాయి.

అమరావతి కాంప్లెక్స్ మాస్టర్ ప్లాన్‌లో సవరణలు



- గవర్నమెంట్ కాంప్లెక్స్ మాస్టర్‌ప్లాన్‌లో స్వల్ప మార్పులు
- ఈ కారణంతోనే భూముల అప్పగింతలో జాప్యం

వెలగపూడి, సూర్య ప్రతినిధి : అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ బృహత్ ప్రణాళికలో మార్పుచేర్పులు చోటు చేసుకోనున్నాయి. కొద్దిరోజుల క్రితం శాసనసభలో స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను బట్టి అవుననే సమాధానం వినిపిస్తోంది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థకు కేం ద్రస్థానంగానూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలు సంస్థలు, బ్యాంకుల కార్యా లయాలకు కాణాచిగానూ ఉండేలా అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌ను తీర్చి దిద్దేందుకు ఏపీసీఆర్డీయే ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిన సంగతి విదితమే. వాటికి అనుగుణంగా ఇందులో పలు ప్రభుత్వ సంస్థలకు భూకేటాయింపు జరుపుతూ ప్రభుత్వ ఉత్తర్వులు సైతం కొన్ని నెలల క్రితమే వెలువడ్డాయి. ఇలా భూములను పొందిన దిగ్గజ సంస్థలు తమకు కేటాయించిన భూ ముల్లో త్వరలోనే నిర్మాణాలను చేప ట్టేందుకుగాను కార్యాలయాల ప్లాన్లను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నాయి. అయితే ఇలాంటి వాటిల్లోని 17 ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల కు కేటాయించిన భూములను వాటికి ఇంతవరకు సీఆర్‌డిఏ స్వాధీనపరచ లేదు. గవర్నమెంట్ కాంప్లెక్స్‌కు సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌లో సవరణలు ఉండబోతున్నందున సదరు సంస్థలకు తొలుత ఇస్తామన్న భూముల విస్తీర్ణం, ప్రదేశాల్లో మార్పుచేర్పులుంటాయని, ఫలితంగా భూములను అప్పగించలేక పోతున్నామని ప్రభుత్వం శాసనసభలో పేర్కొంది. పర్యవసానంగా కొద్దినెలల్లోనే నిర్మాణ పనులు ప్రారం భించేందుకు సమాయత్తమవుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వేచి చూడక తప్ప ని పరిస్థితి నెలకొంది. గవర్నమెంట్ కాంప్లెక్స్ మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత దానిని సవరించబోతున్నట్లు స్వయానా ప్రభుత్వమే అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో అందుకు కారణాలేమిటన్న అంశం చర్చనీ యాంశమైంది. గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో ఓపెన్ స్పేసెస్ మరింత విశాలంగా (గతంలో ఉన్న 150 మీటర్ల వెడల్పు నుంచి సుమారు 300 మీటర్ల వెడల్పునకు) ఉండాలన్న సీఎం చంద్రబాబునాయుడి ఆదేశానుసారం వాటికి పక్కన వివిధ సంస్థలకు కేటాయించిన భూముల్లో మార్పులు చేయాల్సి వచ్చిందని, తదనుగుణంగా మాస్టర్‌ప్లాన్‌ను సవరించాల్సి వస్తోందని తెలుస్తోంది. ప్రస్తుతం మాస్టర్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్ సంస్థ నిపుణులు ఇదేపనిలో నిమగ్నమై ఉన్నారని, వారు సవరించిన గవర్నమెంట్ కాంప్లెక్స్ మాస్టర్‌ప్లాన్‌ను ప్రభుత్వానికి సమ ర్పించేందుకు మరికొన్ని వారాలు పట్ట వచ్చునని సమాచారం. అది సిద్ధమైన తర్వాతనే దానినిబట్టి పైన పేర్కొన్న సంస్థలకు జరిపే భూకేటాయింపులను ఖరారు చేసి, ఆ వెంటనే ఆయా భూములను వాటికి సీఆర్డీయే స్వాధీనం చేస్తుందని తెలుస్తోంది. ఆయా సంస్థలు, వాటికి ఇప్పటికే కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదించిన స్థల విస్తీర్ణపు వివరాల్లో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (28 ఎకరాలు), ఆర్.బి.ఐ. (11ఎ.), ఇండియన్ నేవీ (15 ఎ.), బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (30 సెంట్లు), తపాలా శాఖ(5.50 ఎ.), ఎఫ్.సి.ఐ.(1.10 ఎ.), ఎల్.ఐ.సి. (75 సెంట్లు), ఎస్.బి.ఐ. (3.30 ఎ.), ఆంధ్రా బ్యాంక్ (2.65 ఎ.), బ్యాంక్ ఆఫ్ ఇండియా (1.50 ఎ.), నాబార్డ్ (4.30 ఎ.), కాగ్ (17 ఎ.), న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ (1.93 ఎ.), హెచ్‌పీసీఎల్ (50 సెంట్లు), సిండికేట్ బ్యాంక్ (1.30ఎ.), ఆప్కాబ్ (4ఎ.), ఏపీఎన్‌ఆర్‌టీ సొసైటీ (5 ఎ.) ఉన్నాయి.

విమ్స్‌లో మూత్రపిండాల పరిశోధన కేంద్రం




పూనం మాలకొండయ్య

విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : విశాఖ వైద్యవిజ్ఞాన సంస్థలో (విమ్స్) మూత్రపిండ వ్యాధుల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య తెలిపారు. విశాఖ విమ్స్ ఆసుపత్రిలో 'దీర్ఘకాలిక కిడ్నీవ్యాధులు- కారణాలు' అన్న అంశంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె అధికా రులతో చర్చించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం కలెక్టర్లు కె.ధనుంజయరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌లను ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత నెలరోజులుగా నమోదైన కేసుల వివరాలు, అంది స్తున్న చికిత్సలు, రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విమ్స్ డైరక్టర్ డాక్టర్ కడలి సత్య వరప్రసాద్ మాట్లాడు తూ కొత్తగా మూత్రపిండ వ్యాధుల పరిశోధన కేంద్రం రావడం వల్ల వ్యాధి ఏ కారణాల చేత వచ్చిందో తెలుసుకుని ఆ దిశగా చికిత్స చేసే వీలుంటుందన్నారు.

గూగుల్ మ్యాప్స్‌లో దారి చూపించే సూపర్ మారియో

- నేటి నుంచి అందుబాటులోకి
- నావిగేషన్‌లో బాణం గుర్తుకు బదులుగా మారియో కార్ట్
- ఇక దారి చూసుకుంటూ వెళ్లడం మరింత ఫన్నీ
- గూగుల్ మ్యాప్స్ యాప్ అప్‌డేట్ చేసుకోవాలని సూచించిన కంపెనీ



న్యూఢిల్లీ : సూపర్ మారియో గేమ్ గుర్తు ఉందా? ఇప్పుడు స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు వచ్చిన తరువాత కొత్త కొత్త గేమ్స్ వచ్చాయి గానీ.. కొంచెం ముందు తరం వారికి మాత్రం మారియోనే సూపర్ హీరో. మారియో వీడియో గేమ్ చాలా పాపులర్. ఇప్పుడా మారియో మనకు గూగుల్ మ్యాప్స్‌లో దారి చూపించనున్నాడు. మనం ఎక్కడికైనా వెళ్లాలంటే గూగుల్ మ్యాప్స్‌లో దారి చూసుకుని వెళుతుంటాం. నావిగేషన్ ఆన్ చేసుకున్నప్పుడు మనం వెళుతున్న కొద్దీ ఓ బాణం గుర్తు కదులుతూ ఉంటుంది కదా. ఇదే ఇక ముందు మరింత ఫన్నీగా ఉండేందుకు గూగుల్ మ్యాప్స్ సరికొత్తగా మారియో కార్ట్‌ను తీసుకువచ్చింది. గూగుల్ మ్యాప్స్ నావిగేషన్‌లో బాణం గుర్తుకు బదులుగా బండిపై వెళుతున్న మారియో బొమ్మ కనిపించనున్నది. గూగుల్ మ్యాప్స్‌లో మారియోను అందించేందుకు జపాన్ వీడియో గేమ్ కంపెనీ నింటెండోతో ఒప్పందం చేసుకున్నట్లు గూగుల్ మ్యాప్స్ యూజర్ ఎక్స్‌పీరియెన్స్ ఇంజనీర్ మునీశ్ దబాస్ వెల్లడించారు. ఈ సదుపాయాన్ని పొందడానికి ముందుగా గూగుల్ మ్యాప్స్‌ను అప్‌డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు. తరువాత గూగుల్ మ్యాప్స్ యాప్ ఓపెన్ చేస్తే కింద కుడి వైపున ప్రశ్నార్థకం (?) ఐకన్ కనిపిస్తుందని, దానిపై టాప్ చేస్తే మారియో టైమ్‌ను ఎనేబుల్ చేసుకునే ఆప్షన్ ఉంటుందని ఆయన తెలియజేశారు. భారతదేశంలో సోమవారం (12) నుంచే ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని దబాస్ తెలిపారు.

ఎక్కడ దిగాలో ఈ యాప్ చెప్పేస్తుంది

బస్సులోనో, ట్రైన్‌లోనో దూర ప్రాంతా నికి వెళుతున్నారు. అనుకోకుండా కునుకు పట్టి, దిగవలసిన స్టాప్ దాటిపోతే ఎంత కష్టం! కానీ ఇప్పుడు గూగుల్ ప్రత్యేక యాప్ ఆ ఇబ్బంది లేకుండా చేస్తుంది. లోకల్‌గా కూడా ఈ యాప్ ఉపయోగపడుతుంది. సందుల్లోనో, వీధుల్లోనో తిరుగుతూ కూడా కావలసిన చిరునామాను పట్టేయవచ్చు.

ఆ యాప్ ఎప్పటికప్పుడు లైవ్ నోటిఫికేషన్స్ ఇస్తుంది. సర్వీస్‌ను ఒక్కసారి ఎనేబుల్ చేసిన తరువాత గూగుల్ మాప్స్ ఓపెన్ చేసి ఉంచవలసిన అసవరం లేదు. అన్ని నోటిఫికేషన్స్ మాదిరిగానే తెర మీదకు పొడుచుకువస్తాయి.

సిక్కింలో తొలిసారి ల్యాండైన పాసింజర్ విమానం



- నూతన శకం ఆరంభం
- తొలి విమానాన్ని నడిపి చరిత్ర సృష్టించిన స్పైస్‌జెట్
- తొలి విమానాశ్రయంలో తొలి సర్వీసు ఆ సంస్థదే
- బెంగాల్ సంస్థల దాడుల నుంచి సిక్కిం ప్రజలకు విముక్తి
- ప్రభుత్వం సహా అందరినీ పేరు పేరున కొనియాడిన ఏకైక ఎంపి

గ్యాంగ్‌టక్ : సిక్కింలో తొలిసారి ఒక ప్రయాణికుల విమానం ల్యాండై చరిత్ర సృష్టించింది. కోలకతా నుంచి బయలుదేరిన స్పైస్‌జెట్ విమానం శనివారం సిక్కిం గడ్డపై దిగింది. కోలకతాలోని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన స్పైస్ 70 సీట్ల జెట్ క్యూ400 బాంబార్డియర్ విమానం రాజధాని గ్యాంగ్‌టక్‌కు 32 కిలో మీటర్ల దూరంలో ఉన్న పాక్యాంగ్ విమానాశ్రయానికి చేరుకుంది. దాదాపు రెండు గంటల తరువాత తిరిగి కోల్‌కతాకు పయనమైంది. రూ. 650 కోట్ల వ్యయంతో ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ప్రారంభించగా తొమ్మిది సంవత్సరాలకు పూర్తయింది. త్వరలోనే ఇక్కడి నుంచి ఢిల్లీ, కోల్‌కతా, గువాహటికి రెగ్యులర్ విమానాలు నడిపేందుకు విమానయాన సంస్థలు సిద్ధమవుతున్నాయి. సిక్కింలోని మెజారిటీ ప్రజలు ఇప్పటికీ సిలిగురిలోని బాగ్డోగ్రా విమానాశ్రయంపైనే ఆధారపడుతున్నారు. ఈ విమానాశ్రాయానికి వచ్చే ప్రయాణికులపై బెంగాల్ సంస్థలు దాడులకు దిగుతున్నాయి. ప్రత్యేక గూర్ఖాలాండ్ రాష్ట్రం కోసం 104 రోజుల పాటు ఆందోళన నిర్వహించడాన్ని జీర్ణించుకోలేకపోతున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన వివిధ సంస్థలు సిక్కిం వాసులపై దాడులకు పాల్పడడం పరిపాటిగా మారింది. ఇప్పుడు సిక్కిం ప్రజలకు పాక్యాంగ్ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో దాడుల బాధ తప్పినట్లే. సిక్కింలో తొలిసారి పౌర విమానం ల్యాండ్ కావడంపై ఆ రాష్ట్రానికి చెందిన ఒకే ఒక్క ఎంపి ప్రేమ్ దాస్ రాయ్ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, స్పైస్‌జెట్, రాష్ట్ర పర్యాటక శాఖ, ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి భూమి ఇచ్చిన వారు, బిల్డర్లు.. ఇలా అందరినీ పేరుపేరునా అభినందిస్తూ ఆయన ట్వీట్ చేశారు.

బుల్లెట్ రైల్‌కు లక్ష కోట్లు.. అమరావతికి 2,500కోట్లా?




నందిగామ, సూర్య ప్రతినిధి : గుజరాత్ లో బుల్లెట్ రైలుకు లక్ష కోట్లు, ఢిల్లీ- ముంబ యి పారిశ్రామిక కారిడార్లలో భాగంగా లక్ష కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రధాన మంత్రి మోదీ ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమ రావతి నిర్మాణా నికి మాత్రం కేవలం రూ.2500కోట్లు కేటాయించడం ఎంతవర కు సబబంటూ తెలుగుదేశం పార్టీ బ్యానర్ల యుద్ధం ప్రకటించింది. బీజేపీ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ కృష్ణా జిల్లా నందిగామ తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో విజయ వాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీ బ్యానర్లలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 16వేల కోట్లు గ్రాంటుగా ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈఏపీ నిధుల పేరుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేసేందుకు మెలికలు పెడుతోందని తెదేపా నేతలు బ్యానర్లలో పేర్కొన్నారు. 12వ ఆర్థిక సంఘంలో ఆంధ్రప్రదేశ్‌కు గ్యాస్ రాయల్టీ కింద 4వేల కోట్లు ఇవ్వాల్సిన కేంద్రం ఇవ్వలేదని, ఇప్పుడు 14వ ఆర్థిక సంఘం పేరిట ప్రత్యేక హోదా ఇవ్వడం కుదరదని చెప్పడాన్ని ప్రజలందరూ గమనించా లన్నారు. గుజరాత్లో కన్వెన్షన్ సెంటర్‌కు 1700కోట్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధానికి 2500కోట్లు ఇచ్చి డీపీఆర్ ఇవ్వకుండానే మంజూరు చేశామంటూ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఈ బ్యానర్లను ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

ఇక ప్రీపెయిడ్ విద్యుత్ బిల్లులు

వెలగపూడి, సూర్య ప్రతినిధి : విద్యుత్తు బిల్లు ముందుగా చెల్లించి వినియోగించుకునే ప్రీపెయిడ్ విధానం త్వరలో అమలులోకి రానుంది. ఇందుకోసం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (ఏపీ ఎస్పీడీసీఎల్) సిద్ధమవుతోంది. రోజువారీగా ఎంత విద్యుత్తు వాడుకున్నామో తెలుసుకునేందుకు కూడా ఇందులో అవకాశం ఉంటుంది. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా అధికారులు తమ కార్యాలయం నుంచే సమీక్షించవచ్చు. ఈ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారుల ఇళ్లకు వెళ్లి బిల్లు రశీదులు అందించే విధానం ఉండదు. వినియోగదారులే తాము వాడుకునే యూనిట్లకు అనుగుణంగా ముందస్తుగా డబ్బు చెల్లించి క్రెడిట్ చేసుకోవాల్సి ఉంటుంది.

నేనైతే ఆ ఫైలును పెంటకుప్పలోకి విసిరేసి ఉండేవాడిని: రాహుల్ గాంధీ



కౌలాలంపూర్ : పెద్ద నోట్ల చలామణీ రద్దు నిర్ణయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తానే కనుక ప్రధా నిని అయి ఉంటే ఆ ప్రతిపాదన తన వద్దకు వచ్చినప్పుడు చెత్తబుట్టలో పడేసి ఉండేవాడినని ఆయన చెప్పారు. ఆగ్నేయాసియా దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం మలేషియాలో ఉన్న రాహుల్ కౌలాలంపూర్‌లో భారత సంతతి ప్రముఖులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పెద్ద నోట్ల చలామణీని రద్దు చేయాలన్న నిర్ణయం సరైనది కాదని ఆయన అన్నారు. మీరు ప్రధాని అయితే పెద్ద నోట్ల మరోలా ఎలా అమలు చేస్తారన్న ప్రశ్నకు రాహుల్ బదులిస్తూ, అసలు ఆ నిర్ణయమే తప్పని అన్నారు. తాను ప్రధాని మంత్రిని అయి ఉంటే, ఆ ప్రతిపాదన ఫైలు తన వద్దకు వచ్చినప్పుడు దానిని చెత్తబుట్టలో పడేసి ఉండేవాడినని ఆయన చెప్పారు. తలుపు ఆవల పెంటకుప్ప లోకి విసిరేసి ఉండేవాడినని కూడా ఆయన చెప్పారు. పెద్ద నోట్ల చలామణీ రద్దు ఏ రకంగా చూసినా మంచిది కాదన్నదే తన ఉద్దేశమని రాహుల్ తేల్చి చెప్పారు.

రగులుతున్న బీసీలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్యసభ సీట్ల కేటాయింపులో బీసీలకు స్థానం కల్పించకపోవడం పట్ల వారు లోలోన రగిలిపోతున్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీనే నమ్ముకుని ఉన్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేశారని వాపోతున్నారు. జనాభా ప్రాతిపదికన రాజకీయంగా దక్కాల్సిన సీట్లను సైతం ఇవ్వకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసీలే తమ పార్టీకి వెన్నుముక అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ సీట్ల కేటాయింపులో మాత్రం వివక్ష చూపుతోందని మదన పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలుత బీసీ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటును చివరివరకు కేటాయిస్తారని భావించినప్పటికీ రాజకీయ సమీకరణాల వల్ల వేరేవారికి ఇవ్వాల్సి వచ్చింది. సీఎం రమేష్‌ను మరోసారి రాజ్యసభకు పంపుతారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం నిజం చేస్తూ ఆయనను ఎంపిక చేశారు. అయితే రెండో అభ్యర్థిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రెండు రాజ్యసభ స్థానాలకుగాను ఓసీ, ఎస్సీ అభ్యర్థులను రాజ్యసభకు పంపాలని టీడీపీ భావించినట్లు జోరుగా ప్రచారం జరిగింది. అందువల్లనే మాదిగ సామాజిక వర్గానికి చెందిన వర్ల రామయ్య పేరు వినిపించింది. ఆదివారం మధ్యాహ్నం వరకు ఆయన పేరే వినిపించినా చివరి నిముషంలో టీడీపీలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనకమేడల రవీంద్రకుమార్ పేరును చివరి నిమిషంలో ఖరారు చేశారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మంత్రులు యనమల రామకృష్ణుడు, కళావెంకట్రావుతో సమావేశమైన సందర్భంగా కనకమేడల రవీంద్రకుమార్ పేరు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. రవీంద్ర టీడీపీ లీగల్ సెల్‌కు కన్వీనర్‌గా, బార్‌కౌన్సిల్ మెంబర్‌గా ఉన్నారు. రవీంద్ర ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం ఢిల్లీ, హైదరాబాద్ ఇతర ప్రాంతాల్లో టీడీపీ కేసులను వాదించింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నపుడు అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చంద్రబాబునాయుడుపై వేసిన కేసులను ఆయన వాదించారు. అందువల్లనే చివరి నిముషంలో ఆయన పేరు ప్రస్తావనకు వచ్చింది. ఢిల్లీ, హైదరాబాద్‌లో ఉన్న న్యాయవాదులు రవీంద్ర పేరును పరిశీలించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా రవీంద్ర శనివారం చంద్రబాబును స్వయంగా కలసి తనకు రాజ్యసభ అభ్యర్థిగా సీటివ్వాలని అభ్యర్థించారు. అనేక సమీకరణలను సీఎం దృష్టిలో పెట్టుకుని రవీంద్ర పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మరో అభ్యర్థి సీఎం రమేష్‌ను మరోసారి రాజ్యసభకు పంపాలని నిర్ణయం తీసుకున్నారు. రమేష్ సమైక్యాంధ్ర ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా పనిచేశారు.

మోసం...దగా...
పెద్దల సభకు బీసీలు పనికిరారా..?

- **పార్టీకి ఆయువుగా ఉన్న బీసీలను విస్మరిస్తున్న టీడీపీ**
- **వైసీపీ తీరులోనూ రాని మార్పు ?**
- **సొంత సామాజిక వర్గానికి పట్టంకట్టిన టీడీపీ**
- **రెడ్డికే జై అన్న వైసీపీ**
- **పరిస్థితుల్లో మార్పు రాదా ?**
- **బీసీ ఓట్లు కావాలి గానీ వారికి సీట్లు ఇచ్చే ఉద్దేశం లేదా ?**

(ఏపీ–పొలిటికల్‌బ్యూరో) :రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఓటర్లు బీసీలు. అందుకే ఏ పార్టీ అయినా బీసీల జపం చేయకమానదు. ఎన్నికలప్పుడు వాగ్దానాలు, బీసీలకు మాటల్లో అదలం ఎక్కించడం తప్పా వాస్తవానికి చట్టసభల్లో వారికి అవకాశం కల్పించే వీలున్నా రాజకీయ పార్టీలు బడుగులను విస్మరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార టీడీపీతో సహా వైసీపీ సైతం ఈ విషయంలో ఏ మాత్రం మినహాయింపేమీ కాదు. ఇందుకు తాజాగా ఉదాహరణ ప్రస్తుతం ఖాళీ అయిన రాజ్యసభ సీట్లలో ఆయా పార్టీల నాయకత్వాలు తమ సామాజిక వర్గాలకే పట్టంకట్టడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు ఎన్‌టిఆర్ తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించి కాంగ్రెస్ పార్టీకి నాడు సవాల్ విసిరింది. అంతేకాకుండా దేశంలో కాంగ్రెస్‌ను ఢీకొట్టిన బలమైన పార్టీగా టీడీపీకి కీర్తి వచ్చింది. టీడీపీ ఇంతటి ప్రతిష్టలు సాధించడానికి ముఖ్యకారణం ఆ పార్టీ వెనక బలమైన సామాజిక వర్గమైన బీసీలు అండగా నిలవడమే. ఈ కారణంతోనే నాడు సీఎం అయిన ఎన్‌టీఆర్ సైతం బీసీల బాట పట్టారు. దేశంలో పట్టేల్, పట్వారీ విధానానికి స్వస్తిపలికి బీసీలకు జై కొట్టారు. కానీ రానురాను టీడీపీ తీరులోనూ మార్పు కనిపిస్తోంది. ఆ పార్టీ ఉనికి అయిన బీసీ ఓటర్లనే ఆ పార్టీ నాయకత్వం విస్మరించడం విస్మయానికి గురిచేస్తోంది. ఇక గత సాధారణ ఎన్నికల్లో బీసీ ఓట్లు పడకపోవడం వల్లే వైసీపీ అధికారానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఆ బీసీ ఓటర్లను దరికి




తెచ్చుకోవాలని వైసీపీలో అంతర్గతంగా సాగిన చర్చ నేపథ్యంలో ఇటీవల వై.ఎస్.జగన్ సైతం బీసీ బాట పట్టారు. కానీ రాజ్యసభ ఎన్నికలకు వచ్చే సరికి ఆయన మళ్లీ బీసీలను విస్మరించి రెడ్డి బాటే పట్టారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2014 ఎన్నికల తరువాత ఒక్క రాజ్యసభ సీటుకు అవకాశమొచ్చినా ఆయన నాడు విజయసాయిరెడ్డికి దానిని కట్టబెట్టారు.

ఇప్పుడు తాజాగా మరో రాజ్యసభసీటు వైసీపీకి దక్కే అవకాశముచ్చింది. ఈ సీటుకైనా బీసీలకు కేటాయి స్తారా అన్న చర్చ వైసీపీలోనూ అటు రాజకీయ వర్గాలలోనూ సాగింది. కానీ దానికి భిన్నంగా ఈ సారి నెల్లూరుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డికి కట్టబెట్టారు. **ఇది టీడీపీ తీరు...?:** ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఏపీలోని రాజ్యసభ స్థానాలు మొత్తం మూడు. వాటిలో రెండు టీడీపీకి, ఒకటి వైసీపీకి దక్కుతుంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి రాజ్యసభకు వెళ్లే అభ్యర్థుల పేర్లు ఖరార య్యాయి. రెండు స్థానాలకు గాను సీఎం రమేష్, కనకమేడల రవీందక్రుమార్ పేర్లను టీడీపీ ఖరారు చేసింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన సీఎం రమేష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతుండగా ఆయనకు మరో అవకాశం టీడీపీ నాయకత్వం కల్పించింది. తొలుత సీఎం రమేష్‌తో పాటు వర్ల రామయ్య పేరు రాజ్యసభ రేసులో వినిపించింది. వారిద్దరి పేర్లు ఖరారైనట్లు తొలుత వార్త లు వచ్చాయి. అయితే అనూహ్య పరిస్థితుల మధ్య కనకమేడల రవీందక్రుమార్ పేరు తెరపైకి రావడం, ఖరారు కావడం జరిగింది. ఓసీ సామాజికవర్గానికి చెందిన టీ.జీ.వెంకటేష్ రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. గతంలో జరిగిన కేబినేట్ విస్తరణలోనూ చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల నుంచి అమర్‌నాథ్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, అఖిలప్రియకు మంత్రివర్గంలో చోటు కల్పించటంతో పాటు నెల్లూరు నుంచి సోమిరెడ్డికి అవకాశం ఇచ్చారు.

వైసీపీ వైఖరిలోనూ మార్పు రావాలి...?: వచ్చే ఎన్నికల్లో అధికార చేపట్టాలి అనే దిశగా ఆలోచిస్తున్న వైసీపీ నాయకత్వం బీసీల పట్ల ఇంకా తన వైఖరిని పూర్తిస్థాయిలో మార్చుకోవాల్సి ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీసీ ఓటర్లకు దగ్గరయ్యేందుకు పార్టీలో ప్రత్యేక బీసీ అధ్యయన కమిటీ వేసిన వైసీపీ నాయకత్వం ప్రజా సంకల్పయాత్ర తరువాత పెద్ద ఎత్తున్న బీసీ గర్జన నిర్వహించాలని నిర్ణయం తీసుకొంది. అయితే ఈ నిర్ణయానికి ముందే పార్టీ పరంగా తనకు దక్కే ప్రభుత్వ పదవుల్లో బీసీలను తీసుకొని తన విశ్వసనీయతను పెంచుకోనివుంటే బాగుండేదన్న వాదనలు బీసీ వర్గాల నుంచి వినిపిస్తోంది. పీఏసీ కమిటీ పదవి ప్రధాన ప్రతిపక్షానికి దక్కుతుంది. ఈ పదవిలో గతంలో వైసీపీ నుంచి భూమా నాగిరెడ్డి ఉండగా, ఆయన మరణానంతరం ఆ పదవీని సైతం వైసీపీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి కట్టబెట్టింది. గతంలో దక్కిన రాజ్యసభ సీటును విజయసాయిరెడ్డికి ఇప్పుడు దక్కిన సీటును మరోసారి రెడ్డి సామాజిక వర్గానికి వైసీపీ నాయకత్వం కట్టబెట్టింది. అలాకాకుండా ఈ సీటును బీసీలకు కేటాయించివుంటే వైసీపీ త్వరలో చేపట్టే బీసీ గర్జనలో చెప్పుకొనేందుకు ఆ పార్టీకి ఏదైనా మిగిలివుండేదని రాజకీయవర్గాలు సైతం పేర్కొంటున్నాయి.

ఇక్కడ రాజకీయాలకు తావులేదు: రజినీకాంత్




పలంపూర్ : సినిమాల్లోంచి రాజకీయాల్లోకి వచ్చిన దక్షిణాది సూపర్‌స్టార్ రజినీకాంత్ ఏటా హిమాలయాలకు జరిపే ఆధ్యాత్మిక యాత్ర ఈసారి కూడా చేపట్టారు. అయితే తన పర్యటనలో కొత్తగా ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ గురించి కానీ, రాజకీయాల గురించి కానీ ఆయన మాట్లాడేందుకు విముఖత చూపించారు. 'ఆధ్యాత్మిక యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. ఈ పర్యటన చాలా గొప్ప అనుభూతినిస్తోంది. రొటీన్‌కు భిన్నంగా ఉంటే దైవికమైన అనుభూతి ఇది. ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడాలని అనుకోవడం లేదు' అని ఆయన మీడియాకు చెప్పారు. సూపర్ స్టార్ రజినీకాంత్ హిమాచల్ ప్రదేశ్‌లోని మారుమూల గ్రామమైన కాందబరిలో ఉన్న 'మహావతార్ బాబా ఆశ్రమం' ధ్యాన కేంద్రం వద్ద కనిపించారు. రాష్ట్రంలో ప్రైవేటు పర్యటన జరువుతున్న రజినీకాంత్ ఇటీవల రాజకీయ పార్టీని స్థాపించనున్నట్టు ప్రకటించడంతో పాటు, 2021 తమిళనాడు ఎన్నికల్లో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకూ పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. శనివారంనాడు హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా విమానాశ్రయానికి రజనీ చేరుకున్నారు. ఇక్కడే రజినీ పది రోజుల పాటు ఉండబోతున్నారు

నాన్నని చంపినవారిని క్షమించాం
నాన్న చనిపోయాక చాలా ఏళ్ల పాటు బాధపడ్డాం



సింగపూర్: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 1991లో దారుణ హత్యకు గురైన సంగతి విదితమే. అయితే తన తండ్రి చనిపోతారని తమకు ముందే తెలుసని రాజీవ్ కుమారుడు, కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ సింగపూర్‌లో పర్యటిస్తు న్నారు. ఈ సంద ర్భంగా జరిగిన ఓ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి మరణం గురించి ప్రస్తావించారు. నాన్న చనిపోయిన తర్వాత చాలా ఏళ్ల పాటు బాధపడ్డాం. కానీ ఆయన్ని చంపినవారిని క్షమించే శాం అంటూ రాహుల్ ఉద్వే గానికి లోనయ్యారు. రాహుల్ తన నానమ్మ ఇందిరా గాంధీ గురించి కూడా మాట్లాడారు. రాజకీయాల్లో తప్పుడు వ్యక్తులకు వ్యతిరేకంగా నిలిచినా, దేని గురించైనా గట్టిగా పోరాడినా మనం చనిపోతాం. నా తండ్రి, నానమ్మ చనిపోతారని మేం ముందే ఊహించాం. తాను చనిపో తానని ముందే తెలుసని నానమ్మ నాకు చెప్పింది. మీరు చనిపోతారు అని నేను నాన్నకు చెప్పాను. నా తండ్రిని చంపేసిన ఎల్‌టీటీఈ నేత ప్రభాకరన్ 2009లో చనిపోయినప్పుడు టీవీలో అతను నిర్జీవంగా పడి ఉండటం చూసి నాకు రెండు విషయాలు గుర్తుకు వచ్చాయి. మొదట..ప్రభాకరన్‌ని ఎందుకింత నీచంగా అవమానిస్తున్నారు అనిపించింది. రెండోది..అతను చనిపోవడంతో భార్య, పిల్లలు అనాథలైపోయారని బాధేసింది. ఆ తర్వాత నా సోదరి ప్రియాంకకు ఫోన్ చేశాను. నాన్నను హతమార్చిన ప్రభాకరన్ చనిపోయాడు. ఇందుకు నేను సంతోషించాలి. కానీ నాకు ఈ భావనే కలగడంలేదు అని చెప్పాను. తనకూ అలాగే ఉందని ప్రియాంక నాతో చెప్పిందని ఆనాటి రోజులను రాహుల్ గుర్తుచేసుకున్నారు.

14న జనసేన ప్లీనరీ సభకు ఏర్పాట్లు



- **గుంటూరు లో ఆవిర్భావ సభకు నేతలతో సమావేశం**
- **జనసేన అధినేత పవన్ కల్యాణ్**

హైదరాబాద్ ,సూర్యబ్యూరో: గుంటూరు జిల్లా కాజలో ఆవిర్భావ సభకు చురుగ్గా ఏర్పాట్లు కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం సాయంత్రం విజయవాడకు చేరుకున్నారు. డీవీ మానర్ లో జనసేన పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం అయ్యారు. హైదరాబాద్ నుంచి విమానంలో గన్నవరం చేరుకున్న పవన్ కల్యాణ్, అక్కడి నుంచి విజయవాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 14న నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభపై ఆయన చర్చించారు. కాగా, ఈ సందర్భంగా ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆవిర్భావ సభకు పవన్ అభిమానులు, జనసేన పార్టీ ప్లీనరీ, బహిరంగ సభల్లో జనసేనాని కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.


చురుగ్గా సభకు ఏర్పాట్లు

గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట 14 ఎకరాల స్థలంలో మార్చి 14న జనసేన ప్లీనరీ సభ ఏర్పాటుకు సన్నా హాలు చేస్తున్నారు. పార్టీ ప్లీనరీ తరహాలో నిర్వహించే ఈ సభకు 13 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనం తర లివస్తారని భావిస్తున్నారు. ప్రాథమికంగా నాలుగు నుంచి ఐదులక్షల మందిని సమీకరించాలని జనసేన భావిస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధిన వ్యూహం ఇప్పటికే ఖరారు చేసి ఆచరణలో పెట్టినట్లు తెలుస్తోంది. సభా వేదికను భారీగా నిర్మించనున్నారు. 120 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పుతో వేదికను డిజైన్ చేశారు. ఒకే వేదిక కాకుండా దీనిని రెండు, మూడు భాగాలు నిర్మిస్తారని నాయకులు చెబుతున్నారు. వేదిక వెనుక బ్యాక్‌గ్రౌండ్‌లో మాత్రం భారీ ఎల్‌ఈడీ స్క్రీన్ ను ఏర్పాటు చేయనున్నారు. సభా వేదికపై ఎవరెవరు ఉంటారనే విషయంపై ఇంకా వెల్లడికాలేదు. ఇటీవల జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలో సభ్యులుగా వ్యవహరించిన జేపీ, ఉండవల్లి, కృష్ణారావు, పద్మనాభయ్య వంటి వారిని ఈ సభకు ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనసేన పార్టీ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం ఎప్పటిలాగే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే వేదికపై ప్రసంగిస్తారని తెలుస్తోంది.. రాజకీయ సభల్లో తొలిసారిగా జనసేన సభకు బార్‌కోడ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీనికి అవసరమైన సామగ్రిని, ఇతర కంప్యూటర్ పరికరాలను జనసేన నాయకులు కొనుగోలు చేస్తున్నారు. సభలో వినియోగించే సౌండ్ సిస్టమ్, లైటింగ్, ఎల్‌ఈడీ స్క్రీన్లను కూడా శాశ్వత ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నారు. ఈ సామగ్రిని గుంటూరు సభలో వాడిన తర్వాత భద్రపరిచి ఆ తర్వాత అవసరానికి వినియోగించేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం.

ప్రతి విభాగానికి ఒక ప్రవేశ ద్వారం ఉంటుంది. అన్ని విభాగాలకు మధ్యలో నేరుగా దారి ఉంటుంది.

ఎక్కడా ఎలాంటి తొక్కిసలాట జరగకుండా ప్రణాళికలు రూపొందించారు. సభా ప్రారంభానికి ముందు వేదికపై పరిమితంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్ కల్యా ణ్ నటించిన గోపాలగోపాల సినిమాకు సంగీతం అందించిన అనూప్ రూబెన్స్‌తో జనసేన ప్లీనరీకి సంబంధించిన పాటలు రూపొందించినట్లు తెలిసింది. దీనిని సభా వేదికపై వినిపిస్తారని సమాచారం. గుంటూరులో నిర్వహించే పవన్ సభపై యావత్తు రాష్ట్ర ప్రజలు, రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

ప్రశాంతంగా యూపీ, బీహార్ ఉప ఎన్నికలు



లక్నో/పాట్నా: ఉత్తరప్రదేశ్, బీహార్ ల లో ఉప ఎన్నికలకు ఆదివారం పోలింగ్ జరిగింది. యూపీలోని ఫూల్‌పురా లోక్‌సభ సీటుకు 37శాతం, గోరఖ్‌పూర్ సీటుకు 43 శాతం పోలింగ్ జరిగింది. అలాగే బీహార్‌లోని అరసియా లోక్ సభ సీటుకు 57 శాతం ఓటింగ్ నమోదైంది. ఉత్తరప్రదేశ్ లోని రెండు, బీహార్‌లోని ఒక లోక్ సభ స్థానానికి ఓటింగ్ జరిగింది. ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌పూర్, ఫూల్‌పూర్ లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సీఎం కేశవ్‌ప్రసాద్ మౌర్య తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయడంతో ఈ స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్య మయ్యాయి. బీజేపీని ఓడించేందుకు బద్ధశత్రువులుగా పేరుగాంచిన ఎస్పీ–బీఎస్పీలు ఈ ఉప ఎన్నికల కోసం చేతులు కలపడం గమనార్హం. అయి నా, ఉప ఎన్నికలు జరిగే రెండు స్థానాల్లో కూడా భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ధీమా వ్యక్తం చేశారు. మరో వైపు బీహార్‌లోని అరారియా లోకసభ స్థానంతోపాటు రెండు అసెంబ్లీ సీట్లకు కూడా పోలింగ్ జరుగుతోంది. మహాకూటమి నుంచి నితీశ్ బయటికి వచ్చాక జరుగుతున్న తొలి ఎన్నికలు కావటంతో ఆసక్తి నెల కొంది. ఈ ఉప ఎన్నికల ఫలితాలు మార్చి 14న ఫలితాలు వెలువడనున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న ఎన్నికలు కావటంతో ఈ ఉప ఎన్నికలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

మొదటి పేజీ తరువాయి


ఇక దేశ రాజకీయాల్లోకి!



పార్టీలతో ఆయన మాట్లాడుతున్నారు. 2019 వరకే తాను రాష్ట్ర రాజకీయాల్లో ఉంటానని, ఆ తర్వాత దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మంత్రులకు, ఎమ్మెల్యేలకు కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ వ్యాఖ్యలను బట్టి ఆయన 2019 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో సీఎం బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే మంత్రి వర్గంలో తనకు చేదోడువాదోడుగా ఉన్న హరీశ్‌రావుతో సహా ఇద్దరు, ముగ్గురు సీనియర్ మంత్రులను కూడా కేసీఆర్ తన వెంట పార్లమెంట్‌కు తీసుకుపోతారని ప్రచారం జరుగుతోంది.

అసెంబ్లీ సమావేశాల తర్వాత ఢిల్లీలో మకాం : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో కొన్ని రోజుల పాటు మకాం వేయనున్నారు. ఢిల్లీలో ఉంటూ దేశంలోని కాంగ్రెస్, బీజేపేతర పార్టీలు, ప్రాంతీయ పార్టీల నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కాంగ్రెస్, బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయబోయే రాజకీయ ఫ్రంట్ గురించి వారికి వివరిస్తానని టీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశంలో సీఎం తెలిపారు. కేంద్రంలోని ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయించే విధంగా ఉండొద్దని, దేశ వ్యాప్తంగా ఒకే విధానమైన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ఈ విషయాలన్నింటిని వారికి వివరించబోతున్నారు.

మళ్లీ మంత్రివర్గ విస్తరణ



జిల్లా నుంచి గెలుపొందారు. గతేడాది ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గాన్ని విస్తరించారు. అప్పట్లో ముస్లిం‌ను తీసుకోవాలని అనుకున్నా కుదరలేదు. ఇప్పుడు రెండు ఖాళీల్లో ఒకటి ఆ వర్గానికి ఇస్తారని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం టీడీపీలో ఇద్దరు ముస్లిం ఎమ్మెల్యేలు, జలీల్‌ఖాన్ (విజయవాడ పశ్చిమ), చాంద్ బాషా (అనంతపురం జిల్లా కదిరి) ఉన్నారు. ఈ ఇద్దరూ వైసీపీ నుంచి గెలిచి టీడీపీలోకి వచ్చారు. ఎమ్మెల్సీల్లో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎం.ఎ.షరీఫ్, కర్నూలుకు చెందిన ఎన్.ఎండీ.ఫరూక్ ఉన్నారు. ఫరూక్‌కు శాసనమండలి అధ్యక్ష పదవి, షరీఫ్‌కు మండలి విప్ పదవి ఇచ్చారు. జలీల్ ఖాన్‌కు వక్ఫ్‌బోర్డు అధ్యక్ష పదవి లభించింది. ఈ నలుగురిలోనే ఒకరికి ఈ దఫా మంత్రి పదవి రావచ్చని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత మంత్రివర్గంలో ఎస్టీలకు కూడా ప్రాతినిధ్యం లేదు. కాగా రాజీనామా చేసిన మంత్రు ల శాఖలకు సంబంధించి అసెంబ్లీలో సమాధానం చెప్పే బాధ్యతను మంత్రులు యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడికి అప్పగించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రశ్నలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, దేవాదాయ శాఖకు బీసీ సంక్షేమ శాఖకు చెందిన కింజారపు అచ్చెన్నాయుడు జవాబిస్తారు.

సౌర విప్లవం రావాలి

అంతర్జాతీయ సౌరకూటమి వ్యవస్థాపక సదస్సులో అభిప్రాయపడ్డారు. వునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ ఇప్పటివరకు సాధించిన వురోగతిని సదస్సుకు హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ సహా 23 దేశాల అధినేతలకు మోదీ వివరించారు. గతమూడేళ్లలో 28 కోట్ల ఎల్‌ఈడీ బల్బులు అమర్చడం ద్వారా 4 గిగావాట్ల విద్యుత్, 200 కోట్ల డాలర్ల సొమ్ము ఆదా చేసినట్లు వెల్లడించారు. 2022 నాటి వునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా భారత్ 175 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదని ప్రధాని విశ్వాసం వ్యక్తంచేశారు. సౌరవిప్లవ సాధనకు కార్యాచరణ ప్రణాళిక వెల్లడించిన మోడీ.. ఈ యజ్ఞంలో ప్రపంచ దేశాలకు భారత్ తనవంతు తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి వేదాల సారాన్ని ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచానికి పిలువునిచ్చారు. సూర్యుడు ఈ విశ్వానికి ఆత్మ అని వేదాలు ఘోషిస్తున్నాయని, జీవాన్ని పరివుష్టం చేసే శక్తి సూర్యునికి ఉందని చెవ్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న వాతావరణ మార్పులతో పోరాడేందుకు తగిన మార్గాన్ని అన్వేషించడంలో భాగంగా ఈ ప్రాచీన దృక్పథాన్ని పరిశీలించవలసిన అవసరం చాలా ఉందని చెప్పారు. భారతదేశం వునరుద్ధరణీయ వనరుల నుంచి 2022 నాటికి 175 గిగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుందని, దీనిలో



100 గిగావాట్లు సౌర శక్తి నుంచి వస్తుందని ప్రధాని తెలిపారు. మూడేళ్లలో 28 కోట్ల ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేయడం వల్ల రూ.13 వేల కోట్లు, నాలుగు గిగావాట్ల విద్యుత్తు ఆదా అయినట్లు వివరించారు. సౌర శక్తి అభివృద్ధి మన సౌభాగ్యానికి దారి తీస్తుందని తెలిపారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ సెక్రటేరియట్ పటిష్టంగానూ, వృత్తిపరమైన సామర్థ్యంతోనూ పని చేసే విధంగా మనమంతా కృషి చేయాలని పిలువునిచ్చారు. అంతేగాక, భూమిపై కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని వివరించారు. ఉత్తమమైన, భరించగలిగే ధరల్లో సౌర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలన్నారు.

బీసీలకు మరోసారి మోసం

కావడం చకాచకా జరిగిపోయాయి. రాయలసీమలో ఇప్పటికే కర్నూలు జిల్లా నుంచి టీజీ వెంకటేష్ రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. అనంతపురం నుంచి ఇద్దరు మంత్రివర్గంలోనూ, మరో ఇద్దరు ప్రభుత్వ చీఫ్ విప్ పదవుల్లోనూ ఉన్నారు. చిత్తూరు సీఎం సొంత జిల్లా. ప్రతిపక్ష నేత జగన్ సొంత జిల్లా కడప టీడీపీకి కీలకం. ఈ దృష్ట్యా అక్కడి నుంచి ప్రస్తుతం రాజ్యసభకి ప్రాతినిథ్యం వహిస్తున్న సి.ఎం.రమేష్‌కి మరోసారి అవకాశమివ్వాలని చంద్రబాబు భావించారు. ఇటీవలి వరకు కేంద్రంలో సహాయమంత్రిగా వ్యవహరించిన సుజనాచౌదరికి రెండేళ్ల కిందట రాజ్యసభ సభ్యత్వాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో తాజాగా సీఎం రమేష్‌కి కూడా అదే సూత్రం మేరకు రెండోసారి అవకాశం కల్పించినట్లు పార్టీ వర్గాల సమాచారం. మరోవైపు కడప జిల్లా నుంచి సీఎం రమేష్‌కు పోటీగా జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. ప్రతిపక్ష నేత జగన్‌పై తెలుగుదేశం తరపున ఎన్నికల్లో పోటీ చేయటంతో పాటు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన తీరు తనకు తెలుసునని, ఆయన రాజకీయ భవిష్యత్తు తాను చూసుకుంటానని సీఎం నుంచి హామీ వచ్చిన కారణంగా శ్రీనివాసులరెడ్డి రేసు నుంచి తప్పుకున్నారు. తెలుగుదేశంపార్టీ రెడ్డి సామాజికవర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, ఇప్పుడు రాజ్యసభకు రెండు స్థానాలు మాత్రమే ఉండటంతో సమీకరణాల దృష్ట్యా సాధ్యపడటం లేదని చంద్రబాబు ఆయనకు నచ్చజెప్పారు.

చంద్రబాబు హామీతో వెనక్కి తగ్గిన బీద మస్తాన్‌రావు...

కోస్తా జిల్లాల నుంచి బీసీ, ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలని చంద్రబాబు భావించడంతో బీసీల నుంచి నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు జిల్లా నాయకులందరితో కలిసి ముఖ్యమంత్రిని కలిసి తనకు అవకాశమివ్వాలని కోరారు. చివరి వరకు ఆయన పేరు పరిశీలనలో ఉన్నా తర్వాత అవకాశాలు సన్నగిల్లాయని సమాచారం. గత ఎన్నికల్లో ఆయనకు పార్టీ టిక్కెట్టు కేటాయించటం, ఆయన సోదరునికి ఎమ్మెల్సీగా అవకాశమివ్వటం తదితర కారణాలు కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో బీదా మస్తాన్ రావుకి తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. దీంతో బీదా కూడా రేసు నుంచి తప్పుకున్నారు.

అభ్యర్థుల ఎంపికలో హైడ్రామా...

టీడీపీ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో హైడ్రామా కొనసాగింది. సోమవారంతో రాజ్యసభ ఎన్నికల నామినేషన్ గడువు ముగుస్తుండడంతో టీడీపీ అభ్యర్థులను ఆదివారం మధ్యాహ్నం ఖరారు చేశారు. టీడీపీ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చివరి నిమిషంలో రాజకీయ సమీకరణాలు మారినట్టు కనిపిస్తోంది. తొలుత రాజ్యసభ అభ్యర్థులుగా సీఎం రమేశ్, వర్ల రామయ్య పేర్లు ప్రచారంలోకి రాగా తాజాగా కనకమేడల రవీంద్రబాబు పేరును అనూహ్యంగా తెరపైకి వచ్చింది. టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా సీఎం రమేశ్, కనకమేడల రవీంద్రబాబు ఖరారు చేశారు. దీంతో టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న సీఎం రమేష్ కు మరోసారి అవకాశం కల్పిస్తుండగా ఎస్సీ కోటాలో వర్ల రామయ్యకు అవకాశం ఇస్తున్నారంటూ ప్రచార సాధనాల్లో వార్తలు వచ్చాయి. అంతేగాక ఇక అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించడమే ఆలస్యం అన్నట్లుగా వార్తలు వచ్చాయి. అయితే చివరకు వర్ల రామయ్య స్థానంలో సీనియర్ లాయర్‌గా ఉన్న కనకమేడల రవీందక్రుమార్ పేరును చంద్రబాబు పరిశీలించారు. వర్ల రామయ్యకు ఇతర వేరే పదవి కేటాయించి కనకమేడల రవీందక్రుమార్‌ను రాజ్యసభకు పంపించాలని చంద్రబాబు నిర్ణయించారు.

మొదటి పేజీ తరువాయి

పెద్దల సభలో బడుగులకు పెద్దపీట



నేపథ్యంలో బీసీల రిజర్వేషన్లు కూడా పెంచేలా చర్యలు చేపట్టాలని బీసీ సంఘా లు టీఆర్‌ఎస్ సర్కార్‌కు విజ్ఞప్తి చేశాయి. నేటి సోమవారం నుంచి తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగున్నా యి. అలాగే బడ్జెట్‌లో కూడా జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు ఉండేలా నిర్ణయం తీసుకోవాలని బీసీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. బీసీ కార్పొరేషన్, 12 బీసీ కుల ఫెడరేషన్లు, ఎంబీసీ కార్పొరేషన్, విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తుందన్న ఆశాభావాన్ని బీసీలు వ్యక్తం చేస్తున్నారు.

బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్న సీఎం కేసీఆర్ ఏ మేరకు నిర్ణయం తీసుకుంటారోనని బీసీల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే పూర్తిస్థాయి 5వ వార్షిక బడ్జెట్‌లో ఏ ఏ నజరానాలు ప్రకటించనున్నారోనని బీసీలు ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే విధంగా ఈ బడ్జెట్‌పై ప్రభుత్వం కూడా తీవ్రస్థాయిలో కసరత్తు చేసింది.

చైనాకు జీవితకాలం అధ్యక్షుడిగా షి జిన్‌పింగ్



సమావేశంలో జిన్‌పింగ్ దేశంలోనే సర్వశక్తిమంతుడిగా ఎదిగారు. ఆయనకు పార్టీ సిద్ధాంతాలను కూడా మార్చే హోదాను కట్టబెట్టారు. దీంతో చైనా కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్‌తో సమానమైన హోదా పొందినట్లైంది. 2023లో షీ పదవీ విరమణ చేయాల్సి ఉండటంతో అధ్యక్ష పదవికి ఉన్న రెండు పర్యాయాల నిబంధన తొలగించాలని ఫిబ్రవరిలో నిర్ణయించారు. ఆ తర్వాత దీనికి అనుగుణంగా పావులు కదిలాయి. నేడు చైనాలో చట్టప్రకారం సర్వశక్తిమంతమైన కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. దీనిపై కచ్చితంగా పోరాడతామని పేర్కొన్నారు. మరోపక్క అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా తమ దేశంలో ఇటువంటివి రావాలని వ్యాఖ్యానించడం విమర్శలకు దారితీసింది.



ఘనంగా శ్రీషిర్డీ సాయి శతాబ్ది ఉత్సవాలు : సైకిల్‌స్వామి

విజయవాడ, సూర్య బ్యూరో : శ్రీషిర్డీసాయి శతాబ్ది మహోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఏడాదిపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీహేమ సాయి రామ్ అన్నపూర్ణ ఛారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకులు సైకిల్‌స్వామి (దొడ్డా వెంకటేశ్వరరావు) చెప్పారు. ఆదివారం భవానీపురం ఓల్డ్ హెచ్‌బి కాలనీలోని శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది అక్టోబర్ 18వ తేదీ నాటికి శ్రీషిర్డీసాయిబాబా సమాధి చెంది వందేళ్లు పూర్తవనున్న దృష్ట్యా ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చిన ఆంధ్రరాష్ట్ర షిర్డీ సాయిబాబా మందిరాల కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే శ్రీసాయినాథుని దివ్యరథం ను 30 లక్షల రూపాయల ఖర్చుతో తయారుచేయించామని, శ్రీషిర్డీ సాయి నిండైన విగ్రహంతో రూపొందించిన ఈ రథాన్ని ఈనెల 26న ఆవిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా సాయినాధుని బోధనలను ప్రచారం చేస్తామని చెప్పారు. ప్రతి జిల్లాలోనూ 10 రోజుల పాటు సాయిదివ్యరథం ప్రయాణిస్తుందని వివరించారు. ప్రతి జిల్లాలోనూ ఆయా జిల్లాల్లోని సాయి మందిరాల కమిటీల ఆధ్వర్యంలో సాయిసత్యవ్రతాలను నిర్వహిస్తామని చెప్పారు. అలాగే సాయి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కృష్ణాగుంటూరుల మధ్యన లక్షమంది సాయిభక్తులతో సాయి భక్తమహాసమ్మేళనాన్ని నిర్వహిస్తామని ఆయన వివరించారు. కోరిన కోర్కెలను ఈడేర్చే ప్రత్యక్షదైవమైన సాయినాధుని ఆశీస్సులను ఈ రాష్ట్ర ప్రజలకు అందచేయాలని తాము ప్రార్ధిస్తున్నట్లు చెప్పారు.

కరీంనగర్ సెంటిమెంట్ : కేసీఆర్ సక్సెస్ ఖాయం

- రాజకీయ వ్యూహాలన్నీ కరీంనగర్ వేదిగానే అమలు ప్రతిసారి సక్సెసయిన కేసీఆర్
- జాతీయ రాజకీయ ప్రవేశంపై కరీంనగర్‌లోనే పరోక్ష వెల్లడి
- థర్డ్‌ఫ్రంట్ ప్రకటన అనంతరం వెల్లువెత్తిన పార్టీ శ్రేణులు, నేతల మద్దతు
- దన్నుగా నిలుస్తామన్న దేశంలోని పలు ప్రాంతీయ పార్టీల నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్:కరీంనగర్‌ను సెంటిమెంట్‌గా భావించే కేసీఆర్, స్థానికంగా ఏ ప్రకటన చేసినా సక్సెస్ అవుతారని జిల్లా నేతలు , టీఆర్‌ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి. దానికి తగ్గట్లుగానే కేసీఆర్ ఇప్పటి వరకూ తన రాజకీయ వ్యూహాలన్నీ కరీంనగర్ వేదికగానే అమలు చేశారని గుర్తు చేస్తున్నారు. తాజాగా థర్డ్‌ఫ్రంట్ ప్రకటనను కూడా కరీంనగర్ వేదిగానే కేసీఆర్ చేయడం ద్వారా, తనకు కరీంనగర్ అంటే ఎంతో సెంటిమెంటో చెప్పకనే చెప్పారంటున్నారు. కేసీఆర్ థర్డ్‌ఫ్రంట్ ప్రకటన అనంతరం పార్టీ శ్రేణులే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీల నేతలు మద్దతు పలుకడాన్ని పరిశీలిస్తే, కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో అడుగిడకముందే సక్సెసయ్యారంటున్నారు. కేసీఆర్ థర్డ్‌ఫ్రంట్ ప్రకటన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, నేతలు ఆయన మద్దతు పలుకగా, కేసీఆర్ ప్రధాని కావాలని కోరుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీఆర్‌ఎస్ శ్రేణులు, అడుగడుగునా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. గత నెల చివరివారంలో కరీంనగర్‌లో జరిగిన ప్రాంతీయ రైతు సమన్వయ సమితి సదస్సు తర్వాత తెలంగాణలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. కాంగ్రెస్, బీజేపీలను లక్ష్యంగా చేసుకుని రైతు సమన్వయసమితి సభ వేదికగా కేసీఆర్ చేసిన ఘాటైన విమర్శలే దానికి కారణం.70 ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో రెండు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు రైతుల అభివృద్ధికి చేసింది శూన్యమంటూ మండిపడ్డారు. రైతు సమన్వయ సమితి సభలో రైతుల గురించి మాట్లాడాల్సిన సీఎం కేసీఆర్ అటు కాంగ్రెస్, ఇటు బీజేపీలపై ఫైర్ అవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే రైతుల గురించి మాట్లాడుతూ ఆవేశానికి గురై జాతీయ పార్టీలను తిట్టిపోశారని తొలుత అందరూ భావించారు. కానీ కేసీఆర్ వ్యూహం ఏంటో రెండు రోజుల అనంతరం అందరికీ అర్ధమయింది. దేశంలో రాజకీయ ప్రత్యామ్నాయం కోసం తాను జాతీయ రాజకీయాల్లో అడుగిడనున్నట్లు గులాబీదళపతి చేసిన ప్రకటనను పరిశీలిస్తే, సెంటిమెంట్‌గానే కేసీఆర్ కరీంనగర్ వేదిగా జాతీయరాజకీయాల గురించి లీక్ ఇచ్చి ఉంటారని పార్టీ నేతలు, శ్రేణులు భావిస్తున్నాయి. జాతీయ రాజకీయాల్లోకి తన ఎంట్రీ గురించి కేసీఆర్ చేసిన ప్రకటనే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో ప్రధాన చర్చనీయాంశం అయ్యింది. కేసీఆర్ తన రాజకీయ వ్యూహాలన్నీ కరీంనగర్ కేంద్రంగా ప్రకటించడమే దీనికి కారణమని పార్టీ నేతలంటున్నారు. 2002లో టీఆర్‌ఎస్ పార్టీని స్థాపించిన ఆయన కరీంనగర్ కేంద్రంగానే తొలి సింహగర్జన సభని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్ర సాధనకి అంకురార్పణ చేశారు. ఆ తర్వాత మూడుసార్లు కరీంనగర్ ఎంపీగా ఉపఎన్నికలలో పోటీచేసి గెలిచారు. తద్వారా తెలంగాణ ఆకాంక్ష ఏ స్థాయిలో ఉందో హస్తిన పెద్దలకు తెలిసేలా చేశారు. 2009లో కరీంనగర్ కేంద్రంగా ఆమరణదీక్షని చేపట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియని చేపట్టేలా చేయగలిగారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రిగా పలు సంక్షేమ పథకాలను కరీంనగర్ కేంద్రంగా ప్రకటించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ వంటివి కరీంనగర్‌లోనే కేసీఆర్ ప్రకటించారు. వాటితో పాటు రైతు సమన్వయ సమితిలో రైతు బీమా పథకాన్ని కూడా కరీంనగర్ కేంద్రంగానే కేసీఆర్ ప్రవేశపెట్టారు. పైగా ఇదే సభలో తన జాతీయ రాజకీయాల ఎంట్రీ గురించి లీక్‌లిచ్చారు.

పురుషులతో సమానమైన అవకాశాలు మహిళలకు రావడం లేదు

బాలకార్మికుల ఉద్యమకారిణి ప్రొ. శాంతసిన్హా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే మహిళల సంక్షేమానికి, అభివృద్ధి తగిన చట్టాలు వచ్చాయని, ఇంకా మహిళలను పురుషులతో సమానమైన హక్కులు, అవకాశాలు రావడం లేదని మెగెససె అవార్డు గ్రహీత, బాల కార్మిక నిర్మూలణ ఉద్యమ కారిణి ప్రొ. శాంతా సిన్హా అన్నారు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈకార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ళ శారద అధ్యక్షత వహించారు. మహిళలకు సమాజంలో సమానత్వం రావాలంటే, ఈ సమాజంలో పితృస్వామ్యం వ్యవస్థ పోవాలన్నారు. అప్పుడే మహిళలకు, పురుషులకు సరైన సమానత్వం అభిస్తుందని శాంతసిన్హా అభిప్రాయపడ్డారు. నేరేళ్ళ శారద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మహిళలను అన్ని రకాలుగా గౌరవిస్తుందన్నారు. మిగతా పార్టీలు మహిళల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నాయన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు సాధికారిత దిశగాకాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. టిఆర్ ఎస్ పార్టీలో మహిళలకు గౌరవం లేదన్న ఆమె, కనీసం ఒక్క మహిళలను కూడా మంత్రివర్గంలోకి తీసుకోకపోవడం చూస్తే, ఆపార్టీకి మహిళల పట్ల ఉన్న గౌరవం అర్ధమవుతుందన్నారు.


హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు



హైదరాబాద్,సూర్యప్రతినిధి: పెళ్లిళ్ల రద్దీ ఎక్కువుగా ఉండటంతో ఆదివారం నరసాపురం నుంచి హైద్రాబాద్‌కు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతున్నారు. రాత్రి 7.30కు ఈ రైలు బయలుదేరనుంది. విజయవాడ, వరంగల్ మీదుగా ఉదయం 6.30 గంటలకు హైద్రాబాద్ చేరుకుంటుంది. 16 కోచ్‌లతోనడిచే ఈ ఎక్స్‌ప్రెస్‌లో ఇప్పటికే టిక్కెట్‌లు నిండుకున్నాయి. పశ్చిమగోదావరి జిల్లా నుంచి ధర్మ వరానికి ప్రవేశపెట్టిన కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం సాయంత్రం పట్టాలెక్కనుంది. ఇప్పటి వరకు తిరుపతి వరకు నడుస్తున్న నరసాపురం- మచిలీపట్నం- తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం వరకు పొడిగించారు. దీనివల్ల పుటపర్తికి వెళ్లే ప్రయాణి కుల ఇక్కట్లకు చెక్ పడనున్నాయి.ఈ కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 5.20 గంటలకు నరసాపురం నుంచి బయలు దేరుతుంది. గతంలో మాదిరిగానే తిరుపతికి తెల్లవారు జామున 4.30 గంటలకు చేరుకుంటుంది. అక్కడ నుంచి 4.45 గంటలకు బయలుదేరి ఉదయం 10.30కు ధర్మవరం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1.15 గంటలకు ధర్మవరంలో బయలు దేరి సాయంత్రం 7.00 గంటలకు తిరుపతి వస్తుంది. 7.10కి తిరుపతిలో బయలుదేరి ఉదయం 6గంటలకు నరసాపురం చేరుకుంటుంది. తిరుపతి నుంచి ఈ కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు పాకాల, మదనపల్లి, కదిరి, ముదుగుప్ప మీదుగా ధర్మవరం వెళుతుంది. ఇక కొత్త ఎక్స్‌ప్రెస్‌తో పుట్ట పర్తి వెళ్లే ప్రయాణికులకు కష్టాలు తప్పాయి. ఇప్పటి వరకు పుట్టపర్తి వెళ్లాలంటే విజయవాడ లేదా గుడివాడ వెళ్లి రైలెక్కాల్సి వచ్చేది. ఒక్కొక్క సారి టిక్కెట్లు దొరికేవికావు. ఇక నుంచి అ కష్టాలు తప్పాయి. ఈ రైల్లో వచ్చే ప్రయాణికుల కోసం ధర్మవరం నుంచి ఆర్టీసీ పుటపర్తి వరకు లింక్ బస్సుల్ని నడుపుతోంది.

ట్రిపుల్ ఐటీలను ప్రతినెల సందర్శిస్తా

మంత్రి గంటా శ్రీనివాసరావు



మచిలీపట్నం,సూర్యబ్యూరో: రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీలను ప్రతి నెలకోమారు సందర్శిస్తానని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కృష్ణా జిల్లా నూజివీడులోగల ట్రిపుల్ ఐటీని మంత్రి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్, భోజనం, తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యల తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం : మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్: మాతా శిశు మరణాలను పేదలకు ఆర్ధిక బారాలను తొలగించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిహెసీలను అభివృద్ధి చేయడమే కాకుండా గర్భిని మహిళలకు కేసీఆర్ కిట్ ద్వారా ఆర్ధిక ప్రయోజనాలను కల్పిస్తుందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రెండో విడత పల్స్ పోలీయో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం ఆసుపత్రుల మీద విస్వసాన్ని కల్పించేందుకు పిహెచ్‌సీలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. కేసీఆర్‌కిట్, అమ్మఒడి పతకాల ద్వారా 16వేల 339 మంది మహిళలకు నాలుగు విడుతలలో రూ. 5కోట్ల 95 లక్షల 85వేలు అందించడం జరిగిందని వివరించారు. ఆరోగ్య తెలంగాణ సాదించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్, జిల్లా వైద్యదికారి తండు మురళిమోహన్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ బి. కళావతి, కౌన్సిలర్ గండూరి పావని, జిల్లా గ్రందాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, వైద్య విస్తరణ అధికారి సుదర్శన్, డాక్టర్లు సంపత్‌కుమార్, ఝాన్సి, రాంమూర్తి, సూపర్వైసర్లు బి. సైదులు, వెంకన్ననాయక్ , నాయకులు గండూరి ప్రకాష్, గండూరి కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాబాయ్ అచ్చెన్నతో విభేదాలు లేవు బాబాయ్ నాకు ఎంతో సహకారం అందిస్తారు

ఎంపీ రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం,సూర్యప్రతినిధి: తన బాబాయ్, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడుతో తనకు విభేదాలు ఉన్నాయనే వార్తలను ఎంపీ రామ్మోహన్ నాయుడు ఖండించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ పుకార్లను లోకల్ గా మీడియానే పుట్టించిందని ఆయన అన్నారు. టీడీపీ కార్యకర్తలు కానీ, జిల్లా ప్రజలు కానీ, తనకు సన్నిహితంగా ఉన్నవారు కానీ ఈ వార్తలను నమ్మరని చెప్పారు. వాస్తవానికి తన బాబాయ్ తనకు ఎంతో సహకారం అందిస్తారని తెలిపారు. తనను ఎంపీగా వెళ్లమని చెప్పింది బాబాయేనని చెప్పారు. నీవు యువకుడివి, భయపడకుండా నిర్ణయాలు తీసుకోమని బాబాయ్ చెబుతుంటారని అన్నారు.

హద్దుమీరితే రౌడీషీటర్లకు నగర బహిష్కరణే

విజయవాడ వెస్ట్ జోన్ ఎసిపి హెచ్చరిక



విజయవాడ, సూర్య బ్యూరో : నేరస్తుల ఏరివేతలో, రౌడీషీటర్ల అణచివేతలో నగర పోలీసు కమీషనర్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని హద్దుమీరిన రౌడీ షీటర్లకు నగర బహిష్కరణ తప్పదని వెస్ట్‌జోన్ ఎసిపి జి.రామకృష్ణ హెచ్చరించారు. ఆదివారం జరిగిన కొత్తపేట పోలీసుస్టేషన్‌లో జరిగిన రౌడీషీటర్ల కౌన్సిలింగ్‌లో ఆయన పై విధంగా హెచ్చరించారు. రౌడీషీటర్లపై పోలీసుల నిఘా నేత్రం నిత్యం వెంటాడుతుందన్నారు. నేరస్వభావానికి, రౌడీయిజానికి స్వస్తి పలకాలని శాంతి యుతం జీవనం అవర్చుకోవాలని సూచించారు. అరాచకాలు సృషిస్తున్న రౌడీషీటర్లను ఉపేక్షించేది లేదన్నారు. తమ పరిధిలో ప్రతి ఒక్క రౌడీ షీటర్ వివరాలను డిజిటలైజేషన్ ద్వారా గూగూల్ మ్యాప్‌లో వుంచుతామన్నారు. ఫోన్ నెంబర్, ఇంటి చిరునామా, లాటిట్యూడ్గ అండ్గ ల్యాంగ్‌ట్యూడ్గ ప్రాసెస్‌లో వారి వివరాలను పదిలపరచడం జరుగుతుందన్నారు. నిరంతరాయంగా 24గంటలు రౌడీ షీటర్లపై నిఘానేత్రం వెంటాడుతుందన్నారు. సమాజంలోని చెడు నడతకలిగిన వారి వివరాలు అందిస్తూ రౌడీషీటర్లు మంచిమార్గంలో నడవాలని సూచించారు. డిసెంబర్ నాటికి సత్‌ప్రవర్తన కలిగిన వ్యక్తుల రౌడీషీట్లు తొలగించే విధంగా పోలీసు ఉన్నతాధికారులు ఆలోచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సీఐ జె.మురళీకృష్ణ, ఎస్ఐ లక్ష్మీనరసింహమూర్తి సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఎస్ఐ లక్ష్మీనరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రతి రౌడీషీటర్‌ను 8 యాంగిల్స్‌లో ఫొటోలు తీసి డిజిటలైజేషన్ కార్యక్రమం జరుగుతోంది.

నిండు జీవితానికి రెండు చుక్కలు


- చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు పోలియో చుక్కలు తప్పని సరి
- రెండో విడత 'పల్స్ పోలియో'ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి శిద్ధా



ఒంగోలు, మేజర్‌న్యూస్: చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి శిద్ధా రాఘవ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో మంత్రి చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నపిల్ల ఆరోగ్యం కాపాడే మంచి కార్యక్రమమన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించి పోలియో బారినర పడకుండా సంరక్షించాల్సిన బాధ్యత ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులపై ఉందన్నారు. జిల్లాలో 3.54 లక్షల మంది 5 సంవత్సరాల్లో పిల్లలు ఉన్నట్లు అంచనా వేశామని, వారందరికి పోలియో చుక్కలు వేయడానికి 2,402 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రయాణంలో ఉన్న వారి కోసం సంచార బృందాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం సజావుగా నడిచేందు కోసం 10,543 మంది అధికారులు, సిబ్బంది నియమించామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైద్య రంగంలో పెను మార్పులు, సంస్కరణలు చేపడుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టార న్నారు. ఇందు కోసం వేలాది కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, ఎన్‌టీఆర్ బీబి కిట్స్, మహా ప్రస్థానం, ఎన్‌టీఆర్ వైద్య సేవలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా కోట్లాది పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతోందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా ఎన్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమానికి అన్నీ ఏర్పాట్లు చేశామని, 5 లక్షల వాక్సిన్లు సిద్దంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు విజయ లక్ష్మి, జిల్లా టీకాల అధికారి డా నిర్మల, పలువురు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

నిరుద్యోగ జేఏసీ డిమాండ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వంలోని వివిధ శాఖలల్లో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే విధంగా ఒత్తిడి పెంచాలని విద్యార్థి, నిరుద్యోగ, యువజన సంఘాల సమాఖ్య నిర్ణయించింది. పార్టీలకతీతంగా ఐక్య ఉద్యమాన్ని చేపట్టి ప్రభుత్వానికి నిరసన సెగ తగిలేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఆదివారం బీసీ భవన్‌లో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ, తెలంగాణ నిరుద్యోగ సంఘర్షణ సమితి, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ యూనివర్శిటీకి చెందిన విద్యార్థి సంఘాల నేతలు నిరుద్యోగ సమస్యపై ఉద్యమ ఎజెండాపై చర్చించారు. నేటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వాన్ని నిలదీయాలని బీసీ ఉద్యమ నేత, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్యకు విజ్ఞప్తి చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. ఉద్యోగాల భర్తీపై ఇటు రాష్ట్రం-అటు కేంద్రప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 40వేల గ్రూప్ సర్వీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ శాఖలలో ఇంజనీరింగ్, జూనియర్, డిగ్రీ, ఎయిడెడ్, యూనివర్శిటీ కాలేజీలల్లో పదివేలకు పైగా లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం దాదాపు 40వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే...అందులో కేవలం 8వేల పై చిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం బాధాకరమని చెప్పారు. కొత్తగా ఏర్పాటైన 21 జిల్లాలు, 25 డివిజన్లు, 125మండలాలలోని ప్రభుత్వ కార్యాలయాలల్లో ఉద్యోగులు, సిబ్బంది లేక ప్రభుత్వ పథకాల అమలలో తీవ్ర జాప్యం ఏర్పడుతుందని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలల్లో 14లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల భర్తీకై ప్రధాని నరేంద్రమోదీని కలువాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, డా.ర్యాగ అరుణ్, నీల వెంకటేశ్, సంజయ్, రవీందర్ రెడ్డి, కె.నర్సింహగౌడ్, మదుసూధన్, భూపేష్ సాగర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య పోటీ తీవ్రం

- రానున్న ఎన్నికల్లో టికెట్ల కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు
- పలు నియోజకవర్గాల్లో బహు నాయకత్వం
- ఎవరికీ వారే తమదే టికెట్ అంటూ ధీమా
- కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు దాదాపు ఖరారు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాలలో రానున్నా ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెటు దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే నేతలు తీవ్ర పోటీ నెలకొంది. ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి శ్రీరాంచంద్రారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి గండ్రత్ సుజాత, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి భార్గవ్ దేశ్‌పాండేలు టికెట్‌లు ఆశిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మున్నూరు కాపు ఓట్లు కీలకంగా ఉండగా, టీఆర్‌ఎస్ నుంచి జోగు రామన్న పోటీలో ఉంటే అదే సామాజిక వర్గానికి చెందిన గండ్రత్ సుజాత తనకే టికెట్ లభిస్తుందని భావిస్తున్నారు. మాజీ మంత్రి శ్రీరాంచంద్రారెడ్డి టికెట్‌పై ఆశలు పెట్టుకొని నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయితే ఆయన వయసే అడ్డంకిగా మారనుందని పార్టీ నేతలు అంటున్నారు . యువ నాయకుడైన భార్గవ్ దేశ్‌పాండే గత ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి పోటీ చేసి మూడో స్థానానికి పరిమితమయ్యాడు. మరోసారి ఆయన టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి అనిల్ జాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. గతేడాది వరకు బోథ్ నియోజకవర్గంలో ఆయన పరిస్థితికి డోకా లేకున్న ఇటీవల కాలంలో ఆదివాసీ ఉద్యమంతో జోరు పెంచిన మాజీ ఎమ్మెల్యే సోయం బాపురావు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరడంతో పోటీ ఏర్పడింది. అధిష్టానం ఆశీస్సులతోనే సోయం కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రచారం జరుగుతోంది. ఖానాపూర్ నియోజకవర్గం నుంచి భరత్ చౌహాన్, హరినాయక్‌లు టికెట్ ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి హరినాయక్ పోటీ చేసినప్పటికి ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో దిగెందుకు ప్రస్తుత నియోజకవర్గ ఇన్‌చార్జి ఆజ్మీరా హరినాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భరత్ చౌహన్‌లు తమ ప్రయత్నాలు మమ్మురం చేశారు. అయితే రాథోడ్ రమేశ్ టీఆర్‌ఎస్‌లో చేరక ముందు కేసీఆర్ సేవాదళ్ అధ్యక్షురాలుగా చారులత ప్రజల ముందుకు వచ్చి టీఆర్‌ఎస్ నుంచి టికెట్ అశించారు. అయితే ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో చారులత కూడా కాంగ్రెస్ టిక్కెట్ అశిస్తున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి టిక్కెట్‌ను ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అధికారిగా కొనసాగుతున్న రాంకిషన్ నాయక్ ప్రయత్నాలు చేస్తున్నారు. బెల్లంపల్లి కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, మున్సిపల్ కౌన్సెలర్ రొడ్డ శారద, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.దుర్గాభవానీ టిక్కెట్ ఆశిస్తున్నవారిలో ఉన్నారు. భవిష్యత్తులో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు ఉంటే ఈసారి కూడా బెల్లంపల్లి స్థానాన్ని వదిలేసే అవకాశాలు లేకపోలేదు. మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. టికెట్టు విషయంలో ఈయన సోదరుడు బోస్లే మోహన్‌రావుపటేల్ ఈసారి పోటీచేస్తారని అంతా అనుకుంటున్నారు. టికెట్టు ఇద్దరిలో ఎవరికి వస్తుందో తెలియడంలేదు. ఆయనకు వరుసకు సోదరుడైన పవార్ రామారావుపటేల్ సైతం కాంగ్రెస్‌పార్టీలో చురుకైన పాత్రపోషిస్తున్నారు. అనసూయపవార్ ట్రస్ట్‌పేరిట సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. భైంసాలో రాధమ్మ భోజనాలయంలో రూ.10కే భోజనం, ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ అందిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో కిసాన్ సందేశ్‌యాత్రను కూడా ప్రారంభిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావుపటేల్, అనసూయపవార్ ట్రస్టు చైర్మన్ పవార్ రామారావుపటేల్‌లు పోటాపోటీగా కాంగ్రెస్ అధిష్టానంలో నాయకులను కలుస్తున్నారు.నిర్మల్‌లో మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతన్నారు. ఆయనకు ఇక్కడ ఎలాంటి అడ్డంకులు లేవు. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ టిక్కెట్టు ఆశించేవారు కూడా లేరు. ఆసిఫాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆదివాసీ ఉద్యమంతో మరోసారి వెలుగులోకి వచ్చారు. ఆదివాసీ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తం చేయడంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే సోయం బాబూరావుతో పాటు ఆత్రం సక్కు పాత్ర కూడా మరువలేనిది. మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు గత మూడేళ్లుగా తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్‌రెడ్డి కాంగ్రెస్ టిక్కెట్టు ఆశిస్తున్నా, ప్రేంసాగర్‌రావే ప్రత్యామ్నాయం అనే రీతిలో నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడుతున్నారు. అరవింద్‌రెడ్డి టీఆర్‌ఎస్‌లోకి వెళతారనే ప్రచారం నేపథ్యంలో ప్రేంసాగర్‌రావుకు కాంగ్రెస్‌లో ఎదురులేని పరిస్థితి నెలకొంది. చెన్నూరులో టీడీపీ నుంచి వలస వచ్చిన మాజీ మంత్రి బోడ జనార్ధన్ ఇక్కడ కాంగ్రెస్‌కు పెద్ద దిక్కయ్యారు. సిర్పూరులో రావి శ్రీనివాస్ టీడీపీ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేశారు. ఈసారి కాగ్రెస్ నుంచి సిర్పూరు సీటు నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు.

పదవులు కాదు... ప్రజా ప్రయోజనాలే ముఖ్యం

- కేంద్ర పదవుల రాజీనామాలపై కూడా విమర్శలా ?
- ప్రజా శ్రేయస్సును విస్మరించిన పార్టీగా వైసిపి

అమరావతి, సూర్యప్రతినిధి : రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా తెలుగు దేశం పార్టీ కేంద్ర పదవులకు రాజీనామా చేసి బయటకు వస్తే రాజకీయ ప్రయోజనాల కోసం, కేసుల మాఫీ కోసం బీజేపితో ఎప్పుడు జతకడదామా అ య్యైకాపా నాయకులు ఎదురు చూస్తున్నారని మంత్రి శిద్ధా రాఘవరావు ఆరోపించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుతో వైకాపా నాయకులు చెలగాటమాడుతున్నారని మంత్రి ఒక ప్రకటనలో విమర్శించారు. హోదాపై వైకాపా నాయకులు రోజుకో విధంగా మాట్లాడుతున్నారని అల్నేరు. హోదా ఇస్తే బీజేపికి మద్దతు అన్నారు. హోదా ఇస్తే ఏ పార్టీకైనా మద్దతన్నారు. ఇప్పుడేమో బీజేపినే హోదా ఇస్తుంది అని పార్టీకే మద్దతంటున్నారు. ఒక వైకాపా నాయకులు కాంగ్రెస్ కంటే బీజేపినే నమ్ముతాం, బీజేపినే హోదా ఇస్తుందని మాట్లాడారు. దీని వెనుక ఆంతర్యమేమిటని మంత్రి ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం ఎన్ ఫోర్స్ మెంట్ డైరేక్టరేట్ అథారిటి జగన్ అక్రమ ఆస్తులకు సంబంధించి రూ 34 కోట్ల అటాచ్‌మెంటును వెనుక్కి తీసుకోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుందన్నారు. దీన్ని బట్టి చూస్తే వైకాపా నాయకులు బీజేపితో లాపాయికారి ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. తమ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం కృషి చేస్తుంటే, వైకాపా మాత్రం 365 రోజులు, 24/7 రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా పని చేస్తుందని మంత్రి దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి 29 సార్లు ఢిల్లీ వెళ్లారు. వెళ్లిన ప్రతీ సారి ప్రత్యేక హోదా, పారిశ్రామిక ప్రోత్సహకాల గురించి డిమాండ్ చేశారన్నారు. ప్రత్యేక హోదా కోసం రెండేళ్ల క్రితం రాజీనామాలు చేస్తామన్న వైకాపా ఎంపీలు ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. మాకు పదవులు కాదు ప్రజా ప్రయోజనాలే ముఖ్యమంత్రి ఢిల్లీ వేదికగా ఎలుగెత్తి చాటామని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.



సీట్ల కోసం పోటాపోటీ

- రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ
- విభేదాల నేపథ్యంలో విశాఖ జిల్లాలో మూడు నియోజకవర్గాలపై అందరి దృష్టి
- గత ఎన్నికల్లో విశాఖ లోక్‌సభ స్థానం, నార్త్, పాడేరు బీజేపీకి
- తాజా పరిణామాల నేపథ్యంలో ఆ స్థానాలపై నేతల చూపు
- నేతల్లో ఎవరి వ్యూహం వారిది
- పొత్తు వికటిస్తే సొంతంగా బరిలోకి దిగేందుకు సన్నాహాలు
- విశాఖలో మారనున్న రాజకీయ సమీకరణాలు


(విశాఖపట్నం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): విశాఖ జిల్లా రాజకీయం మారుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలుగుదేశం మంత్రులు వైదొలగిన తరువాత సరికొత్త పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రభుత్వం నుంచి మాత్రమే వైదొలిగామని, ఎన్‌డీఏలో ఇంకా కొనసాగుతున్నామని తెలుగుదేశం పార్టీ చెబుతున్నా ప్రస్తుతం ఇరుపార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్ర, రాష్ట్రాల్లో రాజకీయ భవిష్యత్తు కోసం ఎవరికి వారు వ్యూహాలు రచించుకుంటున్నారు. ఆ ప్రభావం జిల్లాపైనా స్పష్టంగా కనిపిస్తోంది. మొన్నటివరకు 2019 ఎన్నికల్లోను తెలుగుదేశంతోనే కలిసి పనిచేస్తామని చెప్పిన బీజేపీ నేతలు ఇప్పుడు ఆ మాటలు చెప్పడానికి సాహసించలేకపోతున్నారు. ఉప్పు, నిప్పులా మారిన రెండు పార్టీలు పూర్తిగా తెగతెంపులు చేసుకునే స్థితికి వచ్చేశాయని ప్రజల్లో చర్చ జరుగుతోంది. బీజేపీ కోర్ కమిటీ ఆదివారం విజయవాడలో సమావేశమైంది. అందులో దేనిపై చర్చించారో, తదుపరి కార్యాచరణ ప్రణాళిక ఎలా ఉండనుందనేది ఆసక్తికరంగా మారింది. బీజేపీ, టీడీపీల మధ్య విభేదాలు ఇలాగే కొనసాగితే జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారిపోతాయి. 2014 ఎన్నికల్లో మిత్రపక్షమైన బీజేపీకి తెలుగుదేశం పార్టీ జిల్లాలో ఒక లోక్‌సభ (విశాఖపట్నం) సీటు, రెండు అసెంబ్లీ (విశాఖ ఉత్తరం, పాడేరు) సీట్లు కేటాయించింది. వాటిలో రెండింటిని బీజేపీ గెలుచుకుంది. పాడేరు అసెంబ్లీ స్థానానికి పోటీచేసిన లోకుల గాంధీ ఓడిపోయారు. ఈ నేపథ్యంలో బీజేపీతో తెగదెంపులు చేసుకుంటే 2019 ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ ఈ మూడు స్థానాలకు తమ అభ్యర్థులను రంగంలోకి దించాల్సి ఉంటుంది. ప్రధానంగా విశాఖ ఎంపీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ ఎవరిని పోటీలో దింపుతుందనేది నగరంలో చర్చనీయాంశంగా మారింది. ఎంపీలుగా పోటీ చేయడానికి ప్రస్తుతం పార్టీలో ఎవరూ సుముఖంగా లేరు. గీతం కళాశాల అధ్యక్షులు ఎంవీవీఎస్ మూర్తి గతంలో ఎంపీగా పోటీ చేసి రెండుసార్లు గెలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇక ప్రస్తుత గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన పురంధేశ్వరి విజయం సాధించారు. ఆ తరువాత కాలంలో పల్లా శ్రీనివాస్ తెలుగుదేశంలో



చేరి గాజువాక ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తగిన అభ్యర్థి అని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. లేదంటే పార్టీలో సీనియర్ నేత, మంత్రి గంటా శ్రీనివాసరావును బరిలో దించే అవకాశాలు కూడా వున్నాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆయన తన వారసుడిగా కుమారుడు రవితేజను రాజకీయాల్లోకి తీసుకువచ్చే యోచనలో ఉన్నారు. పార్టీ అధిష్ఠానం అంగీకరిస్తే ఎంపీగా తాను ఢిల్లీకి వెళ్లి, ఎమ్మెల్యేగా కుమారుడిని బరిలో దించాలనే ఆలోచనలో వున్నట్టు సమాచారం. వీరెవరూ ముందుకు రాకపోతే ఎన్నికల సమయానికి వేరొకరిని పార్టీ రంగంలోకి దింపే అవకాశం ఉంది. ఇక విశాఖ ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్‌రాజు ఉన్నారు. అక్కడ టీడీపీకి సరైన నాయకత్వం లేదు. అక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకుంటున్న వారిలో మాజీ కార్పొరేటర్ ముత్యాలనాయుడు, దువ్వారపు రామారావు తదితరులు ఉన్నారు. అయితే ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఇక్కడి నుంచి పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నారని సమాచారం.

జేపీ, టీడీపీ బంధం పవన్, రేణూ దేశాయ్ బంధం వంటిది


టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి



విజయవాడ, సూర్య ప్రతినిధి : ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టినట్టు చెప్పే ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ఆదివారం ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయనను టీడీపీ, బీజేపీ అనుబంధం గురించి ప్రశ్నించారు. టీడీపీ, బీజేపీ అనుబంధం పవన్ కల్యాణ్, రేణూ దేశాయ్ మధ్యల ఉన్న అనుబంధం లాంటిది. వారు విడాకులు తీసుకున్నప్పటికీ పిల్లల భవిష్యత్ కోసం అప్పుడప్పుడూ కలుస్తూ ఉంటారు. బీజేపీతో టీడీపీ అనుబంధం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనం కోసమే అని జేసీ సమాధానం చెప్పారు. అయితే మోడీకి పార్లమెంట్‌లో సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ ఏపీ పట్ల కనికరం చూపించడం లేదని ఆయన అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయమై కేంద్రంతో విభేదించిన టీడీపీ నేతలు అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాగా టీడీపీ ఇంకా ఎన్డీయే భాగస్వామిగానే కొనసాగుతోంది. అయినప్పటికీ క్రితంతో పోల్చుకుంటే ప్రస్తుతం టీడీపీ, బీజేపీ మధ్య అసహజ వాతావరణమే ఉందని చెప్పుకోవాలి.

జగన్ వినకపోవడం వల్లే వైసీపీ నుంచి బయటకు

ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆది నారాయణ రెడ్డి



కర్నూలు, సూర్య ప్రతినిధి : భూమా దంపతులు, తాను ఏ విషయం చెప్పినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వినక పోవడం వల్లే వైసీపీ నుంచి బయటికి వచ్చామని ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆళ్లగడ్డలో మాజీ ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకల్లో మంత్రులు ఆది నారాయణ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యే మణిగాంధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగన్‌ను తాము నెత్తిన పెట్టుకుని పూజించాలనుకుంటే ఆయన మమ్మల్ని కాలుతో తన్ని బయటకు పంపించారని అన్నారు. అదే మాదిరిగా నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్‌ను మేము కూడా తన్ని పంపించామని మంత్రి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ వర్గ కక్షల్లో భూమా కుటుంబం నలిగినా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని మంత్రి కాల్వ శ్రీనివాసులు కొనియాడారు. మంత్రి భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఏనాడూ తనను ఏడ్పించలేదని, కానీ కొందరు నంద్యాల ఉప ఎన్నికల సమయంలో తనను ఏడ్పించే ప్రయత్నం చేశారని అన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి వీర్రాజుకు లేదు

పిఠాపురం ఎమ్మెల్యే వర్మ



కాకినాడ, సూర్య ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని విమర్శించే స్థాయి సోము వీర్రాజుకు లేదని పిఠాపురం ఎమ్మెల్యే వర్మ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. అలాగే విభజన చట్టం హామీలపై చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. కాగా పదేపదే సీఎంను విమర్శించే సోము వీర్రాజు తాను ప్రాతినిధ్యం వహించే ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని వర్మ డిమాండ్ చేశారు.

తీరనున్న నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల వెతలు



నూజివీడు, సూర్య ప్రతినిధి : కృష్ణా జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల కరెంట్ కష్టాలు తొలగించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల క్రితం చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను తెప్పించి అమర్చే పనులు వడివడిగా జరుగుతున్నాయి. ఈ నెల 9న ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తుకు గురికావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వెంకటదాసు తెలిపారు. సాయంత్రంలోగా సరఫరా సాధారణ స్థితికి చేరేలా పనులు జరుగుతున్నాయని చెప్పారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యుత్తు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు వచ్చిన వార్తలపై ప్రభుత్వం స్పందించింది. రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది నుంచి ట్రిపుల్ ఐటీ అధికారులకు వరుస ఫోన్లు వెళ్తుండడంతో విద్యుత్ సరఫరా అంతరాయానికి గల కారణాలు, తీసుకుంటున్న చర్యలను ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వెంకటదాసు వారికి వివరించారు. దీనిపై తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, సిబ్బంది నివాస గృహాలకు వెళ్తోన్న సరఫరాను సైతం మళ్లించామని, జనరేటర్ల సహాయంతో తరగతులు జరువుతున్నామని తెలిపారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని చెప్పారు. 8 వేల ఐదు వందల మంది విద్యార్థులతో పాటు సిబ్బంది నివాసం ఉంటున్నందున తక్షణ చర్యలకు ఉపక్రమించినట్లు తెలిపారు. విద్యార్థుల పరీక్షల సమయం సమీపిస్తోన్న దృష్ట్యా మున్ముందు ఈ తరహా ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని ట్రిపుల్ ఐటీ అధికారులను మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశించారు.

పాత్రికేయులకు గృహ వసతి కోసం 26న చలో విజయవాడ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

అమరావతి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని పాత్రికేయులందరికీ గృహ వసతి కల్పిస్తామన్న హామీ అమలుపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) కోరింది. ఈ డిమాండ్‌పై మార్చి 26న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించాలని ఫెడరేషన్ కార్యవర్గం నిర్ణయించింది. కాకినాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మార్చి 26న నిర్వహించనున్న ఫెడరేషన్ పదేళ్ల పండుగ ప్రారంభ వేడుక, పాత్రికేయులకు అక్రిడిటేషన్లు, సంక్షేమ నిధి తదితర అంశాలపై చర్చించినట్లు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకూ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీని తక్షణమే పునర్‌వ్యవస్థీకరించాలని, ఈ నిధికి రూ. 100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టులకు పింఛను ఇచ్చేందుకు వీలుగా అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని నియమించాలని కార్యవర్గం కోరిందని పేర్కొన్నారు.

దద్దరిల్లిన ధర్మకర్తల మండలి సమావేశం

- అవినీతి అక్రమాలపై నిలదీసిన సభ్యులు
- ప్రచారాలు,ప్రకటనల పేరుతో లక్షలు దోచేస్తున్నారంటూ మండిపాటు?
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు సిద్ధమైన అధికారులు



అన్నవరం,మేజర్‌న్యూస్: ఏటా వందల కోట్ల ఆదాయం కలిగిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని సన్నిధిలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై దర్మకర్తల మండలి సభ్యులు తీవ్రంగా ధ్వజమెత్తారు. సత్యదేవుని సొమ్మును మంచినీళ్లలా ఖర్చు పెడుతూ అందుకు సంబంధించిన లెక్కలన్నీ తప్పుడుగా చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. వందల్లో ఖర్చు అయ్యే లెక్కలను వేలల్లో చూపెడుతూ, వేలల్లో ఖర్చు అయ్యే లెక్కలను లక్షల్లో చూపెడుతూ సత్యదేవుని ఖజానాకు గండి కొట్టి తమ ఖజానాలను నింపుకుంటున్నారంటూ వస్తున్న ఆరోపణలపై సభ్యులు యడ్ల బేతాళుడు పలువురు అధికారులను నిలదీశారు. ఇందుకు సంబంధించిన అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో అడ్డంగా దొరికిపోయారు. దేవస్థానం కొండపై ఆదివారం ఉదయం దర్మకర్తల మండలి సమావేశం ఛైర్మన్ ఐవీ రోహిత్ అధ్యక్షతన జరిగింది. దేవస్థానం పరిపాలనాసౌలభ్యం అందుకు అవసరమైన 25 అంశాలను ఈవో జితేంద్ర ప్రవేశపెట్టగా దర్మకర్తల మండలి సభ్యులు కొన్నింటిని ఆమోదించి మరి కొన్నింటిని వాయిదా వేశారు. ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవకతవకలు, అవినీతి వంటి వాటిపై పలువురు సభ్యులు మండిపడ్డారు. అభివృద్ధి పనులలో భాగంగా జరుగుతున్న పనులు నాణ్యత కలిగి ఉండడం లేదని కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తూ చిల్లరకు అలవాటు పడిపోయారని విమర్శించారు. అలాగే పనులు జరుగుతున్న సమయంలో ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదన్నారు. పనులకు అంచనాలు పెంచి బిల్లుల రూపంలో కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారంటూ సభ్యులు మండిపడ్డారు. దేవస్థానం నుంచి పద్మావతి హాస్పిటాలిటీ వారికి నెలకు రూ.31లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని అయినప్పటికీ పారిశుధ్యం పరంగా ఎన్నో పిర్యాదులు అందుతున్నాయని అందువల్ల వారితో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు. ముఖ్యంగా ప్రతీ ఏటా రూ.40లక్షల నుంచి రూ.50లక్షల వరకు ప్రకటనలు,ప్రచారాలు పేరు చెప్పి కమీషన్ల రూపంలో సత్యదేవుని సొమ్మును చాలా వరకు ప్రోటోకాల్ ముసుగులో ఉన్న ఓ అధికారి దోచేస్తున్నార న్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ అధికారిని సభ్యులందరూ నిలదీసే ప్రయత్నం చేయగా తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఆ అధికారి పత్రికలపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని దర్మకర్తల మండలి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. 2016-2017 సంవత్సరాలకు సంబంధించి ప్రకటనలు,ప్రచారాలు ద్వారా సుమారు రూ.90లక్షల వరకు ఖర్చు అయ్యిందంటూ(తప్పుడు)లెక్కలు చూపిస్తున్న అధికారులను సభ్యులు నిలదీశారు. బడ్జెట్‌లో ప్రకటనలు,ప్రచారాలు నిమిత్తం కేటాయించిన నిధులను ఏ రూపంలో ఖర్చుచేశారో చూపించాలంటూ అధికారిని నిలదీశారు. మళ్లీ సమావేశం జరిగే లోపు చర్చకు వచ్చిన అన్ని అంశాలకు సమాధానం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు పర్వత రాజబాబు,మట్టే సత్యప్రసాదు,నున్న రామచంద్రరావు,యనమల రాజేష్ ,సింగిలిదేవి సత్తిరాజు,కొత్త కొండబాబు,అవసరాల వీర్రాజు,చెల్లి శేషుకుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో పల్స్ పోలియో లాంఛనంగా ప్రారంభించిన తిరుమల జెఈవో



తిరుమల: మార్చి 11వ తారీఖున ఆదివారంనాడు దేశవ్యాప్తంగా నిర్వహించిన 24వ విడత పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా తిరుమలలో టిటిడి ఆధ్వర్యంలో సీనియర్ మెడికల్ అధికారి డా మురళీధర్‌తో కలిసి తిరుమల జెఈవో శ్రీ కె.ఎస్.శ్రీనివాసరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ తిరుమలలో 25 ప్రాంతాలలో పల్స్‌పోలియో కేద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 21 ప్రాంతాలలో భక్తులకు, 4 ప్రాంతాలలో స్థానికులకు, ఉద్యోగులకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 28వ తేదీ తిరుమలలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో దాదావు 7 వేల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు జరిగే పల్స్‌పోలియో కార్యక్రమంలో భక్తులు మరియు స్థానికులు 0 నుండి 5 సంవత్సరాల లోవు చిన్నారులకు విధిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన కోరారు. కాగా అశ్విని ఆసుపత్రి నేతృఎత్వంలో అశ్విని, జియన్‌సి, ఆర్‌టిసి బస్టాండ్, సిఆర్‌ఓ, పిఏసి 1 మరియు 2, ఎమ్‌బిసి-34, నూతన ఆర్‌టిసి బస్టాండ్, వైకుంఠం 1 మరియు 2, హెల్త్ ఆఫీసు, ఎటిసి, సుపథం, మేదరమిట్ట, వరాహస్వామి, రాంభగీఛ అతిధి గృహాలవద్ద, శ్రీవారి ఆలయం లోపల, వాహనమండపం, కల్యాణకట్ట, బాలాజీ నగర్‌లో రెండు కేంద్రాలు, టిటిడి ఉద్యోగుల డిస్పెన్సరి ఎస్.వి. హైస్కూల్, పాపావినాశనం చెంత పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయగా, అలిపిరి కాలిబాట చెంత ఒక్క మొబైల్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జెఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా నర్మద, కల్యాణకట్ట డిస్పెన్సరి సూపరింటెండెంట్ డా కుసుమకుమారి, ఇతర అధికారులు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.


రైల్వేజోన్‌పై త్వరలోనే సానుకూల నిర్ణాయం

ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు



విజయావాడ, సూర్య ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం రైల్వేజోన్‌పై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఎంపీ హరిబాబు స్పష్టం చేశారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు కేంద్రం కసరత్తు చేస్తోందన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రాలకు కేంద్రం 90 శాతం నిధులు ఇస్తోందని, హోదా లేకపోతే 60 శాతం ఇస్తోందని, తేడా 30 శాతం మాత్రమేనని హరిబాబు వివరించారు. విజయవాడలో బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించామని ఆయన చెప్పారు. ఏపీకి కేంద్రం అన్యాయం చేసిందన్న ఆరోపణల్లో వాస్తవంలేదని, ఏపీకి కేంద్రం ఏం చేయలేదనడం సరికాదన్నారు. మూడున్నరేళ్లలో 9 ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు నెలకొల్పామని, ఏపీకి ఇచ్చిన హామీలన్నీ కేంద్రం నెరవేరుస్తోందని హరిబాబు మరోసారి స్పష్టం చేశారు. 11 విద్యా సంస్థల్లో 9 సంస్థలను ప్రారంభించామని, విభజన చట్టాన్ని కేంద్రం అమలు చేస్తోందని, పదేళ్ళలో చేయాల్సినవి మూడున్నరేళ్ళలోనే చేశామన్నారు. కొందరు రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందనడం బాధాకరమని, కేంద్రం చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో లెక్కలతో సహ వివరిస్తామని హరిబాబు పేర్కొన్నారు.

బీజేపీలో సినీనటి కవిత చేరిక



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ప్రముఖ సినీ నటి, తెలుగుదేశం పార్టీ నాయకురాలు కవిత భారతీయ జనతా పార్టీలో ఆదివారం చేరారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కంభంపాటి హరిబాబు సమక్షంలో ఆమె బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాల స్ఫూర్తితో బీజేపీలో చేరానన్నారు. అలాగే తాను టీడీపీ నుంచి బయటకు రాలేదని, గెంటి వేయబడ్డానని కవిత అన్నారు. టీడీపీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడ్డానని, టీడీపీలో అనేక అవమానాలు ఎదుర్కొన్నానని, చంద్రబాబును తిడుతున్నవారికి పదవులిచ్చారని, పార్టీ కోసం పనిచేసినవారికి మొండిచేయి చూపారని కవిత పేర్కొన్నారు.

ఆళ్లగడ్డలో భూమా నాగిరెడ్డి తొలి వర్ధంతి



కర్నూలు, సూర్య ప్రతినిధి : భూమా నాగిరెడ్డి తొలి వర్ధంతి ఆదివారం కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డలో జరిగింది. ఈ సందర్భంగా భూమా శోభా నాగిరెడ్డి ఘాట్ వద్ద రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ, శాసనసభ్యులు భూమా బ్రహ్మానందా రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తుగ్గలి నాగేంద్ర, సోమిశెట్టి వెంకటేశ్వర్లుతోపాటు భూమా నాగిరెడ్డి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కేటాయింపుల పెంపు స్వాగతనీయం

సింహాద్రి కనకచార్యులు

విజయవాడ, మేజర్‌న్యూస్: విశ్వబ్రహ్మణులకు ఈ ఏడాది బడ్జెట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.50 కోట్లు కేటాయించడం సంతోషకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ సింహాద్రి కనకచార్యులు పేర్కొన్నారు. ప్రతి ఏడాది బడ్జెట్‌లో విశ్వబ్రహ్మణుల కోసం టీడీపీ సర్కార్ పెంచుతూ వస్తోందని ఆయన హర్షం ప్రకటించారు.

విభజన హామీల్లో మూడే పెండింగ్

- మూడేళ్లలో 9 జాతీయ సంస్థల ఏర్పాటు
- ఇతర రాష్ట్రాలతో చర్చించి విశాఖ రైల్వేజోన్
- ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు
- విజయవాడలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం



విజయవాడ, సూర్య ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఏమీ చేయలేదంటూ తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేస్తోందని భారతీయ జనతాపార్టీ ఏపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీజేపీ కోర్ కమిటీ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయాల్సిన సాయమంతా చేస్తోందని, విభజన చట్టంలోని పెండింగ్ హామీలను త్వరలోనే నెరవేరుస్తామన్నారు. బీజేపీ రాష్ట్రాన్ని మోసం చేసిందని కొందరు విమర్శించడం దారుణమని హరిబాబు అన్నారు. సమైఖ్య రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఒక్క జాతీయ సంస్థ కూడా లేదని, మూడేళ్లలో బీజేపీ ప్రభుత్వం 9 జాతీయ సంస్థలను ఏర్పాటు చేసిందని తెలిపారు. విభజన చట్టంలో పేర్కొన్న వాటిలో ఇంకా మూడు హామీలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో చర్చించిన అనంతరం విశాఖ రైల్వేజోన్ వస్తుందని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైందని తెలిపారు. బీజేపీ వల్లే రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి చెందిందని తాను ఆత్మవిశ్వాసంతో చెప్పగలనని హరిబాబు అన్నారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ కోర్ కమిటీ సమావేశమైంది. పార్టీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ ముఖ్యనేతలు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి పార్టీ సహ సంఘటన కార్యదర్శి సతీష్‌జీ హాజరయ్యారు. తెలుగుదేశంతో మైత్రీ బంధం విచ్ఛిన్నమైన నేపథ్యంలో భవిష్యత్తు కార్యాచరణపై నేతలు చర్చిస్తున్నారు. ఇకపై తెలుగుదేశం పార్టీతో, రాష్ట్రప్రభుత్వంతో ఎలా వ్యవహరించాలన్న దానిపై ఈ సమావేశంలో నిర్ణయించారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశంపైన నేతలు సమాలోచనలు చేశారు. సినీనటి కవిత ఈ సందర్భంగా బీజేపీలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చాలాకాలం పాటు కొనసాగిన కవిత గత మహానాడులో తనకు అవమానం జరిగిందని కొంతకాలంగా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు.

ఏంచేసింది రాష్ట్ర ప్రజలకు చెబుతాం : సోము వీర్రాజు

కొన్ని జిల్లాలకు బడ్జెట్ రాలేదని ఆ జిల్లా నేతలు చెబుతున్నారని, దేశం బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ రాలేదని చెప్పినట్లే కొన్ని జిల్లాలకు బడ్జెట్ రాలేదని చెబుతున్నారని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. ఎంపీ హరిబాబు ఆధ్వర్యంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఉర్దూ వర్సిటీకి ప్రభుత్వం రూ. 50 లక్షలు కూడా ఇవ్వలేదని, అది ఒక డిగ్రీ కాలేజీలో నడుస్తుందని, ఇలాంటి అనేకమైన విషయాలు సమావేశంలో చర్చిస్తామని చెప్పారు. కేంద్రం ఎంత ఇచ్చింది, ఏ మేరకు రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందీ వాస్తవాన్ని ప్రజలకు చెబుతామని ఆయన అన్నారు. ఈ సమావేశం టీడీపీని విమర్శించడానికి కాదని, బీజేపీ చేసిన అభివృద్ధిపై అని, అన్ని విషయాలు రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తామని సోము వీర్రాజు స్పష్టం చేశారు.

సౌర శక్తిపై ప్రచారానికి 'సూర్య' పుత్రులు



ఇంధన వనరులు, పారిశ్రామిక వ్యర్థాల కారణంగా ప్రపంచం కష్టాలను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో కోట్లాది మంది ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా వర్ధమాన దేశాలు ముందుకు సాగుతున్న వేళ, ప్రపంచమంతా ముక్త కంఠంతో ప్రతిన బూనితేనే మన భూమి సుస్థిరంగా ఉంటుంది. ఆర్థికం, పర్యావరణం, ఇంధనాల మధ్య సమన్వయ సాధనే మన భవిష్యత్‌ను నిర్వచిస్తోంది. ప్రపంచ దేశాలలో అనేక మంది ప్రజలకు నేటికీ విద్యుత్ సౌకర్యాన్ని అందుకోలేకపోతున్నారు. ఇందుకు స్వచ్ఛ ఇంధనం అందరికీ అందుబాటులో ఉండటకపోవటమే కారణం. అన్ని దేశాల విద్యుత్ అవసరాలను తీర్చేలా ప్రత్యామ్నాయం వైపు పరుగులు పెడుతున్నాయి. అందుబాటులో ఉన్న సూర్యుడినిని ఆధారం చేసుకుని ఇప్పటికే పలు దేశాలు విజయపథంలో సాగుతున్నాయి. పర్యావరణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఇంధనం కోసం ప్రపంచ మంతా సూర్యుడిపై ఆధారపడాల్సినవసం ఎంతైనా ఉందని, తద్వారా అపరిమితమైన ఆర్థిక అవకాశాలు పుట్టు కొస్తాయని దాదాపు అన్ని దేశాలూ గుర్తించాయి. ప్రపంచం కొత్త ఆర్థిక పునాదులకు సూర్యుడే ఆధారంగా దృష్టి సారించాయి.ఈ క్రమంలోనే అంతర్జాతీయ సౌర శక్తి కూటమి ఆవిర్భవించింది. వర్ధమాన దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలను, ప్రభుత్వాల ను, పరిశ్రమలను, ప్రయో గశాలలను, సంస్థలను ఒకచోటికి తీసుకువచ్చి, విజ్ఞానాన్ని, సరికొత్త అద్భుతాలను ప్రపంచానికి అందేలా చూడటమే ఈ సౌర కూటమి లక్ష్యం. ఈ సౌర శక్తి కూటమి తాజా సమావేశాలకు ఢిల్లీ వేదిక అయ్యింది.

ప్రాతన కాలం నుంచీ భారతీయ సంస్కృతిలో సూర్యుడు ఓ భాగంగా నిలచాడు. రుగ్వేదంలో చెప్పినట్లు జీవ, నిర్జీవ సకల చరాచరాల ఆత్మ సూర్యుడే. భారత్‌లో చాలా మంది దినచర్య సూర్యుడిని ప్రార్థించటంతోనే ఆరంభమవుతుంది. ప్రపంచంలోని వివిధ సమాజాలు, సంస్కృతులలో కూడా సూర్యుడికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ సౌరశక్తిని ప్రత్యామ్నాయ ఇంధనంగా గుర్తించిన ప్రపంచ దేశాలు దీనిని వాడుకునే క్రమంలో ఆయా దేశాలలో జరుగుతున్న ప్రయోగాల ఫలితాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకుని సంయుక్తంగా అభివృద్ధి చెందుకు మార్గాలను సుగమం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోని ప్రపంచ లోని అన్ని దేశాలను ఏకతాటిపైకి తెచ్చేందుకు భారత [illegible] ప్రయత్నాలతో భారత్ నేతృత్వంలో 2015లోఅంతర్జాతీయ [illegible] చింది. ఈ కూటమిలో 121 దేశాలు సభ్యత్వాన్ని [illegible] హరియా ణాలోని గుర్గావ్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయిం[illegible] ఇవ్వడం తో పాటు, రూ.175 కోట్లు వెచ్చించేందుకు [illegible] కార్యాలయ నిర్మాణానికి గత ఏడాది గురుగ్రామ్‌లో [illegible] కర్తవ్యమని, తద్వారానే వాతావరణ మార్పు సవాళ్లను ఎదు[illegible] నాటి నుంచి సేద్యంలో సౌర విద్యుత్తును విరివిగా విని[illegible]

కేంద్రీకరించిన ఈ సదస్సు నాలుగురోజు పాటు జరుగుతుంది.

భారత్‌లో అడుగులు...

అంతర్జాతీయ సౌరకూటమి ఏర్పాటుకు మునుపే భారత్ సౌరశక్తిని వాడుకునేందుకు వీలుగా [illegible]ంది. ఒక అంచనా ప్రకారం గత [illegible]

ఏపీలో భారీ పెట్టుబడులు

[illegible]

సౌరరంగంలో పరిశోధన, సృజనాత్మక ఆవిష్కరణల్లో ప్రపంచ దేశాలన్నీ పరస్పరం సహాయం చేసుకోవటం, ఒకరి పద్ధతులను మరొకరు, ఒకరి పరిజ్ఞానాన్ని మరొకరం ఇచ్చి వుచ్చుకోవటం అవశ్యం. శిక్షణలో, వ్యవస్థలు, సంస్థల ఏర్పాటులో సహకరించుకుంటూ, తగిన ప్రమాణాలను పెంచుకుంటూ పెట్టుబడులను పెంచి, సంయుక్త భాగస్వామ్యాలను, వినూత్న పెట్టుబడి యంత్రాంగాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. సంప్రదాయేతర ఇంధనం విషయంలో అంతర్జాతీయ యత్నాలతో అన్ని దేశాలు కలసి నడవటం ద్వారానే సూర్య పుత్రులుగా అద్భుత ఫలితాలను అందుకోగలం.

– ప్రధాని మోడీ

ప్రత్యామ్నాయ విద్యుత్తు సామర్థ్యం 92 గిగావాట్లు! భారత్‌లో ఈ పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యం 38.5 గిగావాట్లు కాగా సౌర విద్యుత్తులో మాత్రం ప్రపంచంలో భారత్ ఎనిమిదో స్థానంలో నిలవటం విశేషం. ఈ రంగంలో భారత్ ప్రస్తుత సామర్థ్యం 7.8 గిగావాట్లు కాగా మరో 10.5 గిగావాట్లు సాధించాలని లక్ష్యంగా మోడీ సర్కారు నిర్దేశించుకుంది.

సౌరశక్తి పై భారీ పెట్టుబడులు

నిజానికి ఇప్పటికీ భారత్ ప్రధానంగా థర్మల్ విద్యుత్తుపైనే ఆధారపడుతోంది. దేశంలో పునరుత్పాదక ఇంధన వనరులు 14% మేర ఉండగా ఇందులో పవన విద్యుత్ 8.8% కాగా, సౌర విద్యుత్ 2.5%. అయితే 2022నాటికి 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన విద్యుత్తును సాకారం చేయాలన్న కేంద్ర నిర్ణయంతో దేశంలో ఒక్కసారిగా ఈ రంగంలో హడావుడి పెరిగింది. ఈ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల లక్ష్యాన్ని పరిపూర్తి చేయాలంటే 20వేల కోట్ల డాలర్ల పెట్టుబడులు అవసరమని ఓ అంచనా. ఈ నేపథ్యంలో– దేశంలో సౌర విద్యుత్తు రంగాన్ని పరుగులు పెట్టించేందుకు అనువుగా వందకోట్ల డాలర్ల రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించడం కీలక పరిణామం. ప్రపంచ బ్యాంకు రుణంలో 62.5కోట్ల డాలర్లను ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు(సోలార్ రూఫ్టాప్)ను విరబూయించే కార్యక్రమానికి కేటాయించనున్నారు. 'సోలార్ రూఫ్టాప్'ల ద్వారా 40 గిగావాట్ల సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ ఆశయం. పెట్టుబడి ప్రధాన సమస్యగా మారడంతో ఈ ఆశయం అడుగు కూడా ముందుకు కదలకుండా ఎక్కడిదక్కడేగా మిగిలింది. 'సోలార్ రూఫ్టాప్'నకు కేంద్రం 30% రాయితీ ఇస్తున్నప్పటికీ రాష్ట్రాలలో ప్రోత్సాహం కొరవడటం విచార కరం. ఇందుకు ప్రధాన కారణం అవగాహన లేమి. దీని వల్లే ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రాలు 'సౌర పార్కు'లకు ఇస్తున్న ప్రాముఖ్యతను ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థల ఏర్పాటుకు ఇవ్వడం లేదు. వినియోగదారులు తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తూ 26 రాష్ట్రాలు ఇప్పటికే నిర్ణయం ప్రకటించాయి. దీన్నే 'నెట్మీటరింగ్' పద్ధతి అంటారు. కానీ, 'సోలార్ రూఫ్టాప్' విధానం ద్వారా మిగిలిపోయిన సౌర విద్యుత్తును 'గ్రిడ్'కు ఇచ్చే పద్ధతి ఏ రాష్ట్రంలోనూ ఇంకా పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదు. ఈ విధానాన్ని వేగవంతం చేయాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి పెంచుతోంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల నిర్మాణానికి భారత గ్రామీణ విద్యుదీకరణ సంస్థ, విద్యుత్ ఆర్థిక సంస్థ (పీఎఫ్సీ)లు రూ.6,700 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. సాంకేతిక పరిజ్ఞానం విస్తరించి, ధరలు తగ్గిన నేపథ్యంలో ప్రైవేట్ రంగం కూడా ఇందులో పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. దేశ వ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన 20,906 మెగావాట్ల టెండర్ల ప్రక్రియ ఇదే విషయాన్ని వెల్లడిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 20వేల మెగావాట్ల మేర విద్యుత్తు ఉత్పత్తికి టెండర్లను ఆహ్వానించాలని కేంద్రం నిర్ణయించింది. దేశంలోని 21 రాష్ట్రాలల్లో 34 సౌర పార్కుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ పార్కుల మొత్తం సామర్థ్యం 20వేల మెగావాట్లు. ఇప్పటికే కర్నాటకలో ఆరంభించిన సోలార్ పార్కు ఆరంభమై దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌ని అనంత పురంలో 1,500 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న సౌర పార్కు ప్రపంచంలోనే అతి పెద్దదిగా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి, వినియోగం విషయంలో పోటీ పెరిగింది. భారత్‌లోనూ అనేక రాష్ట్రాలు ఈ విషయంలో పోటా పోటీగా ముందుకు కదులుతున్నాయి. కాలుష్యాన్ని తెగ్గోసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే ఈ పోటీ నిజానికి ఆరోగ్యకరం! బొగ్గు, పెట్రోలియం, అణుశక్తి కాలుష్య తాపాన్ని పెంచుతున్న సమయంలో మన ప్రభుత్వం సౌరశక్తి ఉత్పాతక దేశాల కూటమిని ఏర్పాటు చేయడం మన సనాతన విశ్వహిత స్వభావానికి నిదర్శనం.



ఐఎస్ఏ సదస్సులో భారత ప్రధాని మోడీతో కలసి వేదికపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రన్

ప్రత్యామ్నాయ విద్యుత్ వైపు నడిపేందుకు కూటమి దేశాలు ఉద్యుక్తమవుతున్నాయి. సౌర విద్యుత్తును విస్తరించే క్రమంలో భాగంగా 2030 నాటికి లక్ష డాలర్లు సేకరించేందుకు మద్దతు ఇస్తూ అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)తోనూ ప్రపంచ బ్యాంకు ఒప్పందం చేసుకొంది. ప్రపంచ సౌర విద్యుత్తు రంగానికి ఇది శుభ పరిణామం.


కాగా తొలి అంతర్జాతీయ సౌరకూటమి శిఖరాగ్ర సదస్సు తొలిసారిగా ఢిల్లీలో నిర్వహించాలని కూటమి నిర్ణయించింది. మార్చి 11 ఆదివారం రాష్ట్రపతి భవన్ సెంట్రల్ హాల్ వేదికగా జరుగుతున్న ఈసదస్సుకు భారత్, ఫ్రాన్సు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఇందులో మొత్తం 23 దేశాధినేతలతో పాటు ఆస్ట్రేలియా, యుఏఈ, నైగర్, రువాండా, ఫిజీ, బంగ్లాదేశ్, శ్రీలంక, సెషెల్స్, ఘనా, మడగాస్కర్, మలావీ, మారిషస్, ఫిజీ, వెనీజ్వెలా, గాబనకు చెందిన మంత్రులు, అలాగే వివిధ దేశాలకు చెందిన అధికారిక ప్రతినిధులూ పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సౌర రంగంలో పరస్పర సహకారాన్ని, అనుభవ సారాన్ని పంచుకునే కీలక ఉద్దేశంతో అంతర్జాతీయ సౌర విద్యుత్ కూటమి(ఐఎస్ఏ) సమావేశాలకు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రన్ ప్రత్యేక ఆకర్షణగా నిలచారు. సౌర విద్యుత్‌కు ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం కల్పించే వివిధ అంశాలపై ప్రధానంగాదృష్టి



రాష్ట్రపతి భవన్ సెంట్రల్ హాల్ వేదికగా జరుగుతున్న తొలి అంతర్జాతీయ సౌరకూటమి శిఖరాగ్ర సదస్సుకు హాజరైన వివిధ దేశాల అధ్యక్షులు, మంత్రులు, అధికారిక ప్రతినిధులతో ప్రధాని మోడీ

సూర్య సినిమా

తాతకు ప్రేమతో



తెలుగులోనే కాదు.. యావత్ ప్రపంచంలోనే 'మహానటి' అనిపించుకునే అర్హత గల ఏకైక నటి సావిత్రి. అంతటి సావిత్రి జీవితాన్ని 'మహానటి' పేరుతో తెలుగు-తమిళ భాషల్లో ఓ చిత్రాన్ని నిర్మిస్తుండడం తెలిసిందే. కీర్తి సురేష్, సమంత, దుల్కల్ సల్మాన్, విజయ్ దేవరకొండ, మోహన్‌బాబు వంటి సుప్రసిద్ధ తారాగణం నటిస్తున్న ఈ చిత్రంలో స్వర్గీయ ఎయన్నార్‌గా నటించేందుకు నాగచైతన్య ముందుకొచ్చారు. ఎన్టీఆర్, ఎయన్నార్‌లతో సావిత్రి చిరస్మరణీయమైన చిత్రాలెన్నో చేయడం తెలిసిందే.

సావిత్రిని పెళ్లి చేసుకొన్న జెమినీ గణేష్‌గా దుల్కర్ సల్మాన్ నటిస్తుండగా, మోహన్‌బాబు ఎస్.వి.రంగారావు పాత్ర పోషిస్తున్నారు.ఎన్టీఆర్ పాత్ర ఎవరు పోషిస్తారనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. నాగ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్ టైటిల్ రోల్ ప్లే చేస్తుండడం తెలిసిందే!

అతడ్ని చూస్తే అల్లరి నరేష్‌కి అదేదో బ్యాటరీ గుర్తుకొస్తుందంట!



నిఖిల్ హీరోగా కన్నడ సూపర్ హిట్ సినిమా 'కిరిక్ పార్టీ'ని ఎ.కె.ఎంటర్‌టైన్మెంట్ తెలుగులో "కిరాక్ పార్టీ"గా రూపొందిస్తున్న విషయం తెలిసిందే. నిఖిల్ సరసన సంయుక్త హెగ్డే, సిమ్రాన్ పరీంజా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా శరణ్ కొప్పిశెట్టి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ చిత్రానికి సుధీర్‌వర్మ స్క్రీన్‌ప్లే, చందూ మొండేటి సంభాషణలు సమకూర్చడం విశేషం. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మార్చి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతుండగా.. ఈ చిత్రం ఆడియో విడుదల వేడుకను విజయవాడలోని ఉషారామా ఇంజనీరింగ్ కాలేజ్‌లో వేలాది కాలేజ్ స్టూడెంట్స్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అల్లరి నరేష్ ముఖ్య అతిధిగా విచ్చేసిన ఈ వేడుకలో "కిరాక్ పార్టీ" చిత్ర బృందం మొత్తం పాల్గొనడం విశేషం.

ముఖ్య అతిధిగా విచ్చేసిన అల్లరి నరేష్ మాట్లాడుతూ.. 'నాకు నిఖిల్‌ని చూసినప్పుడల్లా డ్యూరోసెల్ బ్యాటరీ గుర్తుకొస్తుంది. ఆహుతి ప్రసాద్‌గారి అబ్బాయి కార్తీక్ ఈ చిత్రంలో నటించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కన్నడలో ఎంత పెద్ద హిట్ అయ్యిందో..

అదే స్థాయిలో తెలుగులోనూ సూపర్ హిట్ అవ్వాలని ఆశిద్దాం' అన్నారు. నిఖిల్ మాట్లాడుతూ.. 'కన్నడలో ఇంత మంచి సినిమా ఒకటి ఉందని గుర్తించి.. నాకు ఈ కథలో నటించే అవకాశాన్ని అనిల్ సుంకర గారికి స్పెషల్ థ్యాంక్స్ చెప్పాలి. "కార్తికేయ"తో చందు మొండేటి, "స్వామి రారా"తో సుధీర్ వర్మకు ఎలాంటి మంచి పేరు వచ్చిందో.. 'కిరాక్ పార్టీ'తో శరణ్‌కి కూడా అదే స్థాయి పేరొస్తుంది. ఎంటర్‌టైన్మెంట్‌తోపాటు మంచి మెసేజ్ కూడా ఉన్న సినిమా ఇది' అన్నారు!!

కథ-కర్మ-క్రియ: రామ్మోహన్ కొమండూరి



రాధా మీడియా బ్యానర్‌పై శ్రీమతి స్వప్న కొమండూరి సమర్పిస్తున్న చిత్రం 'అమీర్ పేట్ టు అమెరికా'. ఈ చిత్రం మొదటి ట్రైలర్‌ను నటుడు తనికెళ్ళ భరణి విడుదల చేయగ,ా రెండవ ట్రైలర్‌ను రవికుమార్ లాంచ్ చేశారు. బందూక్ లక్ష్మణ్, డా. శ్రీనివాస్, నిర్మాత పద్మజ, కాసర్ల శ్యామ్, నటి మణిచందన, డా.రాజేశ్వరి, అంబర్ పేట్ శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్, మల్లన్న, సత్తి, మంగ్లీ, గాంధీ, గాయత్రి గుప్తా తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది.

తలికెళ్ల భరణి మాట్లాడుతూ.. 'టైటిల్ చాలా రియలిస్టిక్ గా ఉంది... ప్రతి ఇంటినుంచి ఒక్కరు ఖచ్చితంగా అమెరికాలో ఉన్నవారే.. అమీర్ పేట్ టు అమెరికా ప్రయాణాన్నంతా ఈ సినిమాలో చూపించడం జరిగింది.. నేను ఇందులో మంచి పాత్రను పోషించాను, ఈ సినిమాకు అన్నీ తానై రామ్మోహన్ భుజాలమీద వేసుకున్నారు.

ఈ చిత్రానికి కథ, కర్మ, క్రియ అయినటువంటి రామ్మోహన్ కొమండూరి మాట్లాడుతూ.. 80% చిత్రాన్ని అమెరికాలో మిగతా 20% ఇండియాలో చిత్రీకరించాము. అమీర్ పేట్ టు అమెరికా వెళ్లే వారి లైఫ్ స్వర్గం లా అనిపిస్తుంది. పెద్ద కాస్టింగ్‌తోపాటు ఇద్దరు ప్రముఖ మినిస్టర్స్ ఈ సినిమాలో నటించారు. ఈనెల 23న ఆడియో విడుదల చేసి నెలాఖరు 30న చిత్రాన్ని విడుదల చేస్తాము అన్నారు. నిర్మాత పద్మజ మాట్లాడుతూ.. 'ఈ చిత్రాన్ని తెరకెక్కించిన రామ్మోహన్ నా మరిది. సినిమాను చాలా కష్టపడి తీశారు. నటీనటులు అందరూ ఎంతో సహకరించారు. మంచి సబ్జెక్ట్ ఉన్న సినిమా కనుక తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా అన్నారు!!







నిన్న శ్రియ.. నేడు అను

కాజల్‌కి రుణపడే హీరోయిన్ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది!

కాజల్ కాదనుకోవడంతో.. వెంకటేష్-తేజ కాంబినేషన్‌లో ఇటీవలే షూటింగ్ ప్రారంభించుకున్న 'ఆటా నాదే.. వేటా నాదే'లో శ్రియను తీసుకోవడం తెలిసిందే. తాజాగా మరో సినిమాని కూడా కాజల్ వద్దనుకోవడం వల్ల.. అది కాస్తా అను ఇమ్మాన్యుయేల్‌కి వరంగా మారింది!

శ్రీను వైట్ల-రవితేజ కలయికలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'అమర్-అక్బర్-ఆంటోని' చిత్రంలో తొలుత మెయిన్ హీరోయిన్‌గా కాజల్ అగర్వాల్‌నే అనుకున్నారు. రవితేజ త్రిపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్లుంటారు కాబట్టి.. కేటాయించాల్సిన కాల్షీట్స్ కూడా తక్కువే ఉంటాయి కాబట్టి.. రెమ్యూనరేషన్ కాస్త తగ్గించమని కాజల్‌ని కోరారంట దర్శకనిర్మాతలు!

'నిడివితో నాకేమిటి సంబంధం? నేను తీసుకునే రెమ్యూనరేషన్ ఇది. మీకిష్టమైతే చెప్పండి.. లేకపోతే లేదు' అని కరాఖండీగా కాజల్ చెప్పడంతో.. కాజల్‌కిచ్చే పారితోషికం మొత్తం ముగ్గురు హీరోయిన్స్ సరిపోతుంది కాబట్టి.. కాజల్‌ని పక్కన పెట్టేసి అను ఇమ్మాన్యుయేల్‌ని తీసుకొని.. మరో ఇద్దరు హీరోయిన్స్ కోసం అన్వేషిస్తున్నారంట సదరు చిత్ర దర్శకనిర్మాతలు!

ఈవిధంగా కాజల్‌కి రుణపడే హీరోయిన్ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుండడం సహజంగానే పరిశ్రమ వర్గాల్లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశమవుతోంది!!

మనసున్న ప్రతి ఒక్కరూ మనం సైతం అంటున్నారు



ప్రముఖ నటుడు, సామాజిక సేవకుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మనం సైతం రోజు రోజుకూ తన సేవా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటోంది. మనసున్న ఎంతోమంది 'మనం సైతం'లో భాగమవుతున్నారు. తమకు వీలైనంత విరాళాలు అందిస్తున్నారు. మరోవైపు మనం సైతంను ఆశ్రయిస్తున్న ఆపన్నుల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతోంది. వాటిలో అత్యవసరంలో ఉన్నవాళ్లను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందిస్తోంది మనం సైతం. అలాంటి కొంతమందికి హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వీవీ వినాయక్, నిర్మాత సి.కళ్యాణ్, దర్శకుడు జి నాగేశ్వరరెడ్డి, శ్రీ మిత్రా చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న డ్రైవర్ యూనియన్ రాజు, లైట్ మెన్ కూతురు అనూజ, నటుడు ధమ్ కొడుకు బాబు, దర్శకత్వశాఖలో పనిచేస్తున్న ఉదయ్ కాంత్ తదితర పదిమందికి చెక్‌లు అందజేశారు!!

బంగారు తెలంగాణ ఆడియో ఆవిష్కరణ



బిపిన్, రమ్య, అక్షర, లయన్ ఏవి స్వామి, బాబూమోహన్, సాయిత్రిశాంక్ ప్రధాన ప్రాతలలో షిరిడి సాయి క్రియేషన్స్ పతాకంపై కూర అంజిరెడ్డి సమర్పణలో బిపిన్ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం బంగారుతెలంగాణ. ఈ చిత్రం ఆడియో వేడుక ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. అంతకుముందు ఉదయం సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాసయాదవ్ కార్యాలయంలో బంగారు తెలంగాణ ఆడియో సీడీలను రిలీజ్ చేసారు. బిపిన్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఆడియో కలర్స్ మ్యూజిక్ ద్వారా మార్కెట్లోకి విడుదలైంది. ఈ కారక్రమంలో నటుడు-నిర్మాత-దర్శకుడు బిపిన్, లయన్ ఏవి.స్వామి, రమ్య,అక్షర, అశోక్ కుమార్, కూర అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి, సాయి త్రిశాంక్, దైవజ్ఞ శర్మ,'షిరిడీసాయి' నిర్మాత సురేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మందల విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బిగ్ సీడీని కూర అంజి రెడ్డి రిలీజ్ చేసి తొలి సీడీని ఏవి స్వామికి అందించారు!!

అరుంధతి దర్శకుడి చేతుల మీదుగా అంగుళీక ప్రచారచిత్రం



ప్రియమణి టైటిల్ పాత్రలో శ్రీశంఖు చక్ర ఫిలింస్ పతాకంపై కోటి తూముల-ఎ.హితేష్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం 'అంగులీక'. ప్రేమ్ ఆర్యన్ దర్శకుడుగా పరిచయమవుతున్నారు. దీపక్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్ర టీజర్ లాంచ్ ప్రముఖ దర్శకులు కోడి రామకృలష్ణ చేతుల మీదుగా జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ...'ఈ సినిమా గురించి, కథ గురించి నాకు మొదటి నుంచి తెలుసు. నిర్మాతలు ఎప్పకప్పుడు అప్‌డేట్స్ ఇస్తూ ఉంటారు. టీజర్ చాలా బాగుంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అన్నింటినీ తట్టుకుంటూ నిర్మాతలు ఇంతవరకూ తీసుకొచ్చారు. డైరక్టర్‌కు అండగా నిలబడ్డారు. టీజర్ టైమింగ్, కటింగ్ చూశాక దర్శకుడు సినిమా అద్భుతంగా తీసుంటాడాడని అర్థమైంది. నిర్మాతలిద్దరూ నాకు కావాల్సిన వారు. సినిమా పట్ల ఎంతో పాషన్ ఉన్నవారు. వారికి మంచి లాభాలు, దర్శకుడికి మంచి పేరు రావాలి' అన్నారు.

దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. 'సూర్యగ్రహణం, కాలచక్రంతో కూడుకున్న కథాంశం ఇది. కోడి రామకృష్ణగారి చేతుల మీదుగా కాన్సెప్ట్ టీజర్ లాంచ్ జరగడం హ్యాపీగా ఉంది.అంగుళీకగా టైటిల్ పాత్రలో ప్రియమణి అద్భుతంగా నటించారు. ప్రస్తుతం గ్రాఫిక్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రం ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది' అన్నారు!!



అందరిదీ ఒకే కథ

అంటున్న వేణు ఊడుగుల

శ్రీవిష్ణు హీరోగా నటించిన 'నీది నాది ఒకే కథ' మార్చ్ 23న విడుదల కానుంది. టీజర్ మరియు పాటలకు మంచి స్పందన వస్తున్న ఈ చిత్రంలో శ్రీవిష్ణు స్టూడెంట్‌గా కనిపించనున్నారు. టీజర్‌లో చిత్తూర్ యాసలో శ్రీవిష్ణు పలికిన డైలాగులు యూత్‌ను విశేషంగా ఆకట్టుకొని చిత్రంపై ఆసక్తిని భారీగా పెంచేసాయి. ఇప్పటివరకు విడుదలైన పాటలు కూడా సంగీత ప్రియులను అలరిస్తున్నాయి. వేణు ఊడుగుల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన 'బిచ్చగాడు' ఫేమ్ సాట్నా టైటస్ జతగా కనిపించనున్నారు. ప్రముఖ దర్శకుడు దేవిప్రసాద్ ఈ చిత్రంలో హీరో ఫాదర్‌గా ముఖ్య పాత్ర పోషించడం మరో విశేషం. ఆయన అంతకుముందు తను దర్శకత్వం వహించిన కొన్ని చిత్రాల్లో అతిధి పాత్రలు పోషించినప్పటికీ.. ఓ చిత్రంలో ఫుల్ లెంగ్త్ రోల్ ప్లే చేయడం ఇదే మొదటి సారి. ప్రశాంతి, కృష్ణ విజయ్ మరియు అట్లూరి నారాయణరావు అరాన్ మీడియా వర్క్స్ మరియు శ్రీవైష్ణవి క్రియేషన్స్ బ్యానర్‌లపై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, ఛాయాగ్రాహకుడు: రాజ్ తోట (అర్జున్ రెడ్డి ఫేమ్), ఆర్ట్: టి.ఎన్. ప్రసాద్!!

మంత్రంతో కాదు ఆయుధంతో



మంగళ, క్రిమినల్స్' వంటి విభిన్న చిత్రాలను నిర్మించిన మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందుతున్న మరో డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వెపన్'. అవినాష్, ప్రదీప్ రావత్, రాజారాయ్, రాజు, మధుబాబు ప్రధాన పాత్రల్లో ఆర్.ఎస్.సురేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని శర్మ చుక్కా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన చివరి షెడ్యూల్ మార్చి 20 నుంచి జరుగుతుంది!!



రాహుల్‌కు కమల్‌హాసన్ మద్దతు



చెన్నై: పెద్ద నోట్ల రద్దుపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అభిప్రాయాన్ని నటుడు, రాజకీయ నాయకుడు కమల్‌హాసన్ సమర్థించారు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, వస్తు సేవల పన్ను బిల్లుపై విమర్శలు ఎక్కుపెట్టారు. ఆదివారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కమల్ హాసన్ మాట్లాడుతూ, రాహుల్ ప్రకటనను తాను సమర్థిస్తున్నానని అన్నారు. మలేసియాలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ పెద్ద నోట్ల రద్దుపై అడిగినప్పుడు నేనే ప్రధానమంత్రినై ఉండి, పెద్ద నోట్ల రద్దు సిఫారసు ఫైల్ తన ముందుకు వచ్చి ఉంటే దానిని చెత్తబుట్టలో పడేసేవాడిని అని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, జీఎస్టీపై గతంలోనూ కాంగ్రెస్ సహా వివిధ వర్గాల నుంచి వ్యతిరేకతలు వ్యక్తమయ్యాయి. కాగా, రాహుల్ వ్యాఖ్యలను సమర్థించిన కమల్‌హాసన్ క్రిస్టియన్ మిషనరీలతో తాను అసోసియేట్ అవుతున్నానంటూ వస్తున్న వదంతులను కొట్టివేశారు. క్రిస్టియన్ మిషనరీలు నాకు నిధులిస్తున్నారని వారు చెబుతుంటే నాకు నవ్వొస్తోంది అని అన్నారు. కమల్‌హాసన్ ఇటీవలే మక్కల్ నీది మైయం అనే కొత్త పార్టీని ప్రకటించారు.

నేడు ముంబయి అసెంబ్లీ ముట్టడి

● ఇప్పటికే భారీగా ముంబయికి చేరుకున్న రైతు ర్యాలీ ● వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ ● డిమాండ్లను వినేందుకు రాష్ట్ర మంత్రి గిరిష్ మహాజన్ హామీ ● రైతుల ర్యాలీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

ముంబయి: మహారాష్ట్రలోని నాశిక్ నుండి ఐదు రోజుల క్రితం ముంబయికి బయల్దేరి 35 వేల మంది రైతుల భారీ ర్యాలీ ఆదివారం నాడు ముంబయి నగరానికి చేరుకుంది. వీరంతా సోమవారం నాడు రాష్ట్ర శాసనసభను ముట్టడించనున్నారు. ఇదిలా వుండగా శాసనసభ వెలుపల రైతులను కలిసి వారి డిమాండ్లను వినేందుకు రాష్ట్ర మంత్రి గిరిష్ మహాజన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం నగరంలోని కెజె సోమయ్య గ్రౌండ్‌కు బయల్దేరటానికి ముందు వారు ముంబయి–థానే సరిహద్దు ప్రాంతంలో మకాం చేశారు. సోమవారం నాటి రైతుల ర్యాలీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ స్థంభించే అవకాశాలున్నాయని పోలీసులు ఇప్పటికే ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొనేందుకు తాము విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసు అధికారులు చెప్పారు. వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, అటవీ భూములను గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న రైతులకు బదిలీ చేయాలని వామపక్ష అనుబంధిత అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) ఈ విధానసభ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చింది. వ్యవసాయ రుణాల మాఫీ, భూమి హక్కుల బదిలీ వంటి అంశాలకు తమకు జీవన్మరణ సమస్యగా మారాయని భారీ సంఖ్యలో ఎఐకెఎస్‌తో జత కలిసిన ఆదివాసీలు చెబుతున్నారు. ఆదివారం తాను ఇక్కడ రాష్ట్ర మంత్రి గిరిష్ మహాజన్‌ను కలిసినవుడు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని ఎఐకెఎస్ అధ్యక్షుడు అశోక్ ధావ్‌లే చెప్పారు. తాము తమ ముట్టడి కార్యక్రమాన్ని ప్రశాంతంగా కొనసాగిస్తామని, నగర వాసులకు ఎటువంటి ఇబ్బందీ కలిగించమని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి రైతులను కలిసిన శివసేన నేత ఏకనాథ్ షిండే వారికి తమ మద్దతునుప్రకటించారు. వీరితో పాటు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, రాజ్‌థాకరే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేనలు కూడా రైతులకు తమ మద్దతును ప్రకటించాయి. రైతుల సమస్యల్ని తెలుసుకునేందుకు మంత్రి గిరీశ్ మహాజన్ రైతు సంఘాల నేతలతో భేటీ అయ్యారు. వారి సమస్యలు, డిమాండ్లపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితులను రైతు సంఘాల ప్రతినిధులు మంత్రి మహాజన్‌కు వివరించారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వాటిని రాజకీయం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. భారతీయ కిసాన్ సభ ఆధ్వర్యంలో 30 వేల మంది రైతులతో మార్చి 6న నాసిక్‌లో మహా పాదయాత్ర మొదలైన విషయం



తెలిసిందే. మొత్తం 180 కిలోమీటర్లు సాగే ఈ యాత్ర ఆదివారం ముంబై చేరుకుంది. 12న జరగనున్న అసెంబ్లీ ముట్టడిలో 70 వేల మందివరకు రైతులు పాల్గొంటారని అంచనాలున్నాయి. ముంబై ఆగ్రా జాతీయరహదారి మీదుగా ఈ లాంగ్ మార్చ్ కొనసాగుతోంది. వేలాది మంది రైతులు రోడ్లపైనే తింటున్నారు.. ఎక్కడ కాస్త జాగా కనిపిస్తే అక్కడే నిద్రపోతున్నారు. తమ డిమాండ్లు తీర్చాలంటూ నినదిస్తున్నారు. ఈ మహా పాదయాత్రలో మహిళా రైతులు, 90 ఏళ్ల పై బడిన వృద్ధులు కూడా ఉన్నారు.

అమెరికన్లను వణికిస్తున్న ఐపీఎఫ్ వ్యాధి



వాషింగ్టన్: ఓ వింత వ్యాధి విషయంలో అమెరికా ప్రజలు హడలిపోతున్నారు. ముఖ్యంగా అక్కడి దంత వైద్యులనే ఎక్కువగా ఈ జబ్బు పీడిస్తోంది. ఈ జబ్బు పేరు ఐపీఎఫ్(ఇడియోపతిక్ పల్మనరీ ఫైబ్రోసిస్). ఊపిరితిత్తులు చెడిపోయేలా చేసే ప్రాణాంతకమైన వ్యాధి ఇది. ఇప్పటికే అమెరికా మొత్తంలో 984 మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. అందులో తొమ్మిది మంది దంత వైద్యులు కావడం గమనార్హం. ఆ తొమ్మిది మందిలో కేవలం ఇద్దరే బతికారు. ఈ తొమ్మిది మంది వైద్యులు వర్జీనియా రాష్ట్రంలోని ఓ డెంటల్ క్లీనిక్‌కు చెందినవారే. దాంతో సీడీసీ(సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్) బోర్డు ఈ వ్యాధిపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అమెరికాలోని ఇతర జనాభాతో పోలిస్తే 23 రెట్లు ఎక్కువగా దంత వైద్యులే ఈ వ్యాధి బారిన పడుతున్నారని సీడీసీ తెలిపింది. వైద్యులు పనిచేస్తున్న వాతావరణంలోనే ఉండే క్రిములే ఈ వ్యాధికి కారణమని పలువురు వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి గురించి మరింత లోతుగా విచారిస్తే..వర్జీనియా రాష్ట్రంలో ఉన్న డెంటల్ క్లీనిక్‌లో గత 21 ఏళ్లలో 900 మంది వైద్యులు ఈ ఐపీఎఫ్ వ్యాధి బారిన పడ్డారని తేలింది. ఈ వ్యాధి సోకినప్పుడు ఊపిరి తీసుకోవడంలో సమస్యలు, పొడి దగ్గు, బరువు తగ్గడం, కీళ్ల నొప్పులు వస్తాయి. డెంటల్ క్లీనిక్‌లో సిలికా, పాలివిన్సిల్ సైలోక్సేన్, ఆల్గినేట్ వంటి విష పూరిత క్రిములు ఉంటాయి. అక్కడ పనిచేసే వైద్యులు దంత వైద్యానికి సంబంధించిన పరికరాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఈ విష పూరిత క్రిముల బారిన పడుతున్నారు. అగ్రరాజ్యం మొత్తంలో దాదావు 650,000 మంది దంత వైద్యులు ఉన్నారు. ముదురుతున్న ఐపీఎఫ్ కేసుల నేపథ్యంలో డెంటల్ క్లీనిక్‌లో పనిచేసేవారందరూ మాస్క్‌లు ధరించాలని సీడీసీ హెచ్చరించింది. అయితే పాతకాలం నాటి చికిత్సలు చేయడం వల్ల ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని మరికొందరు వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కొత్త నినాదాన్ని అందుకున్న ట్రంప్



మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదమిది. ఏ కార్యక్రమంలో ప్రసంగించినా, సోషల్‌మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా.. ఈ పదాన్ని వాడకుండా ఉండరు. అయితే ఇప్పుడు ట్రంప్ నినాదం మారింది. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్‌కి బదులు కీప్ అమెరికా గ్రేట్ అని మార్చారు. ఈ సందర్భంగా అమెరికా కొత్త నినాదాన్ని ట్రంప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ..ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదాన్ని వాడాను. ఆ నినాదాన్ని నిజం చేసి చూపించాను. కాబట్టి మళ్లీ దానిని వాడాలనుకోవడం లేదు. మరో రెండేళ్ల పాటు కీప్ అమెరికా గ్రేట్ అనే నినాదం చేస్తాను. అని చెప్తూ ఆ నినాదంలో ఉన్న ఆశ్చర్యార్థకాన్ని గాల్లో గీస్తూ చూపించారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి 13 నెలలు కావొస్తోంది. ఇప్పుడు అధ్యక్షుడిగా రెండో విడత మొదలైంది. 2020లో ట్రంప్‌ని ఎన్నుకోవాలో వద్దో అనేది ఈ రెండేళ్ల పాలన పైనే ఆధారపడి ఉంది.

'అయోధ్యలో రామాలయం కట్టితీరుతాం'



లక్నో: అయోధ్యలో రామాలయ నిర్మాణం తథ్యమని, అక్కడ మరొకటేదీ కట్టే ప్రసక్తే లేదని ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భయ్యాజీ జోషి ఆదివారం తెలిపారు. అయోధ్యలో రామాలయం కట్టేది ఆర్ఎస్ఎస్–బీజేపీ కాదని, తమ పార్టీనే ఆలయం కడుతుందని ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్ శనివారం ప్రకటించిన నేపథ్యంలో భయ్యాజీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.. అయోధ్యలో రామాలయం నిశ్చయంగా క్టటితీరుతామని భయ్యాజీ పేర్కొంటూ...తగిన విధివిధానాలతో ఈ పని జరుగుతుందన్నారు. కోర్టు తీర్పు తర్వాత నిర్మాణ ప్రారంభమవుతుందని చెప్పారు. శనివారంనాడు నాగపూర్‌లో జరిగిన కార్యక్రమంలో భయ్యాజీని మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. దీంతో గత తొమ్మిదేళ్లుగా ఈ బాధ్యతలు చేపడుతున్న భయ్యాజీ మరో మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు.

గోవాను వణికిస్తున్న కోతి వ్యాధి



పనాజీ : గోవాని కోతి వ్యాధి హడలెత్తిస్తోంది. గత సంవత్సర కాలంలో 35 మందికి ఈ వ్యాధి సోకినట్లు వాల్‌పోయ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి తెలిపారు. క్యాసనూర్ ఫారెస్ట్ డీసీస్ (కేఎఫ్‌డీ) గా పిలబడే ఈ వ్యాధి బారిన పడి తీర ప్రాతం సత్తారి తాలుకాలో 2015లో ఒకరు, 2016 లో ఇద్దరు మరణించారు. ఏడాది కాలంలో కేఎఫ్‌డీ బారినపడ్డ 35 మంది సత్తారి తాలుకా కు చెందిన వారేనని ఆయన వెల్లడించారు. అయితే ఆరోగ్య శాఖ చేపట్టిన వ్యాక్సినేషన్ చర్యల వల్ల వ్యాధికి గురైన ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని అన్నారు. కోతుల శరీరం పైన ఉండే సూక్ష్మ క్రిముల వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఆయన తెలిపారు. కోతులతో సావాసం చేయడం వల్ల ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కర్ణాటకలోని క్యాసనూర్ అడవిలో 1957లో ఈ వ్యాధిని గుర్తించారని వివరించారు. అందువల్లే ఈ వ్యాధిని క్యాసనూర్ ఫారెస్ట్ డిసీస్ గా పిలుస్తున్నారని అన్నారు. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, రక్తస్రవం ఈ వ్యాధి లక్షణాలు. డెంగ్యూని పోలిన లక్షణాలతో కేఎఫ్‌డీ మరణానికి దారితీస్తుందని చెప్పారు.

పెండింగ్ కేసుల్లో అగ్రస్థానంలో యూపీ



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 1700 మంది చట్టసభ సభ్యులకు సంబంధించి 3,045 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ జాబితాలో 248 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఉత్తర్‌ప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. తర్వాతి స్థానాల్లో తమిళనాడు (178), బిహార్ (144), పశ్చిమ్‌బంగా (139)తో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో వందకు పైగా ఎంపీలు, ఎమ్మెల్యేలు క్రిమినల్ కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారని కేంద్రం సుప్రీంకు వెల్లడించింది. 2014 నుంచి 2017 మధ్య కాలంలో అనేకమంది ఎంపీలు, ఎమ్మెల్యేలు వివిధ కేసుల్లో భాగంగా కటకటాల్లోకి వెళ్లారని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. మొత్తంగా ఉన్న 3,816 కేసుల్లో ఏడాది కాలంలో కేవలం 125 కేసుల్లో మాత్రమే తీర్పును వెలువరించారు. 2014లో సుప్రీం కోర్టు ఒక కేసు విషయంలో తీర్పు వెలువరిస్తూ ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధించిన క్రిమినల్ కేసుల విచారణను ఒక ఏడాదిలో పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు పూర్తిగా అమలైనట్లు కనిపించడం లేదు. గత మూడేళ్లలో కేవలం 771 కేసుల్లో విచారణ పూర్తి చేశారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో 539, కేరళలో 373 కేసులు విచారించాల్సి ఉండగా, తమిళనాడు, బిహార్, పశ్చిమ్‌బంగా రాష్ట్రాల్లో కలిపి తొమ్మిది వందలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎంపీలు, ఎమ్మెల్యేల క్రిమినల్ కేసులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాల్సిందిగా జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృాఎత్వంలోని ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించిన నేపథ్యంలో కేంద్ర న్యాయశాఖ ఈ మేరకు వివరాలను సుప్రీం కోర్టుకు సమర్పించింది. నేర చరిత్ర కలిగిన రాజకీయ నాయకులను జీవితకాలం రాజకీయాల నుంచి నిషేధించాలని అశ్వినీ ఉపాధ్యాయ అనే న్యాయవాది ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన నేపథ్యంలో సుప్రీం విచారణ చేపట్టింది.

జగపతిబాబుకు జీవనసాఫల్య పురస్కారం



న్యూఢిల్లీ: ఢిల్లీ తెలుగు అకాడమి(డీటీఏ) 30వ ఉగాది పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ సినీ నటుడు జగపతిబాబు, ఉదయశంకర్ అవాస్తిలను డీటీఏ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్‌తో పాటు మరో ఏడుగురికి ఉద్యోగ రతన్, ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణ, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, ఎంఎం శ్రీలేఖ, డాక్టర్ సుధారాణితో పాటు మొత్తం 8 మందికి ప్రతిభా భారతి పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ మాతృభాషలో పట్టు సంపాదించుకోవాలని.. ఇతర భాషలను నేర్చుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు మాతృభాషను నేర్పించాలన్నారు. ఇటీవల చాలా మంది తాము వృత్తిలో రాణించాలంటే ఇంగ్లీష్ ప్రావీణ్యం కావాలంటున్నారని.. అది కొంత వాస్తవమే అయినప్పటికీ మాతృభాషను నిర్లక్ష్యం చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రపంచంలో ఆర్థికంగా, నాగరికంగా అభివృద్ధి చెందిన చాలా దేశాల్లో తమ వ రాత ృభాష న ు నిర్లక్ష్యం చేయడం లేదని చెప్పారు. వారు జీవనోపాధి కోసం మాత్రమే ఆంగ్ల భాష నేర్చుకుంటున్నారని వివరించారు. ఢిల్లీ తెలుగు అకాడమికి శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పురస్కార గ్రహీతలు శైలజా కిరణ్, జగపతిబాబు, రమ్యకృష్ణ తదితరులు తమను అవార్డుతో సత్కరించిన ఢిల్లీ తెలుగు అకాడమికి కృతజ్ఞతలు తెలిపారు.

దస్టర్ వద్దు.. ఇన్నోవా ఇవ్వాల్సిందే!

● నాగాలాండ్ ఎన్‌పీఎఫ్ ఎమ్మెల్యేల డిమాండ్ ● దీనిపై అసెంబ్లీ కార్యదర్శి నుంచి స్పందన శూన్యం ● డస్టర్ విలువ రూ. 13 లక్షలు, ఇన్నోవా ఖరీదు రూ. 22 లక్షలు ● వారంలోగా కార్యదర్శి తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం




కోహిమా: శాసనసభ్యులుగా వారంతా ఇంకా ప్రమాణస్వీకారమే చేయలేదు, కానీ అప్పుడే ఆ కోటా కింద వచ్చే సౌలభ్యాల విషయంలో అదికావాలి, ఇదికావాలంటూ ఆజ్ఞలు వేస్తున్నారు ప్రతిపక్ష నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్)కు చెందిన ప్రజాప్రతినిధులు. ఎన్‌పీఎఫ్ నుంచి ఎన్నికైన నూతన ఎమ్మెల్యేలంతా ఏకమై ప్రభుత్వం ఎమ్మెల్యేలకు రవాణా కోసం అందిస్తున్న డస్టర్ కారుకు బదులుగా నూతన టయోటా ఇన్నోవా–క్రిస్టా కావాలంటూ అసెంబ్లీ కార్యదర్శికి ఓ లేఖ రాశారు. అసెంబ్లీ కార్యదర్శి ఎమ్మెల్యేలకు డస్టర్ కారు కేటాయించాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే నిర్వహణ కారణంగా డస్టర్ కారు తిరస్కరించాలని ఎన్‌పీఎఫ్ ఎమ్మెల్యేలమంతా ఆమోదించాం. దీనికి బదులుగా టొయోటా ఇన్నోవా క్రిస్టా (టాప్ మోడల్) కేటాయించాలంటూ కోరినట్లు లేఖలో ప్రస్తావించారు. అయితే దీనిపై అసెంబ్లీ కార్యదర్శి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. సాధారణంగా అయితే డస్టర్ విలువ రూ.13లక్షలు, కానీ, ఎమ్మెల్యేలు ఏరికోరి కావాలంటూ పట్టుబడుతున్న ఇన్నోవా ఖరీదు మాత్రం ఏకంగా రూ.22లక్షలు. శనివారం మాకు కేటాయిస్తున్న వాహనాల గురించి తెలుసుకోవాలని మేమంతా అనుకున్నాం. అప్పుడు మాకు డస్టర్‌కారును ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. నాగాలాండ్ వంటి కొండ ప్రాంతాలలో డస్టర్ కారులో ప్రయాణం అంత సౌకర్యంగా ఉండదు. అందుకే అధునాతన మోడల్ అయిన ఇన్నోవా కావాలంటూ ప్రతిపాదన చేశాం. దీనిపై అసెంబ్లీ కార్యదర్శి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. బహుశా వచ్చే వారంలోగా కార్యదర్శి తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం ఉందంటూ ఎన్‌పీఎఫ్ ఎమ్మెల్యే సీఎల్ జాన్ తెలిపారు. మరోవైపు నాగాలాండ్ కొండప్రాంతాలలో రోడ్లు అంతంతమాత్రంగా ఉంటాయి. అంతకుముందు ఎన్నికల ప్రచారంలోనూ రాజకీయ పార్టీలు తమకు అధికారం కట్టబెడితే నాగాలాండ్ రోడ్ల గతినే మార్చేస్తామంటూ ఓటర్లపై హామీల వర్షం కురిపించారు. ఇక భాజపా అయితే ఏకంగా అన్ని వాతావరణాలకు అనుకూలించే రోడ్ల నిర్మాణాన్ని చేపడతామంటూ ప్రచారంలో పేర్కొంది. ఫిబ్రవరిలో నాగాలాండ్ అసెంబ్లీకి



జరిగిన ఎన్నికల్లో ఎన్‌పీఎఫ్ 26 స్థానాలు గెలుచుకొని పెద్ద పార్టీగా అవతరించింది. కానీ సీఎం పదవి కోసం సరైన మెజార్టీ రాకపోవడంతో ఎన్డీపీపీ, భాజపా ఏకమై అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఎన్డీపీపీ 18, భాజపా 12 స్థానాలు, ఎన్‌పీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర్య ఎమ్మెల్యే, జెడీయూ ఎమ్మెల్యే కూటమిగా ఏర్పడి అధికారాన్ని కైవసం చేసుకున్నాయి. దీంతో ఎన్డీపీపీ సీనియర్ నేత నెయిఫియు రియో ఈ నెల 8న నాగాలాండ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే.

రాష్ట్రపతి మారిషస్ పయనం



న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆరు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మడగాస్కర్, మారిషస్ వెళ్లినట్లు విదేశాంగ్ శాఖ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మారిషస్ 50వ స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్ననున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి సంజయ్ పాండ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మారిషస్ ప్రధాని ప్రావింద్ జగన్నాథ్ భేటీ అవుతారు. అనంతరం వరల్డ్ హిందీ సెక్రటేరియట్‌ను ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఈఎన్‌టీ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కోవింద్ ఈనెల 14–15 తేదీల్లో మడగాస్కర్‌ను సందర్శిస్తారు. వీవీఐపీ హోదాలో ఇక్కడ పర్యటించనున్న మొదటి భారతీయుడు కోవిందేనని తూర్పు, దక్షిణ ఆఫ్రికా ప్రాంతాల సంయుక్త కార్యదర్శి నీనా మల్హోత్రా అన్నారు. కోవింద్ ఆరు రోజుల పర్యటనలో భాగంగా ఆయనతో పాటు కేంద్ర మంత్రి అశ్విన్ కుమార్ చౌబే, ఢిల్లీ భాజపా అధ్యక్షుడు, ఎంపీ మనోజ్ తివారీ, హుకుం దేవ్ నారాయణ్ యాదవ్, ఆర్.రాధా కృష్ణన్, విజిలా సత్యనాథ్, భరత్ లాల్, రుచి ఘన్‌శ్యామ్, జైదీప్ మజుందార్, మనోజ్ యాదవ్ తదితరులు వెళ్లనున్నారు.

నవాజ్ షరీఫ్‌కు ఘోర అవమానం



లాహోర్: జమియా నమీనియా ఇస్లామిక్ విశ్వవిద్యాలయంలో ఓ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చేదు అనుభవం ఎదురైంది. నవాజ్ వేదిక మీదకు ప్రసంగించేందుకు వెళ్తున్న సమయంలో ఓ యువకుడు అకస్మాత్తుగా చెప్పు విసిరి పెద్దగా నినాదాలు చేశాడు. ఈ క్రమంలో చెప్పు నేరుగా షరీఫ్ భుజాలకు, చెవులకు తాకడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దీంతో వెంటనే అప్రమత్తమైన అక్కడి భద్రతాధికారులు సదరు యువకుడిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పజెప్పారు. అనంతరం నవాజ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే తన ప్రసంగంలో ఎక్కడా తనపై దాడికి పాల్పడిన యువకుడి గురించి ప్రస్తావించలేదు. అంతకుముందు శనివారం కూడా పాకిస్థాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ఖవాజా ఆసిఫ్‌పై కూడా ఇలాంటి దాడే జరిగింది. తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి తన నియోజకవర్గం సియోల్‌కోట్‌లో ఆసిఫ్ ప్రసంగిస్తుండగా అతని ముఖంపై ఓ వ్యక్తి నల్లసిరా పూసి దాడి చేశారు.

రాజ్యసభకు ప్రకాశ్‌రాజ్?



బెంగళూరు: దక్షిణాది విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్‌ని రాజ్యసభకు పంపాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యని కొంతమంది సాహితీవేత్తలు కోరారట. అలా చేస్తే కాంగ్రెస్‌కు మైలెజ్ పెరుగుతుందని కూడా చెప్పారట. అయితే సీఎం సిద్ధ రామయ్య కూడా ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. జస్ట్ ఆస్కింగ్ పేరుతో ప్రకాశ్‌రాజ్ ఈ మధ్యకాలంలో ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన్ని రాజ్యసభకు పంపిస్తే చాలా బాగుంటుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోందట. దీంతో సాహితీవేత్తలు, సీఎం సిద్ధరామయ్యను కలిసి వారి అభిప్రాయాన్ని చెప్పారట. అయితే కర్ణాటక ముఖ్యమంత్రి కానీ, కాంగ్రెస్ అధిష్టానంకాని స్పందిస్తేనే ప్రకాశ్‌రాజ్‌ని రాజ్యసభకు పంపాలా..? వద్దా..? అనే అంశంపై స్పష్టత వస్తుంది.

పాక్ మంత్రిపై సిరా దాడి



లాహోర్ : పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ముహ్మద్ అసిఫ్‌కు తన సొంత పార్టీ (పీఎంఎల్–ఎన్) కార్యకర్తల సమావేశంలో చేదు అనుభవం ఎదురైంది. శనివారం రాత్రి పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్‌కోట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆయనపై ఓ మత ఛాందసవాది సిరా జల్లాడు. దీంతో ఆయన అవాక్కయ్యారు. వెంటనే తేరుకున్న కార్యకర్తలు ఆ నిందితుడిని చితక్కొట్టి, పోలీసులకు అప్పగించారు. నిందితుడు ఫయాజ్ రసూల్ పోలీసులతో మాట్లాడుతూ తాను దాడి చేయడానికి కారణాలను చెప్పాడు. ప్రవక్త మహమ్మద్ గురించి రాజ్యాంగంలో మార్పులు చేయడానికి పీఎంఎల్–ఎన్ పార్టీ ప్రయత్నించిందని, అది తన మనోభావాలను దెబ్బతీసిందని చెప్పాడు. మంత్రి అసిఫ్‌ను ఆయన గార్డులు సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్ళారు. అనంతరం ఆయన ముఖం శుభ్రపరచుకుని, మళ్ళీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సంఘటన ప్రభావం తన రాజకీయాలపై ఉండదని స్పష్టం చేశారు. ఆ వ్యక్తిని తనకు తెలియదని, తన ప్రత్యర్థులు ఆ వ్యక్తికి డబ్బులిచ్చి, ఇక్కడికి పంపించినట్లు కనిపిస్తోందని అన్నారు. అయినప్పటికీ తాను ఆ వ్యక్తిని క్షమిస్తున్నానని, అతనిని విడుదల చేయాలని పోలీసులను కోరుతానని చెప్పారు.

సరిహద్దుల్లో సరికొత్త నిఘా వ్యవస్థ



న్యూఢిల్లీ : దేశ సరిహద్దుల్లో మరింత పటిష్ట భద్రత కోసం కృషి చేస్తున్నట్లు సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) తెలిపింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో భారతదేశానికి ఉన్న సరిహద్దుల్లో భద్రతా లోపాలను అరికట్టేందుకు సమగ్ర విధానాన్ని త్వరలో అమలు చేయబోతున్నట్లు పేర్కొంది. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ కే కే శర్మ మాట్లాడుతూ రానున్న 3–5 సంవత్సరాల్లో భారతదేశానికి పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో ఉన్న సరిహద్దుల్లో భద్రతా లోపాలను అరికడతామన్నారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె వేయడం సాధ్యం కానటువంటి ప్రాంతాలు ఉన్నాయని, అందువల్ల కాంప్రహెన్సివ్ ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఐబీఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనివల్ల సరిహద్దుల ఆవలి నుంచి అక్రమ చొరబాట్లను, స్మగ్లింగ్‌ను నిరోధించవచ్చునన్నారు. సీఐబీఎంఎస్ వల్ల ఎలక్ట్రానిక్ నిఘా సాధ్యమవుతుందన్నారు. సరిహద్దుల్లోని గస్తీ స్థావరాల వద్ద ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందికి ఈ సీఐబీఎంఎస్ విధానంలో సమాచారం అందుతుందన్నారు. ముప్పు ఎదురయ్యే పరిస్థితి ఉత్పన్నమైతే తక్షణమే స్పందించేందుకు బీఎస్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు.

ముస్లింలపై సంచలన లేఖలు

లండన్ : ముస్లింలకు వ్యతిరేకంగా లండన్‌లో సంచలనాత్మక లేఖలు బయటకు వచ్చాయి. ముస్లింలపై దాడులకు సిద్ధం కండి అని ఉపదేశిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు కొందరు ఆ లేఖలను విడుదల చేశారు. వచ్చే నెల (ఏప్రిల్) 3న తమ పిలుపునందుకొని 'ముస్లింను శిక్షించండి' కార్యక్రమంలో పాల్గొనాలని ఆ లేఖల్లో ఉపదేశించారు. పైగా వీటిని ఆన్‌లైన్‌లో కూడా చెక్కర్లు కొట్టించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడి దర్యాప్తును వేగవంతం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం పనిష్ ఏ ముస్లిం డే అనే పేరిట విడుదల అయిన లేఖలను కొందరు వ్యక్తులు లండన్, యార్క్‌షైర్, మిడ్‌ల్యాండ్ నగరాల్లో పంచి పెట్టారు. దీంతో ఈ కేసును బ్రిటన్‌లో ఉగ్రవాద కేసులను విచారించే దర్యాప్తు సంస్థకు అప్పగించారు. తీవ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా పని చేసే నిఘా సంస్థ ఈ పత్రాలపై దర్యాప్తును చేపట్టినట్టు, సమాజానికి హాని కల్గించే ఇలాంటి తాము సహించబోమని, కొన్ని ముస్లిం వ్యతిరేక గ్రూపులపై కూడా ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. కలకలం సృష్టించిన ఆ లేఖల్లో ముస్లింలపై భౌతిక దాడులు చేయాలని, ముస్లిం మహిళల హిజాబ్‌లను తొలగించాలని, యాసిడ్ దాడులు కూడా చేయాలని పేర్కొన్నారు. అంతేకాదు, ఈ దాడులకు పాల్పడిన వారికి వారు చేసిన దాడి తీవ్రతను బట్టి బహుమతులు కూడా ఇస్తామని ఆ లేఖల్లో ప్రచురించడం గమనార్హం.

వైవిధ్యమే నా బలం : క్రికెటర్ ఉనద్కత్

కొలంబో: టీ20 ఫార్మాట్‌లో వైవిధ్యమే బౌలర్ల బలమని తన నైపుణ్యమే టీమిండియాలో తన స్థానాన్ని పొడగిస్తుందని యువ బౌలర్ జయదేవ్ ఉన్కదత్ అన్నాడు. దేశవాళీ, ఐపీఎల్‌లో రాణించి గతేడాది డిసెంబర్‌లో జాతీయ జట్టులోకి పునరాగమనం చేసిన జయదేవ్ నిలకడగా బౌలింగ్ చేస్తున్నాడు. టీ20లో వైవిధ్యమే బౌలర్లకు చాలా కీలకం. బ్యాట్స్‌మెన్ ఆలోచనలను పసిగట్టి బంతులు విసరాలి. పవర్‌ప్లేలో బ్యాట్స్‌మన్‌కు బంతులు విసరడం ఎంత క్లిష్టమో అందరికీ తెలిసిందే. వారిని అడ్డుకోవడం ఎలాగన్నది మాపైనే ఆధారపడి ఉంటుంది. నాకు నేనే వెన్నుతట్టుకుంటూ ముందుకెళ్తాను అని ఉనద్కత్ అన్నాడు. సీనియర్ ఆటగాళ్లు లేకపోవడంతో నిదహాస్ టోర్నీలో వాషింగ్టన్ సుందర్‌తో ఉనద్కత్ కొత్త బంతిని పంచుకుంటున్న సంగతి తెలిసిందే. తొలి ఓవర్లలో సుందర్ చాలా బాగా బౌలింగ్ చేస్తున్నాడని ఆయన అన్నాడు. అతడు (సుందర్) చక్కగా బౌలింగ్ చేస్తున్నాడు. మేమిద్దరం ఐపీఎల్‌లో పుణె తరపున కలిసి బౌలింగ్ చేశాం. మాకు కలిసొచ్చేది ఏంటంటే బ్యాట్స్‌మన్ ఆఫ్ స్పిన్నర్‌ను ఆడడం కష్టంతో కూడుకున్న పని. తొలి రెండు మ్యాచుల్లో మేం అదే పనిచేశాం. శ్రీలంకపై విఫలమైనా బంగ్లాపై మా ప్రణాళికలు కచ్చితత్వంతో అమలు చేశాం. బంగ్లాదేశ్ 215 పరుగుల లక్ష్యాన్ని అద్భుతంగా ఛేదించింది. నేను నా బౌలింగ్‌ను మరింత మెరుగు పెట్టుకుంటూ జట్టులో ఎక్కువ కాలం కొనసాగాలని కోరుకుంటున్నా అని ఉనద్కత్ అన్నాడు.



అదరగొడుతున్న భారత యువ షూటర్లు

- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో సత్తా
- పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌పోటీలో స్వర్ణం
- షహజర్ రిజ్వీ, మను భకర్, మెహులి గోష్, అంజుమ్ ప్రతిభ
- ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా ప్రశంసల వర్షం

మెక్సికో: మెక్సికోలో నిర్వహిస్తున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో భారత యువ షూటర్లు అదరగొడుతున్నారు. తాజాగా కుర్రాడు అఖిల్ షెరాన్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ పోటీలో స్వర్ణం సాధించి సంచలనం సృష్టించాడు. ప్రపంచకప్‌లో అరంగేట్రంలోనే పతకం సాధించిన భారత నాలుగో ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. షహజర్ రిజ్వీ, మను భకర్, మెహులి గోష్, అంజుమ్ ముద్గిల్ తమ విభాగాల్లో ఇంతకు ముందే పతకాలు సాధించడంలో ప్రపంచకప్‌లో భారత్ తొలిసారి పతకాల పట్టీలో అగ్రస్థానంలో నిలిచే అవకాశాలున్నాయి. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ తుదిపోరులో షెరాన్ 455.6 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. ఆస్ట్రియా ఆటగాడు బెర్నార్డ్ పికిల్ 452 పాయింట్లతో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. షెరాన్ సాధించిన విజయం మామూలుదేమీ కాదు. అతడు మహామహులతో పోటీపడ్డాడు. ఎంతో ఒత్తిడిని చిత్తుచేశాడు. ఐఎస్ఎస్ఎఫ్‌లో 38 సార్లు పతకాలు గెలిచిన హంగేరియన్ రైఫిల్ లెజెండ్ పీటర్ సిడి, రియో కాంస్య పతక విజేత అలెక్సిక్, ఎయిర్ రైఫిల్ విజేత, ఫ్రాన్స్‌కు చెందిన రేనాల్డ్, సహచరుడు సంజీవ్ రాజ్‌పుత్ వంటి వారిని షెరాన్ ఓడించాడు. అంతకు ముందు జరిగిన అర్హత పోటీల్లో షెరాన్ ప్రతి పొజిషన్‌లో 40 షాట్లకు 1200 స్కోరుకు 1176 సాధించాడు. పీటర్ సిడి 1178తో అగ్రస్థానంలో నిలిచాడు. మెక్సికోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో అదరగొడుతున్న భారత ఆటగాళ్లపై ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచకప్‌లో తొలిసారి భారత్ పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశాలు సృాఎష్టించుకుంది. యువ ఆటగాడు అఖిల్ షెరాన్ పురుషుల 50 మీటర్ల రైపిల్ 3 పొజిషన్ పోటీలో స్వర్ణ పతకం గెలిచిన సంగతి తెలిసిందే.



దీంతో ఇప్పటి వరకుభారత్ నాలుగు స్వర్ణాలు, ఒక రజతం, నాలుగు కాంస్య పతకాలను సాధించింది. షహజర్ రిజ్వీ, మను భకర్, మెహుల్, అంజుమ్ ముద్గిల్ భారత్‌ను అగ్రస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా బింద్రా మాట్లాడారు. మెక్సికో ప్రపంచకప్‌లో భారత ప్రదర్శన దేశ షూటింగ్‌లో నవశకానికి నాంది. భవిష్యత్తు సురక్షితమైన చేతుల్లో ఉంది. ఒలింపిక్ పోడియంపై అగ్రస్థానంలో నిలిచే సత్తా మన యువ క్రీడాకారులకు ఉందని నాకు విశ్వాసం ఉంది. ప్రపంచకప్ విజేతలకు అభినందనలు. పతకాలు సాధించేందుకు యువ ప్రతిభను గుర్తించి సానబెట్టిన జూనియర్ జట్టు కోచ్‌లకు, సహాయక సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. వారి కృషి ఫలితమే నేటి పతకాలు అని బింద్రా అన్నారు.

డేవిస్ కప్‌లో వింత పరిస్థితి

న్యూఢిల్లీ: ఆటగాళ్ల అభ్యంతరాలను పట్టించుకునేది లేదని అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ) మరోసారి సూటిగా చెప్పేసింది. లియాండర్ పేస్‌తో కలిసి ఆడేందుకు ఇష్టం లేకున్నా డేవిస్‌కప్ డబుల్స్‌కు పేస్, రోహన్ బోపన్నను ఎంపిక చేసింది. ఐదుగురు సభ్యుల ఎంపిక కమిటీ యుకి బాంబ్రి, రామ్‌కుమార్ రామనాథన్, సుమిత్ నాగల్, రోహన్ బోపన్న, లియాండర్ పేస్‌ను ఎంపిక చేసింది. దివిజ్ శరణ్‌ను రిజర్వు ఆటగాడిగా ఎంపిక చేశారు. డేవిస్ కప్‌లో లియాండర్ పేస్ అంతర్జాతీయ రికార్డు సాధించేందుకు రోహన్ బోపన్న త్వరలో చైనాతో జరగబోయే పోరుకు విశ్రాంతి తీసుకుంటానని చెప్పాడని జట్టు కెప్టెన్ మహేశ్ భూపతి ఏఐటీఏతో చెప్పారని సమాచారం. పేస్‌తో కలిసి ఆడేందుకు అభ్యంతరాలు ఉన్నాయన్న విషయాన్నీ రోహన్ చెప్పినట్టు తెలిసింది. అయితే వీటిని పట్టించుకోని సెలక్టర్లు బోపన్న, పేస్‌ను ఏప్రిల్ 6, 7న తైన్‌జిన్‌లో జరిగే పోరుకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఇక లియాండర్ మాత్రమే బోపన్నను ఒప్పించుకోవాలని భూపతి సూచించాడు. ఏఐటీఏ మాత్రం ఏడాదికి రెండు మూడు సార్లు దేశం కోసం ఆడేందుకు వ్యక్తిగత విభేదాలను రెండు వారాల పాటు పక్కన పెట్టలేరా అని ప్రశ్నిస్తోంది. 2012 నుంచి రోహన్‌కు పేస్‌కు మధ్య విభేదాలు మొదలైన సంగతి తెలిసిందే. కాగా రోహన్‌తో కలిసి ఆడేందుకు ఇబ్బంది లేదని తిరిగి భారత జట్టులో చోటు దక్కించుకున్నందుకు పేస్ సంతోషం వ్యక్తం చేశాడు.

తన ఆత్మకథలో ఆసక్తికర విషయాలు వెల్లడించిన గంగూలీ



ముంబై : తన ఆత్మకథ ఎ సెంచరీ ఈజ్ నాట్ ఎనఫ్‌లో క్రికెటర్ గంగూలీ తన జీవితంతో ముడిపడిన పలు ఆసక్తికర విషయాలు తెలిపాడు. పద్నాలుగేళ్ల కిందట.. 2004లో పాకిస్థాన్ టూర్‌కు వెళ్లాం. స్నేహితులంతా కబాబ్స్, తందూరీ వంటకాలకు పేరుగాంచిన గవాల్మండి అనే ఫుడ్‌స్ట్రీట్‌లోకి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. నేను కూడా సరదాగా బయటకు వెళ్లాలనుకున్నా. కానీ, మేం బస చేసింది అత్యంత పటిష్ఠమైన భద్రతా వలయంలో ఉన్న లాహోర్ స్విష్ పెర్ల్ కాంటినెంటల్ హోటల్‌లో. మా భద్రతా అధికారికి చెబితే వద్దంటాడని తెలుసు. అందుకే, మా టీమ్ మేనేజర్ రత్నాకర్ శెట్టికి చెప్పి హోటల్ బయటి తలుపునుంచి బయటకొచ్చా. నన్నెవరూ గుర్తు పట్టకుండా టోపీ ధరించా. అంతలోనే ఒక వ్యక్తి నన్ను గుర్తు పట్టి మీరు సౌరవ్ గంగూలీ కదా? అని ఆడిగాడు. నేను నా గొంతును మార్చి కాదని చెప్పా. సరే అంటూనే అతను.. మీరు అచ్చం గం గూలీలానే ఉన్నారన్నా డు. ఎలాగోలా అనుకున్న చోటుకు చేరుకున్నాం. కానీ, డిన్న ర్ పూర్తయ్యేలోపే మాకు కొన్ని అడుగుల దూరంలో ఉన్న జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ నన్ను గుర్తుపట్టాడు. సౌరవ్.. సౌరవ్.. అంటూ అరవడం మొదలెట్టాడు. ఆలోపే నలువైపుల నుంచి చాలామంది వచ్చి పోగయ్యారు. ఎట్టకేలకు అక్కడి నుంచి బయటకొచ్చి హోటల్‌కు బయల్దేరుదామని కారెక్కాం. కానీ, వెనకాలే ఒక వ్యక్తి బైక్‌పై వేగంగా దూసుకొచ్చి మా కారు పక్కనే ఆగాడు. కారు అద్దం దించాలని నన్ను కోరాడు. కానీ, అతను బాంబు విరుతాడేమోనని భయపడి అద్దం దించొద్దని నా సహచరుడు వారించాడు. అయితే, ఆ వ్యక్తి చేతు లు చాచి నేను మీకు పెద్ద అభిమానిని. పాకిస్థాన్‌కు మీ లాంటి నాయకుడు కావాలి అని అరిచాడు. దాంతో ఊపిరి పీల్చుకొని.. మేం సురక్షితంగా హోటల్ చేరుకున్నామంటూ గంగూలీ తన ఆత్మకథ ఎ సెంచరీ ఈజ్ నాట్ ఎనఫ్‌లో తెలిపాడు.

వాళ్లకి ఏ ప్లస్ గ్రేడ్ అంత అవసరమా?

- ఐదుగురు కీలక ఆటగాళ్లకు ఏ ప్లస్ గ్రేడ్
- రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌కు చోటు కల్పించడంపై విమర్శలు
- పాకిస్తాన్ క్రికెట్ మాజీ దిగ్గజం వసీం అక్రం వివాదాస్పద వ్యాఖ్యలు



ముంబయి: ఇటీవల భారత క్రికెటర్ల వార్షిక కాంట్రాక్ట్ వేతనాలు భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించే ఆటగాళ్ల ప్రతిభ ఆధారంగా నూతన కాంట్రాక్ట్ ప్రకారం వేతనాలు ఇస్తున్నట్లు బీసీసీఐ పాలక మండలి వెల్లడించింది. దీనిలో భాగంగా కీలక ఐదుగురు ఆటగాళ్లను ఏ ప్లస్ గ్రేడ్‌లో చేర్చి వారికి ఏకంగా రూ. 7కోట్లు ఇవ్వనున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. ఏ ప్లస్ గ్రేడ్‌లో కెప్టెన్ విరాట్ కోహ్లి, శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. అయితే ఈ గ్రేడ్‌లో టెస్ట్ స్పెషలిస్టులు ఛతేశ్వర్ పుజారా, అశ్విన్, రవీంద్ర జడేజాను కాదని.. రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌కు చోటు కల్పించడం సరైన నిర్ణయం కాదంటూ పాకిస్థాన్ క్రికెట్ మాజీ దిగ్గజం వసీం అక్రం అంటున్నాడు.

టెస్ట్ క్రికెట్ ద్వారానే ఆటగాళ్లలో అత్యుత్తమ ప్రతిభ బయటపడుతుంది. అసలు టెస్ట్ క్రికెట్ అంటేనే ఎంతో కఠినమైన ఆట. అక్కడ నిరూపించుకున్న వాళ్లు ఎక్కడైనా రాణించగలరు. అలాంటి వారికే అత్యధిక నజరానాలు అందించాలంటూ పాక్ మాజీ ఆటగాడు అక్రం అభిప్రాయపడ్డాడు. అయితే టెస్ట్‌లలో అత్యుత్తమంగా రాణిస్తున్న ఛతేశ్వర్ పుజారా, అశ్విన్, రవీంద్ర జడేజాలకు ఏ ప్లస్ గ్రేడ్ కేటాయించలేకపోవడం ఆశ్చర్యకరం. వారిని పక్కనపెట్టి మరీ టెస్ట్‌లలో అంతంతమాత్రంగా ప్రదర్శన చేస్తున్న రోహిత్, ధావన్‌కు ఏ ప్లస్ గ్రేడ్ కేటాయించి భారీ మొత్తంలో వేతనాలు అందించడం సరైనది కాదంటూ ఈ మాజీ దిగ్గజం అభిప్రాయపడ్డాడు. మరోవైపు టెస్ట్‌లలో, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్పిన్ విభాగం అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేది అశ్విన్, జడేజాలే. కానీ కొంతకాలంగా యువ స్పిన్ ద్వయం చాహల్, కుల్‌దీప్ హవా సాగుతున్న నేపథ్యంలో వారిద్దరికీ అవకాశాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఇదిలాఉండగా రోహిత్, ధావన్ కూడా టెస్ట్ క్రికెట్‌లో తమని తాము అంతగా నిరూపించుకోలేకపోయారు. కేవలం పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనే రాణిస్తున్నారు. అయినా వారికి ఏ ప్లస్ గ్రేడ్ కేటాయించడం పట్ల వసీం అక్రం తన అభిప్రాయాన్ని వెలువరించడం చర్చకు దారి తీసింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·